అనుదినం... జనస్వరం

నవతెలంగాణ


బుధవారం 1-2-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 338 | Published from Karimnagar , Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

ప్రజా సమస్యల ప్రస్తావన లేదు


రాష్ట్రపతి ప్రసంగం నిరాశపరిచింది

- సీపీఐ(ఎం) పార్లమెంటరీ పార్టీ నేత ఎలమారం కరీం



న్యూఢిల్లీ : రాష్ట్రపతి ప్రసంగంలో ప్రజా సమస్యల ప్రస్తావన లేదని సీపీఐ(ఎం) పార్లమెంటరీ పార్టీ నేత ఎలమారం కరీం అన్నారు. మంగళవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం చాలా నిరాశపరిచిందని అన్నారు. "రాష్ట్రపతి ప్రసంగం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ బుజ్జగింపు విధానాల కథనం తప్ప మరేమీ కాదు. 19 పేజీల ప్రసంగంలో కార్మికుడు అనే పదాల ప్రస్తావన లేదు. ఇందులో మన భారతదేశంలోని వ్యవసాయ రంగం గురించి ఏమీ ప్రస్తావించ లేదు. దేశంలోని అణగారిన ...2లో

ఆర్థిక వ్యవస్థ.. తిరోగమనం



గత మూడేండ్ల లెక్కల సారాంశమిదే

- ఆర్థిక మందగమనం వల్ల ఎగుమతులపై ప్రభావం..
- కరంట్ అకౌంట్ లోటుతో రూపాయికి ఒత్తిడి
- 'కరోనా'ను ఎదుర్కోవటంలో స్వయం సహాయక బృందాలది కీలక పాత్ర
- కేంద్ర ఆర్థిక సర్వేలో వెల్లడి

ఆత్మ నిర్భర్ భారత్ అంటూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ చెప్పిన మాటలన్నీ 'కేవలంమాటలేనని' తేలిపోయింది. దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందంటూ ప్రధాని మోడీ పదే పదే చేసిన ప్రకటనలన్నీ కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలు, ఊదరగొట్టుడేనని స్పష్టమైంది. గత మూడేండ్ల లెక్కలు, గణాంకాలప్రకారం... దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో కాదు.. తిరోగమనంలో కొనసాగుతోందని స్పష్టమైంది. ఇది ప్రతిపక్షాలో, ఆర్థిక నిపుణులో చెబుతున్న విషయం కాదు. సాక్షాత్తూ కేంద్ర ఆర్థిక సర్వే (2022-23) నిగ్గు తేల్చిన నిజాలు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనం వల్ల మన దేశ ఎగుమతులపై ప్రభావం పడే అవకాశముందని ఆ సర్వే వెల్లడించింది. ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపనుందని ఆందోళన వ్యక్తం చేసింది.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం నుంచి 6.8 శాతం వరకు వృద్ధి చెందే అవకాశం ఉందంటూ ఈ సర్వే అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. అంటే వచ్చే ఏడాది ప్రస్తుత సంవత్సరం కన్నా తక్కువ వృద్ధి రేటు నమోదయ్యే అవకాశముందనే విషయం విదితమవుతున్నది. 2022-23 ఆర్థిక సర్వే నివేదికను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటుకు సమర్పించారు. ఈ నివేదికలో దేశ జీడీపీ, ఆర్థిక వ్యవస్థ వృద్ధి, కరంట్ అకౌంట్ లోటు, కొనుగోలు శక్తి, కోవిడ్ అనంతర ఆర్థిక పరిస్థితులు, ఉక్రెయిన్- రష్యా యుద్ధ ప్రభావం, వినియోగదారుల ధరల సూచీ, ద్రవోల్బణం తదితరాంశాలను ప్రస్తావించారు. ఈ క్రమంలో కేంద్రంలోని బీజేపీ సర్కారు ఎనిమిదిన్నరేండ్ల కాలంలో అనుసరించిన విధానాల వల్ల ఆర్థిక వృద్ధి మెరుగుపడకపోగా... మరింత దిగజారిందనే విషయాన్ని నివేదికలోని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు, స్థితిగతులు దారుణంగా



దెబ్బతింటూ వస్తున్నాయి. దేశంలో ఒక్క పూట కూడా తిండి తినలేని వారి సంఖ్య 23 కోట్లుగా ఉందంటే...పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు గతంలో 20 శాతంగా ఉంటే... ఇప్పుడు ఆ శాతం ఏడుకు పడిపోయింది. ఈ పరిణామాలన్నిటి రీత్యా... మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలు.. ప్రజల సంక్షేమం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కాకుండా కొంత మంది వ్యక్తులు, కార్పొరేట్ శక్తులకే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయనే విషయం సుస్పష్టమవుతున్నది.

ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలు...

-భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.8 శాతంతో వృద్ధి చెందుతున్నది. దీన్నిబట్టి ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మన దేశం స్థానం కొనసాగుతోందని చెప్పొచ్చు.

- రాబోయే ఆర్థిక సంవత్సరం(2023-24)లో మన దేశ జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) నామినల్ టర్మ్స్‌లో 11 శాతంగా ఉంటుందని అంచనా. మౌలికాంశాలు బలంగా ఉండటం వల్ల దేశ వృద్ధి నిలకడగా కొనసాగుతుంది. అత్యధిక మూలధన వ్యయం, ప్రయివేటు వినియోగం, చిన్న తరహా వ్యాపార సంస్థలకు ఇచ్చే రుణాలు పెరగడం, కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్ పటిష్టంగా ఉండటం, వలస కార్మికులు తిరిగి ...2లో

అవినీతే అతి పెద్ద శత్రువు : ద్రౌపది ముర్ము

రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్,ఆప్



న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయానికి అవినీతే అతి పెద్ద శత్రువు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి మంగళవారం ప్రసంగించారు. వరుసగా రెండుసార్లు సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ దేశ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తుందనీ, విధానపరమైన వ్యూహాన్ని సమూలంగా ...5లో

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బడ్జెట్ : ప్రధాని మోడీ



మన దేశ బడ్జెట్‌పై యావత్తు ప్రపంచం దృష్టి సారించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. ప్రపంచంలో నేడు ఉన్న పరిస్థితుల నేపథ్యంలో దేశ బడ్జెట్ గురించి తెలుసుకోవాలని మన దేశవాసులే కాకుండా, యావత్తు ప్రపంచం ఎదురు చూస్తున్నదని చెప్పారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయంగా ఆర్థిక పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయనీ, అయినప్పటికీ మన దేశ బడ్జెట్ సామాన్యుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు.

జూన్ 5 నుంచి గ్రూప్-1 మెయిన్

12 వరకు రాతపరీక్షల నిర్వహణ : టీఎస్‌పీఎస్సీ వెల్లడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జూన్ ఐదు నుంచి 12వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలను నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ 11న ఆదివారం కావడంతో ఆరోజు పరీక్ష ఉండబోదని తెలిపారు. ఈ పరీక్షలు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయని వివరించారు. జనరల్ ఇంగ్లీష్ పేపర్ మినహా అన్ని పేపర్లకూ అభ్యర్థులు వారు ఎంచుకున్న భాషలో పరీక్ష రాసుకోవచ్చని సూచించారు. గతేడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, వారిలో 2,85,916 మంది అభ్యర్థులు హాజరైన విషయం తెలిసిందే. వారిలో 25,150 మంది అభ్యర్థులు మెయిన్స్ రాతపరీక్షలకు అర్హత సాధించారు. హైకోర్టు ...2లో

సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు



'మన ఊరు-మనబడి' పనులు పూర్తి

- నేడు గంభీరావుపేటలో మంత్రులు కేటీఆర్, సబిత చేతుల మీదుగా ప్రారంభం వివరాలు 5లో

నవతెలంగాణ

ప్రజా సమస్యల ప్రస్తావన లేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలతో కేంద్ర ప్రభుత్వం నిలబడదనే వాస్తవాన్ని ఇది సమర్థిస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నేడు దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు రాష్ట్రపతి ప్రసంగంలో భాగం కాకపోవడం బాధాకరం" అని అన్నారు.

"వరుసగా రెండు పర్యాయాలు కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని కలిగి ఉన్నందుకు గర్వపడుతున్నామని రాష్ట్రపతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే గవర్నర్ల రాజ్యాంగ విరుద్ధమైన జోక్యాలను మరిచారు. కేంద్రంలో వరుసగా రెండు పర్యాయాలు సుస్థిర ప్రభుత్వాన్ని అందించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల ఆదేశాన్ని తుంగలో తొక్కి దేశంలోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన బీజేపి కుట్రలను చూడడం లేదు" అని విమర్శించారు.

"మౌలిక సదుపాయాల కల్పన, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత రంగాల్లో ప్రభుత్వం చేస్తున్న జోక్యాలను ప్రశంసిస్తూ ప్రసంగంలో పేర్కొన్న అనేక ప్రాజెక్టులు నిజానికి సామాన్యులకు ఏ విధంగానూ ఉపయోగపడని ప్రకటనలు మాత్రమే. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను అమ్మేసే విధానాన్ని అనుసరిస్తున్న ప్రభుత్వం దేశాన్ని ఎలా ప్రగతిపథంలో నడిపిస్తుంది?" అని ప్రశ్నించారు.

ఆర్థిక వ్యవస్థ.. తిరోగమనం

(మొదటిపేజీ తరువాయి)

నిలకడగా కొనసాగుతుంది. అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఒడుదొడుకుల నడుమ ఈ అంచనాలు గట్టి భరోసాను ఇస్తున్నాయి. అయితే కరంట్ అకౌంట్ లోటు మరింతగా విస్తరిస్తే, భారతదేశ కరెన్సీ అయిన రూపాయి ఒత్తిళ్లకు గురవుతుంది.

-కొనుగోలు శక్తినిబట్టి చూసినపుడు భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో స్థానంలోనూ, ఎక్స్చేంజ్ రేట్‌నుబట్టి చూసినప్పుడు ఐదో స్థానంలోనూ ఉంటుంది.

-భారతదేశ ఆర్థిక వ్యవస్థ దాదాపు కోలుకుందని ఆర్థిక సర్వేలో కేంద్రం తెలిపింది. కోవిడ్-19 మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయాల్లో మందగమనం నుంచి ఆ వ్యవస్థ తేరుకున్నట్టు... మళ్లీ పుంజుకున్నట్టు తెలిపింది.

-కరంట్ అకౌంట్ డెఫిసిట్‌కు ఫైనాన్స్ చేయడానికి తగిన విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉన్నట్టు ధీమా వ్యక్తం చేసింది. రూపాయి విలువలో చంచలత్వాన్ని సర్దుబాటు చేయగలదనే నమ్మకాన్ని వ్యక్తం చేసింది. ప్రపంచంలోని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చినపుడు సీపీఐ (వినియోగదారుల ధరల సూచీ) ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వు బ్యాంకు నిర్దేశిత పరిమితి కన్నా మించిపోలేదని పేర్కొంది.

-కోవిడ్ మహమ్మారి సమయంలో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోవటంలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు కీలక పాత్ర పోషించారు. మాస్కులను తయారు చేయడంతోపాటు వాటిని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు వాడేలా వారికి అవగాహన కల్పించటంలో ఈ మహిళల పాత్ర గొప్పగా ఉందంటూ ప్రశంసించింది.

జూన్ 5 నుంచి గ్రూప్-1మెయిన్

(మొదటిపేజీ తరువాయి)

చేసిన విషయం తెలిసిందే.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్

తేదీ	సమయం	మార్కులు	సబ్జెక్టు
జూన్ 5	3	150	జనరల్ ఇంగ్లీష్
జూన్ 6	3	150	పేపర్-1 జనరల్ ఎస్సే
జూన్ 7	3	150	పేపర్-2 హిస్టరీ, కల్చర్, జాగ్రఫీ
జూన్ 8	3	150	పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్, గవర్నెన్స్
జూన్ 9	3	150	పేపర్-4 ఎకానమీ, డెవలప్‌మెంట్
జూన్ 10	3	150	పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ, డాటా ఇంటర్‌ప్రిటేషన్
జూన్ 12	3	150	పేపర్-6 తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవిర్భావం

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా నవీన్ మిట్టల్

- సీసీఎల్ఏగా అదనపు బాధ్యతలు
- పలువురు కలెక్టర్ల బదిలీ
- ఉత్తర్వులు జారీ



ఫైల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ నవీన్ మిట్టల్ బదిలీ అయ్యారు. ఆయన్ను రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మిట్టల్‌కు సీసీఎల్ఏగా అదనపు బాధ్యతలను కూడా అప్పగిస్తున్నట్టు జీవోలో పేర్కొన్నారు. ఆయనతోపాటు మరో 15 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ మరో జీవో జారీ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి (2010 బ్యాచ్)... మహిళా శిశుసంక్షేమశాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. రాజీవ్ గాంధీ హనుమంతు (2012)ను నిజామాబాద్ కలెక్టర్‌గా, సిక్తా పట్నాయక్ (2014)ను హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా రాహుల్ రాజ్ (2015), వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డి (2015), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ (2013), కుమురంభీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా యాస్మిన్ బాషా (2015), మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా జీ.రవి (2015), సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా ఎస్.వెంకటరావు (2015), రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఎస్.హరీశ్ (2015), మెదక్ కలెక్టర్‌గా రాజర్షి షా (2017), వనపర్తి కలెక్టర్‌గా తేజాస్ నంద్లాల్ పవార్ (2018)ను బదిలీ చేశారు. కరీంనగర్ కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ (2012)కు జగిత్యాల కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కర్నాటి వరుణ్ రెడ్డి (2019)ని నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్‌కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది.

మధుసూదన్‌రెడ్డిపై నిషేధం

- ఇంటర్ బోర్డు, కమిషనరేట్‌లోకి రాకుండా

ఆంక్షలు : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ బోర్డు, ఇంటర్ కమిషనర్ కార్యాలయాల్లోకి రాకుండా సస్పెండైన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి మధుసూదన్‌రెడ్డిపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ దస్త్రాల భద్రత కోసమే ఈ ఆంక్షలను విధించినట్టు స్పష్టం చేశారు. ఇంటర్ కమిషనరేట్‌లో సీసీ కెమెరాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆయనపై సోమవారం బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైందని వివరించారు. అలాంటి వ్యక్తి తమ కార్యాలయాల్లోకి రాకుండా ఆదేశాలిచ్చామని తెలిపారు. సరూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎకనామిక్స్ అధ్యాపకునిగా పనిచేస్తున్న మధుసూదన్‌రెడ్డి సస్పెన్షన్‌లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. వివిధ నేరారోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయన్ను గతంలోనే సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. ఆయనపై మహిళా అధికారిని లైంగికంగా వేధించిన కేసు నమోదైందని వివరించారు. దీంతో తమ కార్యాలయాల్లోకి అతను ప్రవేశిస్తే కుట్రపూరితంగా నేరంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది అధికారులతో నేరుగా గానీ, పరోక్షంగా గానీ మాట్లాడేందుకు ప్రయత్నించినా నేరపూరిత చర్యగానే పరిగణిస్తామని ఆదేశాల్లో ప్రకటించారు. అయితే నవీన్ మిట్టల్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది.

ఇది అవివేకం : మధుసూదన్‌రెడ్డి

ఇంటర్ బోర్డు, కమిషనర్ కార్యాలయాల్లోకి తనను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అవివేకమని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా నియామకం పొంది కోర్టు ఉత్తర్వుల ద్వారా కొనసాగుతున్న ఒక మహిళా ఉద్యోగి అభ్యర్థన మేరకు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని పేర్కొన్నారు. అధ్యాపకుల వాణిని వినిపించే అవకాశాన్ని కాలరాయడం నవీన్ మిట్టల్ అహంకారానికి నిదర్శనమని ఆరోపించారు.

అప్పుల భారతం



కేంద్రం అప్పు రూ.134.08 లక్షల కోట్లు

- ఆరేండ్లలో అప్పు రూ.68.81 లక్షల కోట్ల పెరుగుదల
- ప్రభుత్వరంగ సంస్థల్లో రూ.4 లక్షల కోట్లు పెట్టుబడులు ఉపసంహరణ
- స్పష్టం చేసిన ఆర్థిక సర్వే



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్పు ఏటా పెరిగిపోతున్నది. ప్రస్తుతం కేంద్రం అప్పు రూ.134.08 లక్షల కోట్లకు పెరిగిందని పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. గత ఆరేండ్లలోనే కేంద్ర ప్రభుత్వం చేసిన రూ.68.81 లక్షల కోట్లు పెరిగినట్టు తెలిపింది. 15వ ఆర్థిక సిఫారసుల్లో భాగంగా రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులనూ కేంద్ర ప్రభుత్వం సక్రమంగా విడుదల చేయటం లేదు. దాదాపు రూ.30,878 కోట్లు ఇంకా విడుదల చేయకుండా కేంద్ర పెండింగ్‌లో ఉంచింది.

కేంద్ర ప్రభుత్వం అప్పు

ఏడాది	అప్పు (రూ.లక్షల కోట్లు)
2016	65.27
2017	70.16
2018	77.85
2019	86.35
2020	99.91
2021	116.98
2022	134.08

రూ.4 లక్షల కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ

గత తొమ్మిదేండ్లలో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణతో రూ.4.07 లక్షల కోట్లు సమకూరినట్టు కేంద్ర ఆర్థిక సర్వే తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.65 వేల కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకోగా, 48 శాతం లక్ష్యాన్ని ప్రభుత్వం చేరుకుందని వెల్లడించింది. తద్వారా రూ.31 వేల కోట్లు ఖజానాకు చేరినట్టు పేర్కొంది. 2014 తరువాత ప్రయివేటు భాగస్వామ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని ఆర్థిక సర్వే తెలిపింది. ఐడీబీఐతో పాటు షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్, బీఈఎంఎల్, కంటెయినర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి సంస్థలను విక్రయించే అంశంపై ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది.

ఎంఎస్ఎంఈలను ఆదుకున్న అత్యవసర రుణ హామీ

కరోనా కారణంగా బాగా దెబ్బతిన్న సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈ) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యవసర రుణ హామీ పథకం (ఈఎల్సిజీఎస్) ఆదుకుందని ఆర్థిక సర్వే చెప్పుకుంది.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో మన దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) నామినల్ టెర్మ్‌లో 11 శాతం ఉంటుందని సర్వే అంచనా వేసింది. మౌలికాంశాలు బలంగా ఉండటం వల్ల భారత దేశ వృద్ధి నిలకడగా కొనసాగుతుందని పేర్కొంది. అత్యధిక మూలధన వ్యయం, ప్రైవేట్ వినియోగం, చిన్న తరహా వ్యాపార సంస్థలకు ఇచ్చే రుణాలు పెరగడం, కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్ పటిష్టంగా ఉండటం, వలస కార్మికులు తిరిగి నగరాలకు చేరుకుంటుండటం వంటివాటివల్ల జీడీపీ వృద్ధి నిలకడగా కొనసాగుతుందని తెలిపింది.

దేశంలో 12.6 శాతం మంది విద్యార్థుల డ్రాపౌట్స్ అయినట్టు ఆర్థిక సర్వే తెలిపింది. లేబర్ కోడ్స్ కు సంబంధించిన గెజిట్ విడుదల చేసినట్టు తెలిపింది. వేతన కోడ్‌ను 31, పారిశ్రామిక సంబంధాల కోడ్ 28, సామాజిక భద్రతా కోడ్ 28, ఆరోగ్య భద్రత, పని పరిస్థితుల కోడ్ 26 రాష్ట్రాలు నిబంధనలు విడుదల చేసినట్టు పేర్కొంది.

గ్రామీణ ద్రవ్యోల్బణంలో తెలుగు రాష్ట్రాలు

గ్రామీణ ద్రవ్యోల్బణంలో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని ఆర్థిక సర్వే తెలిపింది. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యధిక గ్రామీణ ద్రవ్యోల్బణం నమోదు చేసుకున్నట్టు పేర్కొంది. దీనికి పెట్రోలియం, దుస్తులు ధరలు పెరగడమే కారణమని తెలిపింది.

రాష్ట్రాలకు కేంద్రం విడుదల చేయాల్సిన నిధులు

	కేటాయింపు	విడుదల (రూ.కోట్లలో)
రెవెన్యూ లోటు	86,201	57,467
విపత్తు నిర్వహణ	23,294	10,976
స్థానిక సంస్థల నిధులు	69,421	28,609
ఆరోగ్య రంగం నిధులు	13,192	275

మాతృభాష పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణ కోసం చట్టం చేసిందనీ, మాతృభాష పరిరక్షణ కోసం కట్టుబడి ఉందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచి తెలుగును తప్పనిసరిగా అధ్యయనం చేయాల్సిందేనని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతోనే తెలుగును తప్పని సరిచేయటంతో తెలుగు సాహితీమూర్తులు చేసిన సాహిత్య సేవలను, కృషిని ఈతరం అధ్యయనం చేస్తున్నదని చెప్పారు. రావెళ్ల వెంకటరామారావు 99వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో రావెళ్ల వెంకటరామారావు రాసిన "కదనాన శత్రువుల" అన్న గేయమే తొలి తెలంగాణ జాతీయ గీతమని డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమంలో చెప్పారని తెలిపారు. "కదనాన శత్రువుల కుత్తుకల నవలీల - నుత్తరించిన బలోన్మత్తులేలిన భూమి ధీరులకు మొగసాలరా! తెలంగాణ వీరులకు కాణాచిరా" అనే పాటతో అరవైఏండ్ల కిందనే తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిందన్నారు. రావెళ్ల పెన్ను, గన్నులను సమానంగా ఉపయోగించి సాయుధ పోరులో నిలిచారన్నారు. 14 ఏండ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చిన రావెళ్ళ వెంకటరామారావు ఆంధ్ర మహాసభ సభ్యునిగా, సొంతూరు గోకినపల్లి కేంద్రంగా 100 గ్రామాల్లో దళాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వెంకటరామారావు "తెలంగాణ షేర్" అనే బిరుదు పొందారనీ, తెలంగాణ వాదం, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనటంతో ఆయన్ను పోలీసులు అరెస్టు చేసి వివిధ జైళ్లకు తిప్పారన్నారు. తెలంగాణ అనేది కోట్లాది మంది ప్రజల కోరిక అనీ, ఐక్యంగా పోరాడితే తెలంగాణ వచ్చి తీరుతుందన్న విశ్వాసాన్ని రావెళ్ల వ్యక్తం చేసారని జూలూరు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ తర్వాత మన తెలంగాణ తేజోమూర్తులను ఘనంగా తలచుకుంటున్నామన్నారు. చేతివృత్తుల విధ్వంసాన్ని రావెళ్ల తన రచనల్లో విస్తృతంగా రాశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి ఎన్. బాలాచారి, కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి, ప్రముఖ సాహిత్య విమర్శకులు కెపి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి రాజధాని విశాఖే

- పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రం
- రాజధాని విశాఖకు ఇన్వెస్టర్లు రావాలి...

ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి



న్యూఢిల్లీ: ఏపీకి కాబోయే రాష్ట్ర రాజధాని విశాఖపట్నమేననీ..పెట్టుబడిదారు లు రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఆహ్వానించారు. విశాఖ పట్నంలో మార్చి 3,4 తేదీల్లో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సుకు సంబంధించిన ఇంటర్నేషనల్ డిప్లమాట్ అలియన్స్ మీట్ (సన్నాహక సమావేశం) మంగళ వారం నాడిక్కడ లీలా ప్యాలెస్ హెూటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ రాజధాని విశాఖ అంటూ స్పష్టం చేశారు. కాబోయే రాజధాని విశాఖకు రావాలని ఇన్వెస్టర్లను కోరారు. తాను త్వరలోనే విశాఖకు మారబోతున్నానని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రం. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నమైనవి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మా వంతు సహకారం మీకు అందిస్తాం. దేశం ఇప్పటికే ఈ విషయంలో ప్రపంచ వేదికపై ముందు వరుసలో ఉన్నది. ఈ విషయంలో ప్రధాని మోడీకి కృతజ్ఞతలు" అని అన్నారు. "దేశంలోని రాష్ట్రాలను తీసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న సానుకూల అంశాల గురించి మీతో కొన్ని విషయాలను పంచుకోవాలి. 11.43 శాతం జీఎస్‌డీపీతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా అగ్రగామిగా నిలిచింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కూడా గడిచిన మూడేండ్లుగా ఏపీ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచింది. పరిశ్రమల స్థాపనకు మేం చేస్తున్న కృషితో పాటు పారిశ్రామిక వేత్తలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్‌తోనే మేము గత మూడేండ్లుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ స్థానంలో స్థిరంగా కొనసాగుతున్నాం. దీని ద్వారా పరిశ్రమల స్థాపనకు, పారిశ్రామిక వేత్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత అనుకూలంగా ఉందన్నది స్పష్టమవుతోంది" అని అన్నారు.

అదానీ ఆస్తుల లావాదేవీలపై 'సుప్రీం' పర్యవేక్షణలో విచారణ జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సంస్థ మోడీ కనుసన్నల్లో ఉండడం వల్ల కార్పొరేట్ వ్యవహారాలు చూసే ఈడీ, సెబీ, ఆర్బీఐ నిమ్మకుండడంతో అదానీ దోపిడీకి అంతులేకుండా పోయిందని పేర్కొన్నారు. ఈ పరిశోధన సంస్థ ఆరోపణలపై నిజానిజాలు తేల్చడానికి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో, సంబంధిత మంత్రిత్వ శాఖలన్నింటినీ కలుపుకుని ఒక ఉన్నతస్థాయి బృందాన్ని ఏర్పాటు చేసి అదాని గ్రూపు ఆస్తుల లావా దేవీలపై విచారణను పారదర్శకంగా జరిపించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను గౌతమ్ అదానీ గ్రూపునకు అప్పనంగా అప్పజెప్పడంతో గత తొమ్మిదేండ్లుగా విపరీతంగా ఆస్తులను పోగేసుకుందని పేర్కొన్నారు. మరో పక్క ఆశ్రిత పెట్టుబడులను రాబడుతూ, తమ ఆధ్వర్యంలోని విదేశీ డొల్ల కంపెనీలకు నిధులు తరలించారని తెలిపారు. షేర్ల విలువ పెంచి దాని ఆధారంగా ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసీ నిధులను పెట్టుబడి పెట్టిందని వివరించారు. 1000 శాతానికి పైగా షేర్ల విలువలు ఫ్యాబ్రికేట్ చేసి దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రభుత్వ సంస్థలకు, బ్యాంకులకు నష్టం కలుగజేసిందని విమర్శించారు.

ఇప్పటికే 40 శాతం భారత ఆర్థిక వ్యవస్థ ఒక్క శాతంగా ఉన్న సంపన్నుల చేతిలో ఉందని తెలిపారు. దీనిపై నియంత్రణ లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లి ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదానీ గ్రూపు వ్యవహారమంతటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ, ఆ గ్రూపు డొల్లతనాన్ని బయటపెట్టి ఇలాంటి ఆర్థిక దోపిడీ పద్ధతులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయ బదిలీల దరఖాస్తుకు నేడే ఆఖరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే గడువు ప్రక్రియ బుధవారంతో ముగియనుంది. గతనెల 28 నుంచి వాటి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు బదిలీల కోసం 63 వేల మంది దరఖాస్తు చేసినట్టు సమాచారం. బదిలీలకు సంబంధించిన ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ గురువారం వరకు కొనసాగుతుంది. బదిలీలకు దరఖాస్తు చేసేందుకు బుధవారం చివరి రోజు కావడంతో మరో పది వేల వరకు దరఖాస్తులొచ్చే అవకాశమున్నట్టు తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా 40 వేల నుంచి 50 వేల వరకు ఉపాధ్యాయ బదిలీలు చేపట్టే అవకాశమున్నది. ఈ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా చేపట్టేందుకే విద్యాశాఖ సీనియర్ అధికారులను జిల్లాల వారీగా పరిశీలకులుగా నియమించిన సంగతి తెలిసిందే.

కేసీఆర్‌ది రాక్షసపాలన : కేఏ పాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజల పన్నుతో నిర్మించిన సచివాలయం సందర్శించేందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో తనను గృహ నిర్బంధం చేశారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ. పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌ది రాక్షసపాలన కొనసాగుతున్నదని విమర్శించారు. సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు... ఆయన పుట్టిన రోజైన ఏప్రిల్ 14న ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పుట్టిన రోజు సచివాలయాన్ని ఎందుకు ప్రారంభించబోతున్నారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలను కేసీఆర్ అవమాన పరుస్తున్నారని చెప్పారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దు విషయంలో హైకోర్టు చీవాట్లు పెట్టినా కేసీఆర్‌కు బుద్ధిరావడం లేదని విమర్శించారు. కొంత మంది పోలీసులు అతి ప్రవర్తిస్తున్నారనీ, కోర్టు ద్వారా అలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు హెచ్చరించారు.

ఈ నెల హైదరాబాద్‌లో మత్స్యకారుల సదస్సు : లెల్లెల బాలకృష్ణ

నవతెలంగాణ- వరంగల్



రామ్‌నగర్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం (టీఎమ్‌కెఎమ్ఎస్) రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం వరంగల్‌లో రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడు తూ ఫిబ్రవరి 20, 21 తేదీలలో హైదరాబాద్‌లో దేశవ్యాప్తితంగా మత్స్య కారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ స్థాయి మత్స్యకారుల సమావేశాలను హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 20న మత్స్య సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్‌లతో రాష్ట్ర సదస్సును ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర సదస్సుకు అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కేరళ మత్స్య ఫెడరేషన్ చైర్మెన్ వి. మనోహర్ హాజరవుతారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న బడ్జెట్ లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్య కారుల సంక్షేమం కోసం బడ్జెట్ లో 10శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. ప్రతీ మత్స్య సోసైటికి రూ.10 లక్షలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. 50 ఏండ్లు నిండిన మత్స్యకారులకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. చెరువులు కుంటలను కబ్జాలు, కాలుష్యం నుండి రక్షించాలన్నారు. ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదు రూపంలో బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలన్నారు.వృత్తి సంఘాల సీనియర్ నాయకులు కళ్లెపు వెంకటయ్య, రాష్ట్రకార్యదర్శులు గొడుగు వెంకట్, బోడెన్కి చందు, మునిగేలా రమేష్, ఉపాధ్యక్షులు పడాల నాగేశ్వర్ రావు, మురారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతివ్వండి..న్యాయం చేయండి..

10,500 జీతంతో కుటుంబాన్ని పోషించలేకపోతున్నా

- సీఎం కేసీఆర్‌కు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏ కర్ణకంటి రాజేశ్ లేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన. రెవెన్యూ శాఖలో కేవలం రూ.10,500 జీతంతో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏగా విధులు నిర్వర్తిస్తున్నాను. పదేండ్లయినా ప్రమోషన్ రాలేదు. ఆ జీతంతో కుటుంబాన్ని పోషించటం భారమవుతున్నది. పదోన్నతి కల్పించి న్యాయం చేయండి' అంటూ సీఎం కేసీఆర్‌కు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన డైరెక్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏ కర్ణకంటి రాజేశ్ లేఖ రాశారు. ఆ లేఖ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నది. లేఖలోని అంశాలు ఇలా ఉన్నాయి.' నేను అనగా కర్ణకంటి రాజేశ్ తండ్రి కీర్తి శేషులు నారాయణ. రెవెన్యూ శాఖలో వీఆర్ఏగా విధులు నిర్వర్తిస్తున్నాను. ఉద్యమాల గడ్డ కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో పీజీ(యం.కామ్) చేస్తూ 2009 నుంచి 12 వరకు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాను. 2012లో ఏపీపీఎస్సీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ రాత పరీక్ష ద్వారా వీఆర్ఏగా నియామకం అయ్యాను. ఐదేండ్లలో పదోన్నతి వస్తుందని ఆశించి జాబ్‌లో జాయిన్ అయ్యా. పదేండ్లయినా పదోన్నతి రాలేదు. నేను ఉమ్మడి వరంగల్ జిల్లా 2020లో వీఆర్వో పదోన్నతి కోసం ప్రచురించిన సీనియారిటీ తుది జాబితాలో ఉన్నాను. కానీ, మీరు ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టంతో వీఆర్వో వ్యవస్థ రద్దయింది. దీంతో పదోన్నతి కోల్పోయాను. నాకు ఏడాది వయస్సున్నప్పుడు మా నాన్న మరణిస్తే కష్టపడి పెంచిన తల్లికి, నన్ను నమ్ముకుని వచ్చిన భార్యకి నా పిల్లలకి పౌష్టికాహారం, మెరుగైన వైద్యం, విద్య, వారికి కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నాను. ఆరోగ్య, ఆర్థిక, మానసిక పరిస్థితులతో నా కుటుంబం అంధకారంలోకి కూరుకుపోయింది. ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడిన ఒక తెలంగాణ ఉద్యమ కారునిగా ప్రాధేయపడుతూ 2017, 2020, 2022 లో మీరు ఇచ్చిన హామీ మేరకు నేను పొందాల్సిన వీఆర్వోకి సమానమైన జూనియర్ అసిస్టెంట్ స్కేల్ పదోన్నతి కల్పిస్తే ఏ ఇతర శాఖలోనైనా నీతి, నిజాయితీగా సేవలు అందించడానికి నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ వేడుకున్నాడు.

విద్యకు 24 శాతం, వైద్యానికి 12 శాతం నిధులు కేటాయించాలి

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్

- కోఠి మహిళా కాలేజీ వద్ద సంతకాల సేకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర బడ్జెట్ (2023-24)లో విద్యారంగానికి 24 శాతం, వైద్య రంగానికి 12 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక (టీపీఎస్వీ) రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీఎస్వీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని కోఠి మహిళా కాలేజీ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

1,054 మంది సంతకాలు చేయడంతో మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యావైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులు, విద్యాసంస్థలు మౌలిక వసతులకు నోచుకోలేకపోతున్నాయని చెప్పారు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందడం లేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో గత్యంతరం లేక లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రయివేటు ఆస్పత్రులకు వెళుతున్నారని విమర్శించారు. భరించలేని ఖర్చులతో అప్పులపాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లో విద్యావైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ప్రభుత్వ వర్సిటీలకు గతేడాది బడ్జెట్‌కు అదనంగా 50 శాతం నిధులు పెంచాలని సూచించారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో పెరుగుతున్న జనాభాకను గుణంగా ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ విద్యాసంస్థల సంఖ్యను పెంచి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్యా వైద్యం అందించడం సాధ్యమౌతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో టీపీఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం, రాష్ట్ర సలహాదారు ఎంఎకె దత్, రంగారెడ్డి జిల్లా నాయకులు కావ్యారెడ్డి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జి రాములు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలపై రైతుల ఆగ్రహం

పంటల బీమా, రుణమాఫీకి అమలుకు డిమాండ్

- రైతుల భారీ ప్రదర్శన.. కలెక్టరేట్ ఎదుట ధర్నా : రైతులను ఆదుకోవాలి : పోతినేని





నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కరెంట్ కోతలు, పంటల బీమా, రుణమాఫీ తదితర సమస్యలపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం ఖమ్మంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఆర్డీవో కార్యాలయం నుంచి నూతన కలెక్టరేట్ వరకు రైతులు భారీ ప్రదర్శనగా వెళ్లి నూతన కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట బైటాయించారు. కరెంటు కోతలు ఎత్తివేసి పగటిపూట నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడారు. రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో యాసంగి సీజన్‌లో లక్ష ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందన్నారు.

కరెంటు కోతలతో మక్కతో పాటు వరి, మిర్చి పంటలు ఎండిపోతున్నాయన్నారు. పది రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు ప్రకటిస్తుంటే.. మరోవైపు ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండి ప్రభాకరరావు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో నియంత్రణ చేస్తామని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఆటో స్టార్టర్లు బిగిస్తామని ప్రకటన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎండీ ప్రకటనతోపాటు విద్యుత్ కోతలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకంలో లోపాలు ఉన్నాయనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

అందుకు అవసరమైన నిధులు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని కోరారు. గత రెండు సీజన్లలో జిల్లాలో లక్షల ఎకరాల్లో మిర్చి పంట తామర వైరస్, వేరుకుళ్లుతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దెబ్బతిన్న మిర్చికి ఎకరాకు లక్ష రూపాయల పరిహారం అందించాలని కోరారు. రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం వల్ల అధిక వడ్డీ భారం రైతుపై పడుతోందని చెప్పారు. ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్ ఆరంభం నుంచి పత్తి ధర తగ్గిందన్నారు. క్వింటాల్ రూ.6వేలు కూడా లేకపోవడంతో పత్తిని మార్కెట్‌లో అమ్ముకోలేక రైతులు ఇండ్లల్లోనే నిల్వ ఉంచారన్నారు. క్వింటాల్‌కు రూ.12 వేల ధర నిర్ణయించి సీసీఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, ఎస్కే మీరా, దుగ్గి కృష్ణ, శీలం పకీరమ్మ, బిక్కసాని గంగాధర్, భూక్యా లక్ష్మా, తూళ్ళూరి రమేష్, చెరకుమల్లి కుటుంబరావు, ఉమా, సుదర్శన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు, స్థలాలు దక్కే వరకు పోరాటం

- రాష్ట్ర వ్యాప్తంగా 22 సెంటర్లలో భూ పోరాటం
- ఫిబ్రవరి 9న ఇందిరాపార్కు వద్ద ధర్నా: ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



గుడిసెల దగ్గర మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ - అమరచింత

ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కే వరకు ఈ పోరాటం ఆపే ప్రసక్తే లేదని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయికుంటలో కొనసాగుతున్న భూపోరాటం మంగళవారానికి 135 రోజులకు చేరుకున్నది. మల్లు లక్ష్మి గుడిసెవాసులకు మద్దతు తెలిపి మాట్లాడారు. అమరచింత మండల కేంద్రంలో పోరాట స్ఫూర్తితోనే పేదలు ఇక్కడ గుడిసెలు వేసుకొని పోరాటానికి దిగారని చెప్పారు. పోరాడితేనే ఏదైనా సాధించుకోవచ్చు అనే పట్టుదలతో గుడిసెలు వేసుకున్నారన్నారు. ఈ పట్టుదల.. పోరాటం సమస్య పరిష్కారం అయ్యే వరకు.. మన ఇండ్లు మనకు దక్కే వరకు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ఎర్రజెండా నీడలో చాలాచోట్ల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు పోరాడి.. ఇండ్ల స్థలాలు సాధించుకున్నారని గుర్తుచేశారు. స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని ఎన్నికలప్పుడు చెప్పి.. ఇప్పుడేమో మూడు లక్షల్లే ఇస్తామనడం సరైంది కాదన్నారు. స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగానే ఫిబ్రవరి 3న మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేసి వినతిపత్రాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించకుంటే 9న ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, జిల్లా కార్యదర్శి లక్ష్మి, నాయకులు సాయి లీల, ఆకాశ వేణి, అనంతమ్మ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిఎస్ గోపి పాల్గొన్నారు.

స్కాలర్ షిప్ రెన్యూవల్స్‌కు మార్చి 31 వరకు గడువు పొడింగింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థుల పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిపుల రెన్యూవల్స్, కొత్తగా నమోదుకు గడువును ప్రభుత్వం పొడిగించింది. మార్చి 31వరకు అవకాశం ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి టి విజయకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పాస్ పోర్టల్ ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు



నవతెలంగాణ - గోవిందరావుపేట / ఏటూర్‌నాగారం

ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించివ్వాలని భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో సర్వే నెంబర్-109లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను మంగళవారం బాబురావు సందర్శించి వారితో మాట్లాడారు. ఏజెన్సీ ఏరియాలో గిరిజనులు, ఇతర పేదలు గూడు కోసం గుడిసెలు వేసుకుంటే భూమి వారికే చెందుతుందని చెప్పారు. దొంగ కాగితాలతో, అక్రమ పట్టాలతో భూస్వాములు భూమి మీదకు వస్తే పేదలు ఐక్యంగా తరిమి కొట్టాలని సూచించారు. 5వ షెడ్యూల్ ప్రకారం 1956 నుంచి ప్రభుత్వ భూమిగా ఉన్న 109 సర్వే నంబర్‌లో పవర్ ఆఫ్ పట్టా చెల్లదని, పుల్యాల కృష్ణారెడ్డి ఏనాడూ కాస్తులో లేడని అన్నారు. ఈ భూమిపై 25 ఏండ్లుగా సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు. పార్టీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 18 ఏండ్లు అంగడి నిర్వహించిందన్నారు. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, కృష్ణారెడ్డి అక్రమ పట్టా పొందాడని, పట్టా ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022 జూన్‌లో ఐటీడీఏ పీఓ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, వారికి అక్కడే పక్కా ఇండ్లు ప్రభుత్వం నిర్మించివ్వాలని కోరారు. వాస్తవంగా ఈ భూమి 1956 నుంచి ప్రభుత్వ భూమిగా ఉందని చెప్పారు. అనంతరం సర్వే నంబర్ 109లోని ప్రభుత్వ స్థలంలో ఎస్టీ పేదలు 500 మంది, ఇతరులు గుడిసెలు వేసుకున్నారని, వారికి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ ఐటీడీఏ పీఓ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను, భూమి యదార్థ పరిస్థితిని పీఓకు వివరించారు. 109సర్వే నెంబర్‌లోని 10 ఎకరాలు 1985 నుంచి 2006 వరకు గ్రామపంచాయతీ ఆధీనంలో ఉందన్నారు. దీనిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న భూస్వాములపై, అక్రమ పట్టాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, నాయకులు పోదిల్లా చిట్టిబాబు, ఎండి దావూద్, జిమ్మ జ్యోతి, పాయం శారద, చాప పద్మ, జజ్జరి కృష్ణవేణి, తీగల ఆదిరెడ్డి, పొదిల్ల చిట్టిబాబు, అంబాల పోశాలు, మురళి, పాయం శారద, సరిత పల్లవు, రాజు, జిట్టెబోయిన రమేష్, సొహెల్, రాంబాబు తదితరులు ఉన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం 9న మహాధర్నా

- హైదరాబాద్‌లోని ఇందిరాపార్కుకు తరలిరండి : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


రాష్ట్రంలో జాగాలేని పేదలందరికీ స్థలాలిచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టుకోవడానికి వీలుగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలివ్వాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. ఇవే డిమాండ్లపై ఈ నెల 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పేదలంతా ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఉండేందుకు సొంత జాగాలు లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. వేలాది మంది నిరుపేదలు తాగడానికి నీళ్లు, కనీససౌకర్యాలు, కరెంటు లేకపోయినా డేరాల్లోనే కాపురాలు చేస్తున్న దైన్యస్థితిని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి గుడిసెలు వేసుకున్న చోటనే 125 గజాల ఇంటి జాగాకు పట్టాలివ్వాలనీ, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అధికారులు తాళాలేశారనీ, అవి నేడు అసాంఘిక శక్తులకు, పందికొక్కులకు నిలయాలుగా మారాయని విమర్శించారు. పోడు సాగదారులను గుర్తించడానికి చేసిన సర్వే ఆధారంగా సాగుదారులకు హక్కు పట్టాలివ్వడంతో పాటు రైతుబంధు, రైతు బీమాను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సభ తీర్మానం, ఫిజికల్ సర్వే ఆధారంగా లబ్దిదారులను గుర్తించి హక్కు పట్టాలిచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు.

అభివృద్ధి కోసం భూమిని సేకరణ ప్రాంతాల్లో 2013 సేకరణ చట్ట ప్రకారం ఇస్తున్న పునరావాస ప్యాకేజీని వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పేదలు సాగు చేసుకుంటున్న పట్టాలేని భూములకు కూడా మార్కెట్ విలువ కంటే నాలుగు రెట్ల అధిక పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 57 ఏండ్లు పైబడ్డ వారందరికీ నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. తెల్ల రేషన్‌కార్డు కోసం నిరంతరం మీ సేవలో దరఖాస్తులు పెట్టుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ధరణిలో అసైన్మెంట్, బంజరు, ఇనాం భూములకు పట్టాలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి. ప్రసాద్, నారి ఐలయ్య, కొండమడుగు నరసింహ, పొన్నం వెంకటేశ్వరరావు, మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ బి.పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పెద్ది వెంకట్రాములు, నరసింహులు, వెంకటయ్య, గోపాల్, ములకలపల్లి రాములు, కందుకూరి జగన్, సమ్మయ్య, అల్వాల వీరన్న, ఎదునూరి వెంకట్ రాజాం, తదితరులు పాల్గొన్నారు.


మారింది పార్టీ పేరు మాత్రమే.. డీఎన్ఏ పాతదే!

బండి, ఈటల ఢిల్లీ నుంచి నయాపైసా తీసుకొచ్చారా?

- నిధులు పారిస్తానని ప్రగల్భాలు పలికి.. రూపాయి తేలే..
- ఈ దేశానికి బీజేపీనే అరిష్టం
- తండ్రిలాంటి నాయకుని పట్టుకుని నిందలా? : ఐటీ శాఖ మంత్రి కేటీఆర్
- కమలాపూర్‌లో విద్యార్థులతో కలిసి భోజనం



మాట్లాడుతున్న కేటీఆర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జమ్మికుంట/కమలాపూర్

'తెలంగాణ రాష్ట్ర సమితి.. భారత రాష్ట్ర సమితిగా పేరు మాత్రమే మారింది. పార్టీ గుర్తు, డీఎన్ఏ పాతదే. బండి సంజయ్, ఈటల రాజేందర్ ఢిల్లీ నుంచి నయా పైసా తీసుకొచ్చారా? చేసే పని ఏమీ లేక, చేయాల్సిన పని చేయకుండా మా ప్రభుత్వంపై బురదజల్లే పనే పెట్టుకున్నారు. ఈ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఈటల రాజేందర్‌ను పరిచయం చేసి ఇంతటి నాయకునిగా ఎదిగే అవకాశం కల్పించింది కేసీఆర్ కాదా?. తండ్రిలా రాజకీయ జీవితాన్ని ఇచ్చిన కేసీఆర్ పాలన అరిష్టమంటూ ఈటల మాట్లాడటం సిగ్గు చేటు' అని ఇటు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని కేసీఆర్ సర్క్యూట్ రెస్ట్‌హౌజ్ (కేసీఆర్) భవనాన్ని, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కమలాపూర్, జమ్మికుంటలో పర్యటించారు. జమ్మికుంటలో నిర్వహించిన సభలో మంత్రి ప్రసంగించారు.

'14 నెలల కిందట జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించారు. రూ.3వేల పింఛన్ ఇస్తామన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తీసుకొచ్చి నియోజకవర్గానికి నిధులు పారిస్తామని ప్రగల్భాలు పలికారు. ఆ రోజు ఈటల చెప్పిన మాటలు ఏమయ్యాయి. కనీసం రూపాయి తీసుకురాలేదు' అని ఈటల రాజేందర్‌పై మంత్రి విమర్శలు గుప్పించారు. 2004లో ఇదే నియోజకవర్గం నుంచి 33 మంది పోటీ పడితే ఈటలకు కేసీఆర్ టికెట్ ఇచ్చి రాజకీయ జన్మ ఇచ్చారని చెప్పారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టు.. తండ్రిలాంటి కేసీఆర్‌ను, ఆయన ప్రభుత్వాన్ని అరిష్టమంటూ మాట్లాడటం తగునా? అని ప్రశ్నించారు. ఈ దేశానికి అరిష్టం బీజేపీ, ఆ పార్టీ నేతలే అంటూ విమర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలోని బీజేపీ సర్కారు మాట ఇచ్చిందన్నారు. జన్‌ధన్ ఖాతాల్లో కూడా రూ.15లక్షలు వేస్తామన్నారని, చివరికి దేశ ప్రజల సంపదనంతా సంపన్నులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ అన్ని రకాల వస్తువులపైనా, సేవలపైనా జీఎస్టీ బాదుతూ ఆ పన్నుల రూపేణా వచ్చిన ఆదాయాన్ని ఏం చేశారని ప్రశ్నించారు. ప్రజల సొమ్ములతోనే హైవేలు నిర్మిస్తే టోల్‌చార్జీలు ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. 8ఏండ్లలో రూ.100లక్షల కోట్ల అప్పులు చేసిన మోడీని పట్టుకుని ఇక్కడి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దేవుడు అంటూ కొనియాడుతున్నారని, అసలు మోడీ ఎవరికి దేవుడు.. ఎందుకు దేవుడు ? అని ప్రశ్నించారు. గిరిజనులకు 6 నుంచి 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానిస్తే మోడీ ప్రభుత్వం ఊసెత్తడం లేదని అన్నారు. 'ఢిల్లీలో ఏడాది పాటు నిరసన చేపట్టిన రైతుల్లో 700 మంది రైతులు చనిపోయినందుకా? లేక ఆకాశంలో అప్పులు.. పాతాళంలో రూపాయి ఉన్నందుకా? దేవుడు అంటూ ఎద్దేవా చేశారు. గుజరాతీల చెప్పులు నెత్తిన పెట్టుకునే ఇక్కడి వ్యక్తికి తెలంగాణ ఆత్మాభిమానం ఉందా? అని ప్రశ్నించారు.

హుజూరాబాద్‌కు వరాలు

జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో స్టేడియం నిర్మాణానికి రూ.10కోట్లు, హుజూరాబాద్ క్రీడా ప్రాంగణానికి రూ.10కోట్లు ప్రకటించారు. ఇల్లందకుంట దేవస్థాన అభివృద్ధికి, వీణవంక మండలానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు..

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కేటీఆర్ అన్నారు. హన్మకొండ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల, బాలుర రెసిడెన్షియల్ విద్యార్థులతో కలిసి మంత్రి కేటీఆర్ భోజనం చేశారు. విద్యార్థినులతో ముచ్చటించారు. అమ్మాయిలు గట్టిగా అడగాలని, మీరు అడిగితేనే ఏం చేయాలన్నది తమకు తెలుస్తుందని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌ని ఎన్ఎస్‌యూఐ అడ్డగింత

కమలాపూర్ మండల కేంద్రంలో మంత్రి కాన్వాయ్‌కి అడ్డంగా దూసుకొచ్చారు. ఈ క్రమంలో ఆగ్రహించిన బీఆర్ఎస్ నేతలు వారిపై పోలీసుల సమక్షంలోనే దాడి చేశారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రి పర్యటనను అడ్డుకుంటారనే నెపంతో పలువురు కాంగ్రెస్ నేతలను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకొని మడికొండ పోలీసు ట్రైనింగ్ కాలేజీకి తరలించారు.

ఏకకాలంలో రుణమాఫీకి కేంద్రబడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు, రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కేంద్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. పార్లమెంటులో రాష్ట్రపతి దౌపతి ముర్ము తన ప్రసంగలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక సర్వేలో మాత్రం వ్యవసాయ రంగానికి క్రమంగా నిధులు తగ్గిపోతున్నట్టు పేర్కొనట్టు తెలిపింది.ఇదే అంశంపై ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ ఎగుమతులు రూ. 5 లక్షల కోట్లకు పెరుగుతాయని చెప్పినప్పటికీ వాస్తవంగా వ్యవసాయోత్పత్తుల ఎగుమతి, దిగుమతుల్లో 2022-23లో రూ. మూడు లక్షల కోట్ల లోటు ఉన్నట్టు ఆర్థిక సర్వే పేర్కొన్న విషయాన్ని తెలిపారు. ఎమ్ఎస్‌పీ ద్వారా పెట్టిన పెట్టుబడికి మించి రైతులకు ఆదాయం వస్తున్నట్టు పేర్కొనడాన్ని తప్పుపట్టారు. అందులో రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో చెప్పలేదని విమర్శించారు. వ్యవసాయోత్పత్తులను రూ. 5 లక్షల కోట్ల మేర విదేశాల నుంచి దిగుమతులు చేసుకుంటున్న క్రమంలో వ్యవసాయరంగం అభివృద్ధిలో ఉన్నదని చెప్పడం హాస్యాస్పదని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఎనిమిది శాతం కేటాయింపులు చేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని, హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేయడంతోపాటు రైతుల ప్రయోజనాలను కాపాడటం జరుగుతుందని తెలిపారు. పంట నష్ట పరిహారాన్ని చెల్లించడం ద్వారా రైతుల ఆత్మహత్యలను నివారించే అవకాశం ఉంటుందని సూచించారు.

బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్

- ప్రవీణ్ కుమార్‌పై ఆరోపణలు మానుకోవాలి: బహుజన్ సమాజ్ పార్టీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీకి బీఆర్ఎస్సే అసలైన బీ టీమ్ అని బహుజన సమాజ్ పార్టీ నేతలు డాక్టర్ వెంకటేష్ చౌహాన్, అరుణ క్వీన్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై విషం కక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో తమ బలపడడం చూసి బీఆర్ఎస్ భయపడుతున్నదని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామోనన్న భయంతో ఆ పార్టీ నేతలు ఉన్నారని తెలిపారు. తాము కవిత మాదిరిగా లిక్కర్ స్కాం చేసి అరెస్టు కాకుండా లోపాయికారి ఒప్పందం చేసుకోలేదని విమర్శించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎస్పీగా ఉన్న సమయంలో ఎన్ కౌంటర్లు చేశారనే ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. వేలాది మంది మావోయిస్టులను ఆయన జనజీవన స్రవంతిలో కలిపారనీ,గురుకులాల కార్యదర్శిగా లక్షలాది మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు.

టీఎస్ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా సంగ్రామ్‌సింగ్ పాటిల్

- శుభాకాంక్షలు తెలిపిన సజ్జనార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) విజిలెన్స్ విభాగం ఎస్పీగా ఐపీఎస్ అధికారి డాక్టర్ సంగ్రామ్‌సింగ్ పాటిల్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్‌భవన్‌లోని తన ఛాంబర్‌లో మంగళవారంనాడాయన ఈ బాధ్యతలు చేపట్టారు. ములుగు ఎస్పీగా ఉన్న ఆయనను టీఎస్ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించింది. అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా సంస్థ ఎమ్‌డీ వీసీ సజ్జనార్‌ను కలిశారు. ఈ సందర్భంగా సజ్జనార్ ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ అభివద్ధి కోసం మంచి ఐపీఎస్ అధికారిని టీఎస్ఆర్టీసీకి నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. స్వయంగా డాక్టర్ అయిన సంగ్రామ్‌సింగ్ సేవలను తార్నాక ఆస్పత్రిలో సౌకర్యాల మెరుగుదల, సిబ్బంది సంక్షేమానికి వినియోగించుకుంటామని చెప్పారు.

మహారాష్ట్రలోని పండరీపూర్‌కు చెందిన సంగ్రామ్‌సింగ్ పాటిల్ 2015 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తెలంగాణ కేడర్‌కు చెందిన ఆయన మొదట భద్రాచలం ఏఎస్పీగా పని చేశారు. నాలుగేండ్లుగా ములుగు ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లాకు రెండేండ్లు ఇంచార్జీ ఎస్పీగా పనిచేశారు. స్వయంగా డాక్టర్ అయిన సంగ్రామ్‌సింగ్ ఏజెన్సీలోని ఆదివాసీలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి స్వయంగా వైద్యం అందించేవారు. పోలీసింగ్‌లో చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయన్ని అంత్రిక్ సేవా పతకం ద్వారా సత్కరించింది.

ఏసీబీ వలలో 'ఉపాధి' అధికారి

- రిమ్స్‌లో ఉద్యోగాల కోసం కాంట్రాక్టర్ నుంచి లంచం
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- మరో ఇద్దరు అధికారులూ..



నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన జిల్లా ఉపాధి కల్పనశాఖ అధికారి లంచం డబ్బులకు కక్కుర్తిపడి అడ్డంగా దొరికిపోయారు. ఆయనతోపాటు ఆ శాఖ జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి, రిమ్స్‌లో జూనియర్ అసిస్టెంట్ కూడా ఈ అవినీతిలో భాగస్వాములు కావడం చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో మంగళవారం అధికారులు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ భద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం..

రిమ్స్ ఆస్పత్రిలో దుర్గం సొసైటీ ద్వారా 24మందికి పొరుగు సేవలు(పేషెంట్‌కేర్) ఉద్యోగాల కోసం క్లియరెన్సు(అలాట్‌మెంట్ కాపీ) కోసం సదరు కాంట్రాక్టర్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కిరణ్ కుమార్‌ను సంప్రదించారు. అలాట్‌మెంట్ కాపీ ఇవ్వాలంటే రూ.3లక్షల వరకు ఇచ్చుకోవాలని సదరు అధికారి డిమాండ్ చేశారు. అంతగా ఇవ్వలేనని కాంట్రాక్టర్ ప్రాధేయపడగా రూ.2.25లక్షలకు ఒప్పందం కుదిరింది. దీంతో ఈనెల 25న కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మంగళవారం సదరు గుత్తేదారు ఆ డబ్బులను ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి తీసుకెళ్లి రిమ్స్ జూనియర్ అసిస్టెంట్ తేజకు అందించగా.. ఈయన ఉపాధి కల్పనశాఖ జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి విజయలక్ష్మికి అందించారు. ఆమె ఆ శాఖ ఉన్నతాధికారి కిరణ్‌కు సంబంధించిన డెస్కులో పెట్టారు. అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు కార్యాలయానికి వెళ్లి పట్టుకున్నారు. అయితే, ఫిర్యాదు ప్రకారం కిరణ్‌కుమార్‌ను పట్టుకోగా, విజయలక్ష్మి, తేజ ప్రమేయం కూడా బయటపడింది. ముగ్గురి వేలిముద్రలను కెమికల్ టెస్ట్ చేయగా.. పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. ఏ1 కిరణ్, ఏ2 తేజ, ఏ3 విజయలక్ష్మీపై కేసు నమోదు చేసి కరీంనగర్‌లోని ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరు పర్చనున్నట్టు డీఎస్పీ తెలిపారు.

సంపాదకీయం

దీపశిఖలు

దక్షిణాఫ్రికాలో మహిళల తొలి అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో ఆదివారం సాయంత్రం భారతీయ బాలికలు ఇంగ్లండ్ జట్టును మట్టికరిపించి, ప్రపంచ విజేతగా నిలిచిన క్షణాలు. మహిళా క్రికెట్లో భారత్‌కిది మొట్టమొదటి ఐసీసీ ట్రోఫీ. ఈ ప్రతిభాపాటవాలు భారత మహిళా క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది. తెలుగమ్మాయిలు త్రిష,

> ప్రభుత్వాలు మొండి చేయి చూపినా పట్టుదలతో అంతర్జాతీయ పోటీల్లో ప్రతిసారీ దేశ ప్రతిష్టను నిలబెట్టే బాధ్యతను భుజాన వేసుకొంటున్న మగువలను అభినందించాలి. ఇకనైనా, తరతరాలుగా సమాజంలో అణచివేతకు గురైన స్త్రీమూర్తులకు ఇంటా బయటా తగినంత ప్రోత్సాహం, శిక్షణ అందించడంపై ప్రభుత్వాలు దష్టిపెట్టాలి. అతివలంటే అబలలు కాదని నిరూపించిన వీర వనితలకు జేజేలు.

షబ్నమ్‌లూ మువ్వన్నెల పతాకను రెపరెపలాడించడంలో కీలక భూమిక పోషించారు. నిజానికి, అర్ధశతాబ్ద కాలంలో మన మహిళా క్రికెట్ అనేక శంఖలాలు తెంచుకొంది. పంజరాలను దాటింది. సామాన్య స్థాయి నుంచి అసామాన్యతకు ఎదిగింది. గడచిన రెండు సీనియర్ల టీ20 వరల్డ్ కప్‌లలో మన మహిళా జట్టు సెమీ ఫైనలిస్టుగా, ఫైనలిస్టుగా నిలిచింది. దక్షిణాఫ్రికాలో తాజా టీ20 కప్‌లో బాలికలు ఏకంగా విజేతలయ్యారు. ఇది వారి జీవితాల్లోనే కాదు.యావత్ భారత మహిళా క్రికెట్ చరిత్రలోనే కీలక మలుపు.

నిరుడు ఫిబ్రవరిలో 19 ఏండ్లలోపు అబ్బాయిలు జయకేతనం ఎగరవేస్తే.. నేడు షెఫాలీ వర్మ సేన అదే ఇంగ్లాడ్‌ను చిత్తుగా ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ఈ టోర్నీ ఆసాంతం శ్వేత, షెఫాలీ, త్రిషలు పరుగుల వరద పారిస్తే, పార్శవి చోప్రా, మన్నత్ కశ్యప్, అర్చనాదేవి ప్రభృతులు వికెట్లు కూల్చి భారత్‌ను విజయపథాన నిలబెట్టారు. పురుషులతో పాటు సమాన పారితోషికం లేకున్నా, ఇంటా బయటా ఎన్ని అవమానాలు ఎదురైనా, ఆర్థిక, సామాజిక అవరోధాలున్నా అవన్నీ దాటుకొని వచ్చిన అమ్మాయిలు కాబట్టి తాజా విజయం మరింత గొప్పది. ఆడపిల్లలను ప్రోత్సహిస్తే వారు కుటుంబానికే కాదు... దేశానికీ ఎంతటి పేరు తెస్తారో చెప్పడానికి ఇదొక తాజా దర్పణం. బ్యాడ్మింటన్ తర్వాత భారత మహిళా క్రీడాంగణంలో ఇక క్రికెట్ కొత్త దీపశిఖ.



వాస్తవానికి దేశం నలుమూలలా క్రీడా పాఠశాలల్లో రకరకాల సమస్యలు తిష్టవేయడం నిర్ఘాంతపరుస్తోంది. విజేతల సృజనలో తలమునకలు కావాల్సిన ప్రాంగణాలు శిక్షకుల కొరతతో, నిధుల లేమితో కిందమీదలవుతున్నాయి. ఒకప్పుడు దేశమంతటా మోతెక్కిపోయిన 'ఖేలో ఇండియా' స్ఫూర్తి నిలువునా నీరోడుతోంది! ఆ మాటకొస్తే, దక్షిణ భారతదేశంలోని మూడోవంతు పాఠశాలలకు ఆటస్థలాలు లేవు. బిహార్, ఒడిశా, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో మైదానాలు కలిగిన బడులు 40శాతం లోపే. దేశీయంగా అత్యంత నిరాదరణకు గురవుతున్న క్రీడల దౌర్భాగ్య పరిస్థితికి అధికారిక గణాంకాలే నిలువుటద్దం.

'కంప్యూటర్ ప్లే స్టేషన్‌లో కాదు... నిజమైన క్రీడామైదానాల్లో యువత స్వేదం చిందించాలి' అని 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ పిలుపిచ్చారు. కానీ, అందుకు తగిన కార్యచరణ గురించి ఎప్పుడూ ప్రధాని ఉలకరూ,పలకరు. గత కొంత కాలంగా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలకు ప్రధాని మనసు అంగీకరించడం లేదు. ప్రతి పాఠశాలలోనూ ఆటస్థలం, క్రీడాసామగ్రి ఉండి తీరాలన్న విద్యాహక్కు చట్టం దశాబ్దాలుగా చట్టుబండలవుతోంది! పాఠశాల దశనుంచీ ఆటలకు ప్రోత్సాహం, అంశాలవారీగా ప్రత్యేక శిక్షణా సంస్థల అవతరణ, విస్తృత మౌలిక వసతుల పరికల్పనలకు విశేష ప్రాధాన్యమిస్తున్న చైనా, థాయ్‌లాండ్, జపాన్, యూకే ప్రభృత దేశాలు ప్రతిష్టాత్మక వేదికలపై పతకాల పంట పండిస్తున్నాయి. అమెరికా, ఆస్ట్రేలియా వంటివి క్రీడను పరిశ్రమగా సమాదరిస్తూ అద్భుత ఫలితాలను ఒడిసిపడుతున్నాయి. అదే ఇక్కడ? ఉన్నత స్థాయి క్రీడా సదుపాయాలు, మేలిమి శిక్షణ ఏర్పాట్ల విషయంలో మాటలకు, చేతలకు మధ్య ఉన్న యోజనాల దూరం తరగడంలేదు.

ఇప్పుడు కండ్లు తెరిస్తే కనిపించే నిజం ఒక్కటే 'ఆడవాళ్ళకు ఆటలేమిటి' అన్న సమాజానికి ఇప్పుడు ఆ ఆడవాళ్లే విజయాలను అందిస్తున్నారు. పాఠశాలల్లో ఆడుకోవడానికి ఖాళీ స్థలం మొదలు కనీస సౌకర్యాలు కూడా కష్టమైన దేశంలో, మార్కులు తప్ప ఆటలెందుకని ఆలోచించే పెంపకంలో, 'వంటింట్లో తప్ప మైదానంలో ఆడవాళ్ళకేం పని' అనే పాలకనేతల మానసిక స్థితి మారనంత కాలం ఇంతే. ఎంత ప్రతిభ ఉన్నా ఆర్థిక, హార్దిక ప్రోత్సాహం కరమైన పరిస్థితుల్లో, ఆటల్లోనూ అధికార, కులమత రాజకీయ రొచ్చు క్రీడల్లో సైతం చొరబడటం శోచనీయం. ప్రభుత్వాలు మొండి చేయి చూపినా పట్టుదలతో అంతర్జాతీయ పోటీల్లో ప్రతిసారీ దేశ ప్రతిష్టను నిలబెట్టే బాధ్యతను భుజాన వేసుకొంటున్న మగువలను అభినందించాలి. ఇకనైనా, తరతరాలుగా సమాజంలో అణచివేతకు గురైన స్త్రీమూర్తులకు ఇంటా బయటా తగినంత ప్రోత్సాహం, శిక్షణ అందించడంపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. అతివలంటే అబలలు కాదని నిరూపించిన వీర వనితలకు జేజేలు.

రష్యా-జర్మనీలను శాశ్వత శత్రుదేశాలుగా
మార్చే అమెరికా కుటిల పన్నాగం!


ఎం. కోటేశ్వరరావు

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెనెస్కీ(45) పుట్టిన రోజు సందర్భంగా జనవరి 25న అమెరికా, జర్మనీ, ఇతర ఐరోపా దేశాలు ఆధునిక టాంకులను అందచేస్తామని ప్రకటించాయి. ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్యకు ఫిబ్రవరి 24నాటికి ఏడాది పూర్తి అవుతుంది. ఉక్రెయిన్-రష్యాలను కూర్చోబెట్టి రెండు దేశాల్లో ఉన్న భయ, సందేహాలను పోగొట్టి వివాదాన్ని పరిష్కరించి ప్రశాంతతను చేకూర్చాల్సిందిపోయి మరింత ఆజ్యం పోసేందుకు పూనుకున్నాయి. టాంకులను ఎప్పుడైతే ఇస్తామని చెప్పిన వెంటనే తమకు జెట్ యుద్ధ విమానాలు కావాలని ఉక్రెయిన్ కోరటం గమనించాల్సిన అంశం. సంక్షోభంలో ఇదొక ప్రమాదకర కొత్త మలుపు. నిజానికి ఇదంతా ఒక పథకం ప్రకారమే జరుగుతోందని చెప్పవచ్చు. సమీప భవిష్యత్‌లో దీన్ని ముగించే బదులు ఏ పరిణామాలకు దీన్ని తీసుకుపోతాయో అన్న ఆందోళన కలుగుతోంది.

తమ వద్ద ఉన్న అబ్రామ్ టాంకులను ఇస్తామని అమెరికా, లెపర్డ్(చిరుత పులి) రకం టాంకులను ఇస్తామని జర్మనీ కొద్ది తేడాతో ఒకే రోజు ప్రకటించాయి. జర్మనీ ఆ రకం టాంకులను ఇప్పటికే అనేక నాటో దేశాలకు సరఫరా చేసింది. ఒప్పందం ప్రకారం వాటిని మరో దేశానికి విక్రయించాలంటే జర్మనీ అనుమతి అవసరం. గత రెండు మూడు నెలలుగా ఆ మేరకు కొన్ని దేశాలు ఒత్తిడి తెస్తున్నాయి. తామే వాటిని ఉక్రెయిన్ ఇచ్చేందుకు అంగీకరించినందున మిగతా దేశాలకు సైతం అనుమతి ఇచ్చింది. అబ్రామ్ రకం టాంకులను అందచేస్తున్నట్లు జో బైడెన్ ప్రకటించేశాడు. దీని వెనుక అమెరికా దుష్ట పన్నాగం గురించిన హెచ్చరికలు వినిపించాయి. జర్మనీలోని యుద్ధ, ఆయుధ లాబీలను కూడగట్టుకొని అమెరికా వేసిన ఎత్తుగడలో భాగంగా జర్మనీ కూడా టాంకులను అందించేందుకు సిద్దపడిందన్నది ఒక కథనం. ఐరోపాలో తమ పెత్తనాన్ని సుస్థిరం గావించుకొనేందుకు జర్మన్ పాలకవర్గ పూనికలో భాగంగానే ఇదంతా జరుగుతోందన్నది మరొక కథనం. జర్మనీని ముందుకు తోస్తే ఒక వేళ రష్యా ప్రతిదాడికి దిగితే తొలి దెబ్బ పడేది జర్మనీ మీదనే కనుక తన చేతికి మట్టి అంటకుండా ఐరోపాలో పెత్తనాన్ని పటిష్టపరుచుకొనేందుకు అమెరికాకు వీలుకలుగుతుంది.

> మరో దేశానికి మారణాయుధాలు అందిస్తే అమెరికా సమాజంలో వ్యతిరేకత తలెత్తే అవకాశం ఉంది. దాన్ని నివారించేందుకు ముందుగానే అమె రికా రాజకీయ నేతలు కూడా సన్నాయి నొక్కులు ప్రారంభించారు. అంతకు ముందే రష్యాను ఒక బూచిగా చూపుతున్న సంగతి తెలిసిందే." వారికేమి కావాలో తెలుసుకొనేందుకు కీవ్ (ఉక్రెయిన్) నేతలతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం.మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్న ఉక్రేనియన్లను కూడా మనం తప్పు పట్టలేము.

సినిమాల్లో కథను రక్తి కట్టించేందుకు నాటకీయ మలుపులు తిప్పుతారు. పశ్చిమ దేశాల తీరు మొదటి నుంచీ అలాగే ఉంది. సైనిక చర్య ప్రారంభం కాగానే రష్యాతో రాజీ చర్చ లంటూ తొలి అంకానికి తెరలేపారు. పరిష్కారానికి తాము మద్దతు ఇస్తున్నా మంటూ సానుకూల వచనాలు పలికారు. తరువాత పడనీయకుండా కొత్త కొత్త డిమాండ్లను ముందుకు తెస్తూ సాగదీశారు.చివరకు మాటామంతీ లేని స్థితికి నెట్టారు. ఆ తరువాత రష్యాను ఎదుర్కొనేందుకు తమకు తోడ్పడాలంటూ జెలెనెస్కీ చేసిన ప్రతిపాదనలన్నింటినీ అవి రష్యాతో వైరాన్ని పెంచేవిగా ఉన్నవంటూ ముందు పశ్చిమ దేశాలు తిరస్కరించటం తరువాత ఆకస్మికంగా మారు మనస్సు పుచ్చుకున్నట్లుగా అనివార్యమైనందున అంగీకరించాల్సి వచ్చిందని ప్రపంచాన్ని నమ్మించేందుకు చూశాయి. దాన్లో భాగంగా నాటో దేశాలు వేలాది ఎటిజిఎం(నిర్దేశిత టాంకు విధ్వంసక క్షిపణులు), మాన్‌పాడ్స్ (భుజాల మీద మోసుకుపోతూ విమానాలు, హెలికాప్టర్ల మీద దాడి చేసేవి)ను ఉక్రెయిన్‌కు అందచేశారు. ఇప్పుడు భారీ టాంకులను, వాటిని నడిపేందుకు అవసరమైన ఇంధనాన్ని అందచేసేందుకు కూడా నిర్ణయించాయి. ఆ ప్రకటనలు ఇంకా జనం నోళ్లలో నాను తుండగానే తమకు జెట్ విమానాలిచ్చి పుతిన్ సేనలను ఎదుర్కొనేందుకు తోడ్పడాలని ఉక్రెయిన్ వినతులు ప్రారంభించింది. దీని వెనుక ఉన్న అసలు కథ ఏమంటే ఇప్పటి వరకు ఉక్రెయిన్ వద్ద ఉన్న సోవియట్ కాలం నాటి టాంకులు, విమానాలు నిండుకుంటున్నందున కొత్త వాటిని సమకూర్చుతున్నారు. రానున్న రోజుల్లో జరిగే ప్రతిఘటనంతా పశ్చిమ దేశాల సరకు, సరంజామాతోనే. నాటో కూటమికి చెందిన మిలిటరీ ప్రత్యక్షంగా పాల్గొనదు తప్ప ఆయుధాలన్నీ దాదాపు వారివే.

తదుపరి పెద్ద తమకు పెద్ద ఆటంకం ఫైటర్ జెట్స్ మాత్రమే అని ఉక్రెయిన్ రక్షణ మంత్రి సలహాదారు యూరీ శాక్ చెప్పాడు. నాలుగవ తరం ఆధునిక విమానాలను సాధ్యమైనంత త్వరలో పొందేందుకు చేయాల్సిందంతా చేస్తాము అన్నాడు. వాటిలో అమెరికా ఎఫ్16తో సహా ఉంటాయని వేరే చెప్పనవసరం లేదు. " తొలుత వారు మాకు భారీ ఫిరంగులు ఇవ్వాలను కోలేదు, తరువాత ఇచ్చారు. హిమార్స్ వ్యవస్థలను కూడా ఇవ్వాలనుకోలేదు, తరువాత ఇచ్చారు, టాంకులు కూడా అంతే ఇప్పుడు ఇస్తామని చెప్పారు. అణ్వాయుధాలు తప్ప మేం పొందలేనిది ఏదీ లేదు " అని శాక్ చెప్పాడంటే పశ్చిమ దేశాల పథకం గురించి తెలియదని అనుకోలేము. తమ గగన తలంలోకి రష్యా చొరబడకుండా ఉండేందుకు తమకు విమానాలు కావాలని గతేడాదే జెలెనెస్కీ అమెరికా కాంగ్రెస్‌ను కోరాడు. ఆ కోర్కెను అంగీకరించటమంటే అది నాటో కూటమి రష్యాతో ప్రత్యక్షంగా తలపడటంతో సమానం కనుక మరీ ఎక్కువగా ఆ డిమాండ్‌ను ముందుకు తీసుకురావద్దని గతంలో సలహా ఇచ్చినట్లు వార్తలు. ఇప్పుడు మరోసారి దాన్ని పునరుద్ధాటించటమంటే వాటిని కూడా అందచేసేందుకు అవసరమైన పూర్వరంగాన్ని సిద్ధం చేస్తున్నారనే అనుకోవాలి. అందుకు గాను ప్రచార యంత్రాంగాన్ని ఒక విధంగా ఇప్పటికే రంగంలోకి దించారు. కొన్ని ప్రాంతాల నుంచి పుతిన్ సేనలు వెనక్కు తగ్గటం వెనుక భారీ దాడులకు సిద్ధం కావటమే అంటూ కథనాలు రాశారు.

మరో దేశానికి మారణాయుధాలు అందిస్తే అమెరికా సమాజంలో వ్యతిరేకత తలెత్తే అవకాశం ఉంది. దాన్ని నివారించేందుకు ముందుగానే అమెరికా రాజకీయ నేతలు కూడా సన్నాయి నొక్కులు ప్రారంభించారు. అంతకు ముందే రష్యాను ఒక బూచిగా చూపుతున్న సంగతి తెలిసిందే." వారికేమి కావాలో తెలుసుకొనేందుకు కీవ్ (ఉక్రెయిన్) నేతలతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం. మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్న ఉక్రేనియన్లను కూడా మనం తప్పు పట్టలేము.యుద్ధ విమానాల గురించి వారు మాట్లాడటం ఇదే మొదటి సారి కాదు. దాని గురించి చేసేందుకు నా వద్ద ఎలాంటి ప్రకటనలు లేవు. " అని అమెరికా రక్షణశాఖ ప్రతినిధి జాన్ కిర్బీ చెప్పాడు. అంటే తరువాత వీలు చూసుకొని రష్యా ఏకపక్ష దురాక్రమణ



కారణంగా ఇవ్వటం మినహా తమకు మరొక మార్గం లేదని పెంటగన్ చెప్పేందుకు చూస్తున్నదనుకోవాలి.టాంకులు ఉక్రెయిన్ ప్రాంతాలను కాపాడటం తప్ప రష్యాకు ముప్పుతెచ్చేందుకు కాదని అమెరికా విదేశాంగ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. పుతిన్ సేనలు ఎప్పుడు వెనక్కు పోతే పోరు ఆ మరు నాడే ఆగుతుందన్నాడు. ప్రపంచాన్ని నమ్మించే వంచన కబుర్లు తప్ప ఇవి మరొకటి కాదు.తమ ప్రాదేశిక సమ గ్రతకు హామీ ఇచ్చి, నాటోను విస్తరించ బోమని, ఉక్రెయిన్‌ను తమ పక్కలో బల్లెంగా మార్చబోమని నాటో కూటమి హామీ ఇస్తే సైనిక చర్యను వెంటనే ఆపివేస్తామని ప్రారంభంలోనే రష్యా ప్రకటించిన సంగతి తెలిసిందే.

జర్మనీ తొలుత 14 చిరుత రకం టాంకులు ఇస్తామని చెబితే అమె రికా 31 ఇవ్వనున్నట్లు ప్రకటించింది. తరువాత వాటిని ఇంకా పెంచుతారు. ఇవిగాక ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్న ఇతర ఐరోపా దేశాలు కూడా తమ వద్ద ఉన్న చిరుతలను అందచేస్తామని ప్రకటిస్తున్నాయి. పశ్చిమ దేశాలు ఇప్పటి వరకు ఇచ్చిన సాయంతో పుతిన్ సేనలను వెనక్కు కొట్టామని, అనేక విజయాలను సాధించినట్లు చేసిన ప్రచారం గురించి తెలిసిందే. నిజానికి అలాంటి పరిస్థితే ఉంటే ఇప్పుడు భారీ టాంకులు ఇవ్వాల్సిన అవసరం

> "తొలుత వారు మాకు భారీ ఫిరంగులు ఇవ్వాలనుకోలేదు, తరువాత ఇచ్చారు. హిమార్స్ వ్యవస్థలను కూడా ఇవ్వాలనుకోలేదు, తరువాత ఇచ్చారు, టాంకులు కూడా అంతే ఇప్పుడు ఇస్తామని చెప్పారు. అణ్వాయుధాలు తప్ప మేం పొందలేనిది ఏదీ లేదు " అని శాక్ చెప్పాడంటే పశ్చిమ దేశాల పథకం గురించి తెలియదని అను కోలేము. తమ గగన తలంలోకి రష్యా చొరబడ కుండా ఉండేందుకు తమకు విమానాలు కావాలని గతేడాదే జెలెనెస్కీ అమెరికా కాంగ్రెస్‌ను కోరాడు.

ఏముంది ? విమానాలను ఎందుకు కోరుతున్నట్లు ? పోనీ ఇవ్వనున్న టాంకుల సామర్థ్యం ఏమిటి అన్న చర్చను జరిపేందుకు పశ్చిమ దేశాల మీడియా సిద్ధం కావటం లేదు.టాంకులు ఇవ్వటాన్ని చారిత్రాత్మకం అని జర్మనీ వర్ణించటమే కాదు ఆట తీరునే మార్చివేస్తుందని చెప్పుకుంది. సంక్షోభం మొదలైనప్పటి నుంచి పశ్చిమ దేశాల నేతలు, వారికి వంత పాడే మీడియా విశ్లేషకులు అదే కబుర్లు చెబుతున్నారు, ఇదిగో పుతిన్ పతనం అదిగో రష్యా వెనుకడుగు అని అంటూనే ఉన్నారు. ఇలాంటి టక్కు టమారాలను చాలా చూశాం టాంకుల అందచేత ఒక విధ్వంసకర పథకం, టాంకుల గురించి అతివర్ణన అంటూ రష్యా ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కొట్టిపారవేశాడు.

రష్యాతో పోరుకు జర్మన్ టాంకులు ఇవ్వటం చారిత్రక తప్పిదం అవుతుందని జర్మన్ పార్లమెంటులోని వామపక్ష పార్టీ ప్రతినిధి సెవిమ్ డగడెలెన్ రాసిన ఒక విశ్లేషణలో పేర్కొన్నారు.ఆమె పార్లమెంటు రక్షణ, విదేశాంగ కమిటీలలో, నాటో పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. బెర్లిన్‌ను కేంద్రంగా మార్చి ఐరోపా పరిష్కారం అంటూ రష్యాతో పోరుకు అమెరికా ఎందుకు జర్మన్లను ముందుకు నెడుతున్నట్లు ? దీనికి సంబంధించి అమెరికన్లు చేస్తున్న వాదనలు సాకు మాత్రమే అన్నారు. అమెరికా మిలిటరీ సామర్థ్యం నిర్వహణ సమస్యలవంటి వాటితోపాటు చైనాను ఎదుర్కొనేందుకు అవసరమని చెప్పటం విశ్వసనీయమైంది కాదు. రష్యా ఎదురుదాడికి దిగితే తొలి దెబ్బ తగిలేది జర్మనీకే అని అమెరికా భావిస్తుండవచ్చు. తద్వారా జర్మనీ-రష్యా మధ్య శాశ్వతంగా సహకారం ఉండకూడదన్న అమెరికా దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యంలో భాగం కావచ్చు. పశ్చిమ దేశాల టాంకులు గనుక రంగంలోకి దిగితే అణ్వాయుధాలను తీస్తే ముందుగా వేసేది జర్మనీ మీదనే. మిత్ర దేశాన్ని ఒక సామంత దేశంగా పరిగణించి దాన్ని బలిచేసే ఎత్తుగడ ఉంది. మరోవైపున చైనాకు వ్యతిరేకంగా జపాన్‌ను కూడా అమెరికా అదే విధంగా ముందుకు నెడుతోంది.

ఈ పూర్వరంగంలో యుద్ధోన్మాదులను నిలువరించేందుకు జర్మనీ తన విదేశాంగ విధానానికి నూతన వ్యూహం అవసరం. ముగ్గురు జర్మన్ పార్లమెంటు సభ్యుల పేర్లు ప్రస్తావించి వారు అమెరికా కార్పొరేట్లు, ఆయుధడీలర్లు, అమెరికాయుద్ధ యంత్రాంగ సేవలో ఉన్నారా అని ప్రశ్నించారు. అదే గనుక నిజమైతే అది వినాశనానికి దారితీస్తుందని వామపక్ష నేత హెచ్చరించారు. ఒకసారి గనుక జర్మనీ టాంకులను అందచేస్తే అది మరిన్ని అస్త్రాల అందచేతకు తలుపులు తెరిచినట్లు అవుతుంది, ఇప్పటికే కొందరు ఫైటర్ జెట్ల గురించి చెబుతున్నారు, తరువాత క్షిపణులు, అవి పనిచేయకపోతే చివరికి మన సైనికులను పంపుతారని అన్నారు. పరిపరి విధాలుగా వెలువడుతున్న ఈ అంశాలు మరింత స్పష్టం కావాల్సి ఉంది. మొత్తం మీద జరుగుతున్న పరిణామాలు ప్రపంచ శాంతికి, ప్రజలకు ముప్పుతెచ్చేవిగా ఉన్నట్లు చెప్పవచ్చు.



మీడియా స్వేచ్ఛకు భంగం


బి. బసవపున్నయ్య

దేశంలో 2014 నుంచి మీడియా క్రమంగా స్వేచ్ఛను కోల్పోతున్నది. ప్రమాదంలో పడుతున్నది. కార్పొరేట్ సంస్థలు ,పెట్టుబడి మీడియాపై పట్టు సాధిస్తున్నాయి. ఆయా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులు, ఉద్యోగులు, సిబ్బంది యాజమాన్యం ఆదేశించినట్టుగా వార్తలు, సమాచారం. సర్వే రిపోర్టులు పంపాల్సి వస్తున్నది. ప్రజానుకూల వార్తలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. వ్యతిరేక వార్తలకు కాలం చెల్లుతున్నది. ప్రజలకు చేరనీయడం లేదు. కొన్ని పెట్టుబడిదారీ గుత్త సంస్థలే ప్రింట్ మీడియాపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టుల స్వేచ్ఛకు తీవ్ర భంగం కలుగుతున్నది. నాలుగు నెలల క్రితం పత్రికా స్వేచ్ఛపై 'రిపోర్టర్స్ విత్‌ఔట్ బార్డర్స్' అనే సంస్థ 180 దేశాల్లో సర్వే నిర్వహించింది. అందులో భారతదేశం 142వ ర్యాంకులో ఉండటం గమనార్హం.

దేశంలో మొట్ట మొదటి పత్రిక 1818 మే 23న గవర్నర్ జనరల్ లార్డ్‌హెస్టింగ్స్ ఆధ్వర్యంలో వచ్చింది. ఇంగ్లీషు, బెంగాలిలో ప్రచురణలు ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు భారతదేశంలో పత్రికా వ్యవస్థ బాగా విస్తరించిందనే చెప్పొచ్చు. దేశ వ్యాప్తంగా 2023 జనవరి 16 నాటికి 1,05,443 పత్రికలు ప్రింట్ అవుతున్నాయి. ఇందులో యూపీ 16,000, మహారాష్ట్ర 14,000 పత్రికల ముద్రణతో మొదటి , రెండో స్థానాలలో ఉన్నాయి. హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, మరాఠిలలో ఎక్కువ పత్రికలు పబ్లిష్ అవుతున్నాయి. పత్రికలపై వ్యయం రూ.1500 బిలియన్లకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పత్రికలు భారీగా పెరిగాయి. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తరువాత ప్రింటింగ్ మీడియాలో చిన్న పత్రికల ఉనికి ప్రశ్నార్థకమైంది. దాన్ని కరోనా మరింత దెబ్బతీసింది. దీనికితోడు ఆన్‌లైన్, ఈ-పేపర్ రావడంతో ప్రింటింగ్ మరింత తగ్గింది. అదే సమయంలో జర్నలిస్టులు, సిబ్బంది స్వేచ్ఛపై నియంత్రణలు పెరిగాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ),1950 ద్వారా పత్రికా స్వేచ్ఛ కల్పించబడింది. ప్రతి సంవత్సరం మే మూడున పత్రికా దినోత్సవం సైతం జరుపుతున్నారు. దేశంలో జరుగుతున్న హింసాకాండను, ప్రభుత్వాల దుష్పరిపాలనను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. కానీ ఆ బాధ్యత నిర్వహణలో అనేక మంది జర్నలిస్టులు, ఉద్యోగులు, ప్రాణాలను సైతం కోల్పోతున్నారు.

రక్షణ చట్టాలు

వర్కింగ్ జర్నలిస్టులు, ఉద్యోగుల -45/1955 యాక్ట్ వచ్చింది. ఆ తరువాత వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలు నిర్ణయించడానికి 1958లో మరో చట్టం కూడా తెచ్చారు. ఆ తరువాత రాష్ట్రాలలో ప్రెస్ కౌన్సిళ్లనూ ఏర్పాటు చేసి ఉద్యోగులకు, సిబ్బందికి తగిన రక్షణలు కల్పించడానికి ప్రభుత్వాలు చట్టాలు రూపొందించాయి. యాడ్స్, బ్రాడ్‌కాస్ట్, కంటెంట్ సెన్సార్‌షిప్ , కాపీరైట్, కార్పొరేట్ చట్టం, ప్రైవసీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంటర్‌నెట్ తదితర సమాచారాన్ని సేకరించడానికి తగిన స్వేచ్ఛను కల్పించడం జరిగింది. అయినా ఈ చట్టాలు అమలు కాకపోవడంతో మీడియాలో పనిచేసే సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. భౌతిక దాడులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. ఇందుకోసం సమాచార, పౌరసంబంధాల శాఖ పర్యవేక్షణలో నియమించాల్సిన దాడుల నిరోధక కమిటీలను ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదు.

నిర్బంధాలు

కర్నాటకలో 2015 ఆగస్టు 30న ఎంఎం కాల్బుర్గి, సెప్టెంబరు ఐదు, 2017న గౌరి లంకేష్ హత్యలకు గురయ్యారు. దేశవ్యాప్తంగా ఈ హత్యలపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. వీరితోపాటు 2015 నుంచి 2021 వరకు దాదాపు 22 మంది జర్నలిస్టులను చంపేశారు. దీనికితోడు కొందరిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైళ్ళలో పెట్టింది. కొన్ని మీడియా సంస్థలకు రాజకీయ పార్టీల నేతృత్వం ఉండడం వల్ల వారి అభీష్టానికి భిన్నంగా రాసినప్పుడు నిర్బంధాలు మరిన్ని పెరుగుతున్నాయి. ఈ మధ్య ఎన్‌డీటీవీని ప్రముఖ కార్పొరేట్ సంస్థ ఆదాని గ్రూపు కొనుగోలుచేసి అంతకు ముందు నుంచి పని చేస్తున్న వారిని తొలగించడం జరిగింది. ఎడిటర్, రిపోర్టర్, కరస్పాండెంట్, ఫొటోగ్రాఫర్‌గా పనిచేసే వారికి స్వేచ్ఛ ఉండాలి. కొన్ని వార్తలను అసైన్ చేస్తున్న సందర్భంలో సమాచార సేకరణలో కూడా అది కచ్చితంగా అవసరం. యుద్ధాలు జరిగినప్పుడే యుద్ధ రంగంలో వార్తలు సేకరించడానికి అనుమతులు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వాలు మీడియా, కానీ నేడు అందులోని జర్నలిస్టులపై నిర్బంధానికి పాల్పడటం మూలానా వాస్తవాలు ప్రజలకు తెలిసే అవకాశం ఉండటం లేదు. 2021లో 488 మంది జైలుకు వెళ్ళగా, 46 మంది హత్యలకు గురయ్యారు. గత 20 సంవత్సరాలలో అనగా 2003 నుంచి 2022 వరకు 1668 మంది హత్యచేయబడ్డారు. అక్రిడిటేషన్ ఉన్నప్పటికి కూడా కొన్ని సందర్భాలలో సభలు, సమావేశాలకు అనుమతులు ఇవ్వకపోవడం , గదుల్లో పెట్టి తాళాలు వేస్తుండటం అన్యాయం. ఇది పౌర స్వేచ్ఛకు, పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమే.

ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు

1966లో పార్లమెంట్ చట్టం ద్వారా పత్రికా స్వేచ్ఛతోపాటు జర్నలిస్టుల స్థాయిని పెంచడానికి ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ ద్వారా కౌన్సిల్‌ను నియామకం చేస్తుంది. 1978లో ప్రెస్‌కౌన్సిల్ చట్టంలో స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తూ నిబంధనలు రూపొందించారు. ప్రెస్ కౌన్సిల్ అటానమస్ (స్వతంత్ర) సంస్థ. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ ప్రెస్ కౌన్సిల్‌పై కూడా ఆధిపత్యం చెలాయిస్తోంది. నేడు ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాతోపాటు ఫిల్మ్‌లు, శిక్షణా సంస్థలు, మీడియా అఫెక్స్ అథారిటీలు కూడా పనిచేస్తున్నాయి. ఇవన్నీ కేంద్రమంత్రిత్వశాఖ నేతృత్వంలోనే పని చేస్తాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన వారిని దేశద్రోహ చట్టంకింద జైళ్ళలో పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల అవి మరింతగా చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రాల్లో ప్రెస్ అకాడమీలది కూడా దాదాపు ఇదే పరిస్థితి. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం- విలువలు పెంచడం ప్రధాన ఉద్దేశ్యంగా ఏర్పడిన ఈ సంస్థలన్నీ ఏలినవారి బాకాలుగా మార్చే ప్రయత్నాలను ప్రతిఘటించాలి.

సెల్:9490099108

అమెరికా ఏకధృవ ప్రపంచానికి ఎదురవుతున్న సవాళ్లు

అంతర్జాతీయంగా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అమెరికా ప్రపంచ ఆధిపత్యాన్ని మోస్తున్న భూగర్భ పలకలు కదిలి, తిరిగి పడుతున్నాయి. అమెరికా ఆధిపత్యానికి భిన్నమైన క్రమానికి ప్రపంచం తరలిపోతుంది. అమెరికా ప్రపంచ ఆధిపత్యాన్ని నేటికీ మోస్తున్న ప్రధాన శక్తులు ఇక నిన్ను మోయలేమని మొరాయిస్తున్నాయి.

ఖతార్ ఫీఫా ప్రపంచ ఫుట్‌బాల్ కప్ పోటీలలో మానవాళి మునిగి ఉద్రూతలూగుతున్న సమయంలో, అమెరికా ఆధిపత్యాన్ని ఎనిమిది దశాబ్దాలు మోసిన ప్రధాన మధ్యఆసియా భూగర్భ పలకైన సౌదీఅరెబీయా చైనా నేతృత్వ ప్రపంచ క్రమానికి కదిలిపోయింది. సౌదీఅరేబియా ఒపెక్ వాస్తవ నాయకత్వ దేశం. ప్రపంచంలో అతిపెద్ద ఇందన ఉత్పత్తిదేశం. అమెరికా ఆధిపత్యాన్ని మోస్తున్న మరో ఐరోపా ఖండంలోని భూగర్భపలక జర్మనీ. ఐరోపా యూనియన్‌కు కీలక ఇంజన్. ఐరోపాలో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. ఇది ప్రపంచ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. నిజానికి ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఉక్రెయిన్ తరఫున అమెరికా నాటో కూటమి చేస్తున్న యుద్ధం. జర్మనీ నాటో కూటమిలో ప్రధాన దేశం. ఈ యుద్ధం జరుగుతున్న క్రమంలోనే జర్మనీ అధ్యక్షుడు ఓలఫ్ షోల్జ్ ఆదేశ బడా కార్పొరేట్ బృందంతో చైనాలో పర్యటించారు. ఈ పర్యటన అమెరికా నాటో కూటమిలో చిచ్చురేపింది. అదీ ఉక్రెయిన్ యుద్ధ సమయంలో, రష్యాతో ప్రపంచంలోనే అత్యంత బలమైన వ్యూహాత్మక బంధంవున్న చైనాలో పర్యటించడం ప్రాధాన్య అంశం. చైనా అధ్యక్షుడు గ్సి జిన్‌పింగ్‌తో షోల్జ్ రోజంతా తీరికలేకుండా చర్చించారు. అమెరికాకు భిన్నంగా "ఒకే చైనా విధానాన్ని జర్మనీ సమర్థించింది."

ఇక సుదీర్ఘకాలం అమెరికాతో అంటకాగిన దేశం ఆస్ట్రేలియా. నేడు ఇండోనేషియా బాలీ జి-20 శిఖరాగ్ర సమావేశంలో చైనా వైపు కదిలిపోయింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ ద్వైపాక్షిక సమావేశం జరిగింది. నేడు అమెరికాకు విరుద్ధంగా "ఒకేచైనా విధానంపై యతథ స్థితిని ప్రకటించింది." అల్బనీస్ పూర్తిగా దెబ్బతిన్న చైనా ఆస్ట్రేలియా సంబంధాలను నిర్మాణాత్మకంగా వేగంగా పునరుద్ధరిస్తాం అని ప్రకటించారు. అమెరికా దుశ్చర్యలకు మద్దతుదారుగా, అనేక దశాబ్దాలుగా దానితో అంటకాగుతూ సొంత ప్రజలపై అనేక ఆకృత్యాలకు పాల్పడింది పిలిప్పీన్. ఆ దేశ అధ్యక్షుడు మార్కోస్ మొట్టమొదటి విదేశీ పర్యటన చైనాలో కొత్త ఏడాదిలో సాగుతుంది. హైక్వాలిటీ బెల్ట్ అండ్ రోడ్(బిఆర్ఐ)లో అనేక ప్రాజెక్టులపై పిలిప్పీన్ చైనా ఒప్పందాలు చేసుకుంటోంది. ఇరువురి వాణిజ్యం 38.35బి.డాలర్లు. గత అమెరికా సుదీర్ఘ దుర్నీతికి భిన్నంగా పిలిప్పీన్ చైనాలు వైరుధ్యాలు మాని, ఇక అన్నింటిలో సహకారానికి పెద్దపీట వేస్తున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయల్ మాక్రాన్ 2023 మొదట్లోనే చైనాలో పర్యటించనున్నట్లు, బ్రిటిష్ పత్రిక గార్డియన్ ప్రకటించింది. ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడం కోసం చైనా మధ్యవర్తిత్వ పాత్ర నిర్వహించాలని మాక్రాన్ పేర్కొన్నట్లు గార్డియన్ నివేదించింది. మూడవ పార్టీ(అమెరికా)జోక్యం లేకుండా ద్వైపాక్షిక, చైనా-ఐరోపా యూనియన్ సంబంధాలను మరింత ధృడత్వం చేసుకోనున్నట్లు ప్రకటించింది.

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు సౌదీఅరెబియా రాజు, కుమారుడైన వాస్తవ రాజు ఎం.బి.ఎస్ ఘశ్రీ స్వాగతం పలికారు. దీనికి కొద్ది నెలల క్రితం ఒపెక్ సమావేశంలో సౌదీఅరెబియా రోజుకు రెండు మిలియన్ బారళ్ల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిని తగ్గించింది. ఉక్రెయిన్ యుద్ధక్రమంలో పశ్చిమ దేశాలు, రష్యాపై విధించిన తీవ్ర ఆంక్షలు, 300 బిలియన్ డాలర్ల స్తంభనకు ప్రతిచర్యగా రష్యా యూరోప్‌కు గ్యాస్ సరఫరా పూర్తిగా నిలిపివేసింది. సౌదీఅరెబియా రష్యాల చర్యలతో అప్పటికే మండుతున్న ఇందన ధరలు ఆకాశానికి ఎగిసాయి. కోవిడ్ కష్టాలతో ప్రపంచం బొప్పికట్టివుంది. మానవాళి ఆహార సరఫరాలో ఉక్రెయిన్ కూడా ఒక ముఖ్య దేశం. ఆయుద్ధం ఆహార సరఫరాను విచ్ఛిన్నం చేసింది. ప్రపంచం ఆహార ధరలు అంటుకున్నాయి. ఇలా ప్రపంచ ఆహార ఇంధన ధరల మంటలతో, అమెరికా ఆధిపత్య ప్రపంచం మాకొద్దని, నాటోనుంచి వైదొలగాలని, రష్యాతో సంబంధాలు పునరుద్ధరించాలని యూరప్ ఖండంలోని ప్రతిదేశంలో లక్షలాది ప్రజలు వీధుల్లోకొచ్చారు. ఐరోపాలో అమెరికాను మోస్తున్న పాలకుల పీఠాలు కదిలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ సౌదిఅరెబియాలో



పర్యటించారు. జిసిసి శిఖరాగ్ర సమావేశాల్లో తగ్గించిన ఇంధన ఉత్పత్తి పెంచమని వేడుకుంటే సౌదీ మొండిచేయి చూపించింది. ప్రపంచ అధిపతిగా వెలుగొందుతున్న అమెరికాకు నిన్నటి వరకు మోసిన దేశంలోనే పెద్ద పరాభవం జరిగింది. దీనికి పూర్తి భిన్నంగా చైనా అధ్యక్షుడికి అంబరాన్నంటే అట్టహాసంతో సౌదీ స్వాగతం పలికింది. ఈ అనూహ్య మార్పులు అమెరికా ఏకధృవ ప్రపంచాన్ని సవాల్ చేస్తున్నాయి.

మధ్య ఆసియా దేశాలన్నీ, ఆధునిక పారిశ్రామిక చరిత్ర కాలమంతా ఇంగ్లాండ్ తర్వాత అమెరికాలతో అంటకాగాయి. అరబ్ శిఖరాగ్రాలపై ఆధిపత్యమంతా వీరిదే. కానీ ఇప్పుడు తొట్టతొలి చైనా అరబ్, జి.సి.సి. శిఖరాగ్ర సమావేశాలకు హాజరైన మొట్ట మొదటి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్ చరిత్ర సృష్టించాడు.

ఇంధనం, ఆర్థికం పెట్టుబడులు, ఆధునికత, నూతన సాంకేతికత, ఏరోస్పేస్, భాష సంస్కృతులైన ఐదు అంశాలపై పరస్పరం సహకరించు కోవాలని ఈ శిఖరాగ్ర సమావేశాలలో జిన్‌పింగ్ ప్రతిపాదించారు. అభివృద్ధి సుసంపన్నతతో పాటు ప్రాంతీయ అంతర్జాతీయ "అత్యంత కీలక అంశాలపై" చైనా అరబ్ సమాజం ఐక్యంగా సమ్మతితో పనిచేయాలని నిర్ణయించాయి. చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడ్డ తర్వాత ఇది అతిపెద్ద దౌత్య సంఘటనా, అనూహ్యమైన అభివృద్ధి. అత్యున్నత దౌత్య మర్యాదలతో జిన్‌పింగ్ సుడిగాలి లాంటి అనేక ద్వైపాక్షిక సమావేశాలు ఈ బహుళధృవ శిఖరాగ్రంను అనుసరించే జరిగాయి. అరబ్ జిసిసి ఆర్థికవాణిజ్య లావాదేవీలన్నీ ఇక అమెరికా డాలర్‌లో కాకుడా, చైనా మారకద్రవ్యం రెన్‌మిన్‌బి(ఆర్.ఎం.బి)లో జరపాలని నిర్ణయం. చైనా-అరబ్ సంబంధాలలో ఇది ఒక యుగ పరివర్తనకు గీటురాయని అరబ్ పత్రికలు వర్ణించాయి. ఈ పరిణామాలను అమెరికా అత్యంత ఆందోళనాకరంగా పరిశీలించింది. అమెరికా ఏకధృవ ప్రపంచం క్రింది మధ్యప్రాచ్య భూగర్భపలక తలక్రిందులై మరో క్రమానికి మారుతుందంటున్నారు విశ్లేషకులు. అరబ్ చైనా శిఖరాగ్ర సమావేశ సంభాషణ దాని చరిత్రలో అత్యంత కీలకమైనది. 12 అరబ్ దేశాలు వేర్వేరుగా చైనాతో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలు చేసు కున్నాయి. 20 అరబ్ దేశాలు చైనాతో బెల్ట్ అండ్ రోడ్ సహకారంపై సంతకాలు చేసాయి. 17 అరబ్ దేశాలు గ్లోబల్ డెవలపింగ్ ఇన్షియేటివ్(జిడిఐ)కు మద్దతిస్తున్నాయి. 15 అరబ్ దేశాలు ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు(ఏఐఐబి)కు మద్దతివ్వగా, 14 దేశాలు చైనా లిగ్యూ ఆఫ్ అరబ్ స్టేట్స్ కోపరేషన్

> అభివృద్ధి సుసంపన్నతతో పాటు ప్రాంతీయ అంతర్జాతీయ "అత్యంత కీలక అంశాలపై" చైనా అరబ్ సమాజం ఐక్యంగా సమ్మతితో పనిచేయాలని నిర్ణయించాయి. అరబ్ జిసిసి ఆర్థికవాణిజ్య లావాదేవీలన్నీ ఇక అమెరికా డాలర్‌లో కాకుడా, చైనా మారకద్రవ్యం రెన్‌మిన్‌బి(ఆర్.ఎం.బి)లో జరపాలని నిర్ణయం. చైనా-అరబ్ సంబంధాలలో ఇది ఒక యుగ పరివర్తనకు గీటురాయని అరబ్ పత్రికలు వర్ణించాయి. ఈ పరిణామాలను అమెరికా అత్యంత ఆందోళనాకరంగా పరిశీలించింది. అమెరికా ఏకధృవ ప్రపంచం క్రింది మధ్యప్రాచ్య భూగర్భపలక తలక్రిందులై మరో క్రమానికి మారుతుందంటున్నారు విశ్లేషకులు.

ఇన్షియేటివ్ ఆన్ డాటా సెక్యూరిటీలో పాల్గొననున్నాయి. 2021లో జిసిసి ఇరువైపుల వాణిజ్యం 230 బిలియన్ డాలర్లకు చేరగా, జిసిసి నుండి చైనా 200 మిలియన్ టన్నుల క్రూడాయిల్ దిగుమతి చేసుకుంది. హైటెక్ రంగాలైన 5-జి, న్యూఎనర్జీ, స్పేస్, డిజిటల్ ఎకానమీలపై సహకరించుకోవాలని నిర్ణయించాయి. చైనా-అరబ్ క్లీన్ ఎనర్జీ సెంటర్, చైనా అరబ్ గ్లోబల్ నావిగేషన్ సిస్టమ్, చైనా-ఈజిప్ట్ రిన్యూబుల్ ఎనర్జీ లాబోరేటరీ, చైనా అరబ్ శాటిలైట్ సాంకేతిక కేంద్రం ట్యూనిషియాలో నెలకొల్పుతున్నారు. సౌదీ చైనా హువాయితో క్లౌడ్ కంప్యూటింగ్ హైటెక్ బిల్డింగ్ కాంప్లెక్స్‌కై ఎంవోయు చేసుకున్నాయి. ఈఏడు జరిగే చైనా బిఆర్ఐ ప్రపంచ వేదిక నిర్వహణలో అరబ్ దేశాలు సహకరించాలని నిర్ణయం. అరబ్ సమస్యలపై చైనా విధానం విజయవంతమైందని ఈజిప్ట్ ప్రభుత్వ పత్రిక పేర్కొంది. ఆఫ్రికా ఖండంలో నాలుగు దశాబ్దాలుగా చైనా అనేక బహుళ ప్రజోపయోగ ప్రాజెక్టులతో చెరగని ముద్రవేసింది. చైనా లాటిన్ అమెరికాలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తోంది. ఉన్న వామక్ష ప్రభుత్వాలకు దన్నుగా బ్రెజిల్‌లో లూలా విజయం గొప్ప ప్రేరణ. ఇలా ప్రాంతీయ అంతర్గత అంతర్జాతీయ భూభౌగోళిక రాజకీయ మార్పులు శరవేగంతో జరుగుతున్నాయి. ఇవన్నీ అమెరికా ప్రపంచ క్రమానికి కాలం మూడుతుందనే హెచ్చరిక కాదా?

- నైనాల గోవర్ధన్

బాధ్యత కలిగిన వ్యక్తులుగా...



అతి వేగంగా కాలం మారిపోతోంది. సామాన్య జీవితాలు సైతం వేగం పుంజుకుంటున్నాయి. ఆధునిక జీవనశైలి, సరికొత్త వ్యవహార శైలి, సెల్ ఫోన్లు, లాప్టాప్‌లు, ఐపాడ్లు వగైరాలతో పిల్లలు ప్రాపంచిక విజ్ఞానంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఇటువంటి సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకం తీరును మార్చాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అయితే పిల్లలను చదువులోనే కాక, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఆధునిక విజ్ఞానంతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పడం వల్ల వారిని తమకు, తమ కుటుంబానికే కాక సమాజానికి కూడా ఉపయోగపడగల బాధ్యత కలిగిన వ్యక్తులుగా మార్చడానికి వీలుంటుంది. మానసిక నిపుణుల ప్రకారం ఇందుకు కొన్ని మార్గదర్శక సూత్రాలను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. వారి పెంపకం మీద మరింతగా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది. చదువులతోపాటు పిల్లలకు సంస్కారాన్ని నేర్పడానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.

• పిల్లల కోసం రోజులో కొంత సమయాన్ని కేటాయించడం, ఇందుకు ప్రత్యేకంగా ప్లాన్ వేసుకోవడం సాధ్యం కాని విషయం. ఇటువంటివి సహజంగా జరిగి పోవాల్సి ఉంటుంది. అందువల్ల ఇంట్లో లేదా కుటుంబాల్లో ఏది చేసినా అందరూ కలిసే చేయటం వల్ల ఆశించిన ప్రయోజనం కలుగుతుంది. టీవీ చూడటం దగ్గర నుంచి రాత్రి నిద్రపోయే వరకు కుటుంబం అంతా కలిసికట్టుగా ఉండటం చాలా అవసరం. కబుర్లు చెప్పుకున్నా, భోజనం చేసినా, సినిమాకు పోయినా, బంధువుల ఇంటికో, స్నేహితుల ఇంటికో వెళ్లినా అంతా కలిసే చేయటం వల్ల పిల్లలలో ఒక విధమైన సామాజిక స్పృహ ఏర్పడుతుంది. సామాజిక పరిస్థితుల పట్ల వారికి అవగాహన ఏర్పడటానికి అవకాశం కలుగుతుంది.

• ఇతరుల గురించి చెడుగా మాట్లాడటం పిల్లల ముందు చేయకపోవడం మంచిది. వారిలో అందరి పట్ల సమభావం పెరగటానికి ఇది అవరోధంగా మారుతుంది. ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించడం వల్ల పిల్లలలో మహిళల విషయంలో సద్భావం ఏర్పడుతుంది. ఏ విషయం అయినా వారికి ప్రత్యేకంగా చెబుతున్నట్టు కాకుండా సందర్భ వశాత్తు చెబుతున్నట్టుగా చెప్పాలి. తరచూ సూక్తులు, హితోక్తులు చెప్పడం వల్ల వారిలో వాటి పట్ల ఆసక్తి పెరుగుతుంది. చిన్న వయసు నుంచే వారిలో వారు బడుగు వర్గాల పట్ల ఔదార్యంతో, ఆదర భావంతో వ్యవహరించే వీలుంటుంది. వారిలో ఒకపక్క పోటీ తత్వాన్ని పెంచుతూనే ఇతరుల పట్ల సానుభూతితో, సహనంతో వ్యవహరించడం నేర్పాలి.

• ఇంట్లో ఏవైనా శుభకార్యాలు జరిగిన కుటుంబం యావత్తు అందులో పాల్గొనేలా చూడాలి. వాటి అర్థాన్ని, ప్రయోజనాన్ని వారికి కొద్దికొద్దిగా తెలియజేస్తూ ఉండాలి. ఇంట్లో ఏ కార్యక్రమం తలపెట్టినా అందులో అందరి పాత్ర ఉండే విధంగా వ్యవహరించాలి. ఎవరికైనా సహాయం చేస్తున్నప్పుడు అది తప్పనిసరిగా పిల్లల దృష్టిలో పడేలా చేయడం మంచిది. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నా, చివరికి పక్కింటి వారికి సహాయం చేస్తున్నా దాన్ని పిల్లలకు తెలిసేలా చేయాలి.

• వారి సమక్షంలో వాదించుకోవడం, దుర్భాషలాడటం వంటివి చేయడం మంచిది కాదు. అటువంటివి చేయడం వల్ల వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుంది.

అత్యంత ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్‌లలో ఒకటి కాబట్టి ప్రతి ఒక్కరూ పోటీపడి గెలవడానికి చాలా కష్టపడి శిక్షణ పొందుతారు. ప్రతి క్షణం ఇక్కడ భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే ఆటగాళ్ళు భిన్నంగా ఉంటారు. ప్రతి ఒక్కరూ దాని కోసం శిక్షణ పొందారు. ఏ ప్రత్యర్థిని తేలికగా తీసుకోలేము, మన అత్యుత్తమ ప్రదర్శన చూపాల్సిందే.

మన దేశ స్క్వాష్ ఛాంపియన్ అనాహత్ సింగ్ 2022లో జరిగిన ఈవెంట్‌లో విజయాన్ని సాధించింది. అండర్ 15 బ్రిటిష్ జూనియర్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడంతో ఆమె అసాధారణ ప్రదర్శన ఈ సంవత్సరం కూడా కొనసాగుతోంది. ఈ టైటిల్‌ను రెండుసార్లు గెలుచుకుంది. జోష్నా చిన్నప్ప తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయురాలు ఈమెనే.



అత్యంత చిన్నవయసులోనే...



బ్రిటీష్ జూనియర్ ఓపెన్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రతి ఏటా జనవరిలో జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లు ప్రతిష్టాత్మకమైన ఈ టైటిల్ కోసం పోటీపడతారు. క్వార్టర్స్‌లో మన దేశానికి చెందిన 14 ఏండ్ల అనాహత్ 3-0తో మలేషియాకు చెందిన హర్లీన్ టాన్‌పై విజయం సాధించింది. ఆమె తన ఈజిప్ట్ ప్రత్యర్థి మలక్ సమీర్‌ను 3-0తో ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది. ఫైనల్స్‌లో మొదటి సెట్ దగ్గరగా ఉన్నప్పటికీ అనాహత్ చివరికి ఈజిప్ట్‌కు చెందిన సొహైలా హజెమ్‌పై 3-1 స్కోరుతో విజయం సాధించింది.

జీవితం తొలి దశలో

20008 జనవరి 13న ఢిల్లీలో పుట్టింది అనాహత్. గత ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొన్న భారత బృందంలోని అతి పిన్న వయస్కురాలు అనాహత్. డిసెంబర్ 2022 నాటికి ఆమె బాలికల అండర్ 15 విభాగంలో ఆసియాలో అగ్రశ్రేణి క్రీడాకారిణి. అనాహత్ ఓ తన ఆరేండ్ల వయసులో బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించింది. అప్పటికే స్క్వాష్ క్రీడాకారిడి అయిన తన అక్క అమీరాతో పాటు కలిసి ఆడుతుండేది. స్థానికంగా ఆమె కొన్ని స్క్వాష్ టోర్నమెంట్లలో ఆడింది, అక్కడ మంచి ప్రదర్శన ఇచ్చింది. తర్వాత కాలంలో ఆమె ఆటపై అభిమానాన్ని పెంచుకుంది. ఎనిమిదేండ్ల వయసులో స్క్వాష్‌కు మారింది.

పేరు ప్రఖ్యాతులు

2019 జనవరిలో జరిగిన బ్రిటీష్ జూనియర్ ఓపెన్ స్క్వాష్‌లో బాలికల అండర్ U11 టైటిల్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత అదే సంవత్సరం జూలైలో డచ్ జూనియర్ ఓపెన్ స్క్వాష్‌లో బాలికల U13 టైటిల్‌ను గెలుచుకున్న ఆమె అత్యంత పేరు ప్రఖ్యాతులను సంపాదించుకుంది. 2021, సెప్టెంబర్ 4-7 సమయంలో జరిగిన HCL SRFI ఇండియన్ టూర్ - నోయిడాలో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం ద్వారా ఆమె 2021-22 PSA వరల్డ్ టూర్‌లో కూడా భాగమైంది.

ప్రత్యేక శిక్షణ లేదు



ఈ ఏడాది జనవరిలో మలేషియాకు చెందిన హర్లీన్ టాన్‌పై విజయం సాధించిన ఆమె ఓ వెబ్ పత్రికతో చేసిన ప్రత్యేకమైన చాట్‌లో కష్టపడి సాధించిన విజయం గురించి మాట్లాడుతూ "నేను బ్రిటిష్ జూనియర్ ఓపెన్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకోలేదు. నవంబర్ ప్రారంభంలో కొరియాలో ఆసియా సీనియర్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లు, డిసెంబరులో చెన్నైలో సీనియర్ నేషనల్స్‌తో సహా అనేక ముఖ్యమైన టోర్నమెంట్‌లు గత సంవత్సరం నిర్వహించబడ్డాయి. నేను వాటి కోసం శిక్షణ పొందాను. అదే నన్ను స్కాటిష్ జూనియర్, బ్రిటిష్ జూనియర్ స్థాయిలకు తీసుకువెళ్లింది.

ప్రతి క్షణం భిన్నమే

ఈ యువ ఛాంపియన్ గతంలో బ్రిటీష్ జూనియర్ ఓపెన్ (BJO) టైటిల్ కోసం కొన్ని సంవత్సరాల కిందట పోటీపడి గెలిచింది. "నేను రెండుసార్లు (BJO) ఫైనల్స్‌కు చేరుకున్నాను, 2019లో గెలిచాను. కాబట్టి పోటీ గురించి బాగా తెలుసు. ఇది జూనియర్ సర్క్యూట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్‌లలో ఒకటి కాబట్టి ప్రతి ఒక్కరూ పోటీపడి గెలవడానికి చాలా కష్టపడి శిక్షణ పొందుతారు. ప్రతి క్షణం ఇక్కడ భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే ఆటగాళ్ళు భిన్నంగా ఉంటారు. ప్రతి ఒక్కరూ దాని కోసం శిక్షణ పొందారు. ఏ ప్రత్యర్థిని తేలికగా తీసుకోలేము, మన అత్యుత్తమ ప్రదర్శన చూపాల్సిందే" అంటుంది. తఅనాహత్ ఇప్పుడు తను రాబోయే టోర్నమెంట్‌ల గురించి ఉత్సాహంగా ఉంది. ఆమెకు లైనప్‌లో చాలా మంది ఉన్నారు. "నేను ఎదురు చూస్తున్న తదుపరి టోర్నమెంట్ ఆసియా జూనియర్ టీమ్ ఛాంపియన్‌షిప్. ఇది 2023 ఫిబ్రవరి 8 నుండి 12 వరకు చెన్నైలో జరుగుతుంది" అని ఆమె తన మాటలు ముగించింది.

బరువు తగ్గాలంటే ఏం తినాలి..?

నాజూకైన శరీరం ఉండాలని అందరికీ ఉంటుంది. కానీ నేటి యువతలో చాలా మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. అయితే ఊబకాయానికి, అధిక బరువుకు అనేక కారణాలు ఉంటాయి. థైరాయిడ్, జన్యుపరంగా వచ్చే లోపాలు ఊబకాయానికి కారణాలు కావచ్చు. ఊబకాయం నుంచి బయటపడి నాజూకుగా ఉండాలంటే మొదటిగా చేయాల్సింది ఫుడ్ కంట్రోల్. టైమ్‌తో సంబంధం లేకుండా ఏదిపడితే అది, ఎక్కడపడితే అక్కడ తినడం ఆరోగ్యానికి ప్రమాదం. బయట తయారు చేసే ఆహారాలలో అధిక శాతం కల్తీవే ఉంటున్నాయి. సన్నగా ఉన్నవారు కూడా ఉన్నట్టుండి తమకే తెలియకుండా లావయ్యేందుకు ఇవే కారణమవుతున్నాయి. ఇక అధిక బరువును తగ్గించుకునేందుకు ప్రయత్నించే వారిలో చాలా అనుమానాలుంటాయి. ఆహార మార్పుల్లో ఎలాంటివి తినాలి..? ఎలాంటివి తినకూడదు..? అన్నది పెద్దప్రశ్న అయితే మరి కొందరు ఒకపూట భోజనం తినకుండా ఉంటే బరువు తగ్గుతామనే అపోహలో ఉంటారు. ఇలా రకరకాల ప్రశ్నలు, అపోహలు, ఆలోచనలు మెదడులో మెదులుతుంటాయి. మరి బరువు తగ్గాలనుకునేవారు ఎటువంటి ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం..



• కూరగాయ ముక్కలను పచ్చిగా తినేకంటే.. దోరగా వేయించి తినడం ఎంతో మేలు. వేయించడం వల్ల వాటిలో తక్కువ క్యాలరీలు ఉండటంతో పాటు కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావన ఉంటుంది. అలాగే ఉడికించిన కూరగాయలను తినడం ద్వారా కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చు.

• చాలా మందికి బ్రేక్ ఫాస్ట్ సమయంలో ఏంతినాలన్న ప్రశ్న వస్తుంది. ఆ సమయంలో టిఫిన్లు వద్దనుకుంటే మొలకెత్తిన విత్తనాలు తినడం, రాగి జావ తాగడం మంచిది. టిఫినే చేయాలనుకునేవారు మూడు ఇడ్లీ లేదా రెండు దోసెలు టమాటా చట్నీతో తీసుకోవడం మంచిది. అవి కూడా ఇంట్లో చేసినవే తీసుకోవాలి.

• బ్రేక్ ఫాస్ట్‌కి లంచ్‌కి మధ్యలో ఏదైనా జ్యూస్ తీసుకోవచ్చు. కేలరీలు తక్కువగా ఉండే జ్యూస్ తాగడం ఉత్తమం. పుచ్చకాయ, బత్తాయి జ్యూస్‌లు లేదా కొబ్బరి నీరు తాగడం వల్ల ఒంటిలో ఉండే నీరు బయటికి పోతుంది. అలాగే ఒంటిలో వేడిని కూడా తగ్గిస్తాయి. జ్యూస్‌లు తాగే వీలులేని వారు నిమ్మకాయ నీరు తాగవచ్చు.

• లంచ్‌లో రైస్ ఎంత తీసుకుంటామో కూర కూడా అంతే మోతాదులో తీసుకోవాలి. అన్నం ఎక్కువ, కూర తక్కువగా తినడం వల్లే చాలామందికి ఊబకాయం పెరుగుతుంది. ఆకుకూరలు ఎక్కువగా తినాలి. వారానికి కనీసం మూడుసార్లైనా ఆకుకూరలు పుష్కలంగా తింటే మంచిది.

• ఐరన్ తగ్గినా కూడా శరీరం బరువు పెరగడం, అధికంగా చెమట పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాంటి వారు నల్లబెల్లంతో చేసిన పల్లీల పట్టి లేదా జీడిపప్పు పట్టీ సాయంత్రం సమయంలో తినడం మంచిది. నల్లబెల్లంతో చేసిన సగ్గుబియ్యం కూడా తాగవచ్చు. నల్లబెల్లం వంటకాలు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరిగి ఉత్సాహంగా ఉంటారు.

పీఎం కేర్స్ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్

(మొదటిపేజి తరువాయి)

వెల్లడించింది. పార్లమెంటు చట్టం లేదా రాజ్యాంగం కింద దీని ఏర్పాటు జరగలేదని కేంద్రం.. న్యాయస్థానానికి తెలిపింది. కరోనా మహమ్మారి విజృంభణ నేపథ్యంలో 2020 మార్చిలో పీఎం కేర్స్ ఫండ్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఏదైనా ఎమర్జెన్సీ పరిస్థితి వస్తే ఎదుర్కొనే విధంగా దీనిని ఏర్పాటు చేశారు. పీఎం కేర్స్ ఫండ్ పనితీరులో పారదర్శకత ఉండేలా దాఖలైన పిటిషన్‌కు ప్రతిస్పందనగా కేంద్రం అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు పీఎం కేర్స్ ఫండ్ నియంత్రణ తీరుపై అందులో కేంద్రం వివరణను ఇచ్చింది. ట్రస్టు పనితీరులో ఇటు కేంద్రం లేదా అటు రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యక్ష లేదా పరోక్ష నియంత్రణ ఉండదని వివరించింది. ఈ నిధి "పబ్లిక్ అథారిటీ" కాదని సమాచార హక్కు చట్టం కింద కేంద్రం పునరుద్ఘాటించింది. వ్యక్తులు, సంస్థల నుంచి వచ్చే స్వచ్ఛంద విరాళాలను మాత్రమే నిధి స్వీకరిస్తుందని తెలిపింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ హాజరయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి నిర్వహించే నిధికి సీనియర్ ప్రభుత్వ అధికారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని పిటిషనర్ తెలిపారు. ఫండ్ తన వెబ్‌సైట్ కోసం "స్రశీజ.ఱఅ" డొమైన్ పేరు, జాతీయ చిహ్నం, "ప్రధాన మంత్రి" పదాలు, అధికారిక మరియు అనధికారిక కమ్యూనికేషన్‌లలో దాని సంక్షిప్త పదం వంటి ప్రభుత్వ వనరులను ఉపయోగిస్తుందని వాదించింది. పీఎం కేర్స్ ఫండ్ కార్యాలయం ప్రధాన మంత్రి కార్యాలయం అని పిటిషన్ వాదించింది. అలా నిధిని సమర్పించడం వలన భారీగా విరాళాలు అందాయనీ, పీఎం కేర్స్ ఫండ్ వెబ్‌సైట్ సృష్టించిన నాలుగురోజుల్లోనే రూ. 3,076. 62 కోట్లు వసూలు చేసినట్టు చూపించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను ప్రభుత్వాన్ని నిందించటం లేదనీ, అయితే నిధుల ట్రస్టీలు సీనియర్ ప్రభుత్వ అధికారులు కాబట్టి చెక్కులు, బ్యాలెన్సులను ఉంచాలని కోరుతున్నట్టు పిటిషనర్ వివరించారు.

అవినీతే పెద్ద శత్రువు : ద్రౌపది ముర్ము

(మొదటిపేజి తరువాయి)

దేశాన్ని పూర్వ వైభవం, ఆధునిక కాలపు సువర్ణాధ్యాయాల అనుసంధానంతో నిర్మించాలని ఆకాంక్షించారు. నేడు ప్రతి భారత పౌరుడు ఆత్మ విశ్వాసం అత్యున్నత స్థాయిలో ఉందన్నారు. నేడు ప్రపంచం మనల్ని చూస్తున్న తీరు అద్భుతమని తెలిపారు. గతంలో మనం ప్రపంచంపై ఆధారపడే వారమనీ, ఇప్పుడు ప్రపంచమే మనపై ఆధారపడు తోందని చెప్పారు. ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపగలుగుతున్నామని చెప్పారు. పేదరికంలేని దేశాన్ని నిర్మించాలన్నారు. మధ్య తరగతి ప్రజలు కూడా సంపన్నులు కావాలన్నారు. సమాజానికి, దేశానికి దిశా నిర్దేశం చేయడానికి యువత, నారీశక్తి ముందు వరుసలో ఉండాలని తెలిపారు. కాలానికి రెండు అడుగులు ముందు నిలిచే యువత గల దేశంగా భారత దేశం ఎదగాలన్నారు.

అవినీతిపై నిరంతర పోరాటం

ప్రజాస్వామ్యానికి, సాంఘిక న్యాయానికి అతి పెద్ద శత్రువు అవినీతి అని తన ప్రభుత్వానికి స్పష్టమైన అభిప్రాయం ఉందన్నారు. అందుకే గత కొన్నేండ్ల నుంచి అవినీతిపై నిరంతర పోరాటం జరుగుతోందన్నారు. అదే సమయంలో నిజాయితీపరులకు గౌరవం దక్కే విధంగా జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. ఆర్థిక నేరాలకు పాల్పడి, పరారయ్యే నేరగాళ్ళ ఆస్తులను జప్తు చేసేందుకు ఫ్యూజిటివ్ ఎకనమిక్ అఫెండర్స్ యాక్ట్‌ను తన ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. తన ప్రభుత్వంలో జవాబుదారీతనం పెరిగిందని తెలిపారు. అవినీతి రహిత దేశంగా మారే దిశగా భారత్ పయనిస్తోందన్నారు. పన్ను చెల్లింపుదారులు తాము చెల్లించిన పన్ను రిఫండ్ కోసం గతంలో సుదీర్ఘ సమయం ఎదురు చూడవలసి వచ్చేదని తెలిపారు. నేడు ఐటీఆర్ ను దాఖలు చేసిన కొద్ది రోజుల్లోనే రిఫండ్ పొందగలుగుతున్నారన్నారు. నేడు పారదర్శకతతోపాటు జీఎస్టి ద్వారా పన్ను చెల్లింపుదారుల గౌరవ, మర్యాదలకు భరోసా లభిస్తోందని తెలిపారు.

శాశ్వత సంస్కరణలు

ఒకే దేశం-ఒకే రేషన్ కార్డ్, జన్ ధన్-ఆధార్-మొబైల్ నంబర్ల అనుసంధానం వల్ల నకిలీ లబ్ధిదారులను తొలగించగలిగినట్టు తెలిపారు. అతి పెద్ద శాశ్వత సంస్కరణను అమలు చేశామని చెప్పారు. కొన్నేండ్ల నుంచి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, డిజిటల్ ఇండియాతో శాశ్వత, పారదర్శక వ్యవస్థను సిద్ధం చేసిందన్నారు.

నిర్ణయాత్మక ప్రభుత్వం వల్ల కలిగే ఫలితాలు

ప్రపంచంలో రాజకీయ అస్థిరత ఎక్కడ ఉన్నా ఆ దేశాలు పెద్ద ఎత్తున సంక్షోభంలో చిక్కుకుంటాయని ద్రౌపది ముర్ము తెలిపారు. తన ప్రభుత్వం దేశ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయాల వల్ల దేశం ఇతర దేశాలతో పోల్చినపుడు మెరుగైన స్థితిలో ఉందని తెలిపారు. వందేండ్ల అతి పెద్ద సంక్షోభం (కోవిడ్ మహమ్మారి) వచ్చిందనీ, ఆ తరువాత అనేక పరిణామాలు సంభవించాయనీ, అటువంటి పరిస్థితులను పరిష్కరించడంలో సుస్థిర, నిర్ణయాత్మక ప్రభుత్వం వల్ల కలిగే ఫలితాలను, ప్రయోజనాలను మనం నేడు పొందుతున్నామని చెప్పారు.

రక్షణ రంగంలో ఎగుమతులు ఆరు రెట్లు పెరిగాయి

ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా రక్షణ రంగంలో ఎగుమతులు ఆరు రెట్లు పెరిగాయని ద్రౌపది ముర్ము చెప్పారు. ఐఎన్ఎస్ విక్రాంత్ రూపంలో తొలి స్వదేశీ విమాన వాహక నౌక నావికా దళంలో చేరడం గర్వకారణమని తెలిపారు. మానవతావాద కర్తవ్యాలను నెరవేర్చగలిగే స్వయం సమృద్ధ దేశాన్ని మనం నిర్మించాలన్నారు. మనందరి కోసం, దేశంలోని ప్రతి పౌరుని కోసం మన కర్తవ్యాలను నెరవేర్చవలసిన కాలం ఇదని తెలిపారు. నేడు ప్రపంచం మనల్ని చూస్తున్న తీరు అద్భుతమని తెలిపారు. గతంలో మనం ప్రపంచంపై ఆధారపడేవారమని, ఇప్పుడు ప్రపంచమే మనపై ఆధారపడుతోందని చెప్పారు. తొలిత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బీఆర్ఎస్, ఆప్ బహిష్కరించాయి.

5న దేశవ్యాప్త ఆర్టీసీ నాయకుల సమావేశం

(మొదటిపేజి తరువాయి)

తెలిపారు. దానిలో భాగంగా ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ అనుబంధ సంఘాల నాయకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని పలు రాష్ట్రాల ఆర్టీసీల నుంచి దాదాపు 80 మంది ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశానికి ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ అధ్యక్షులు నేపాల్‌దేవ్ భట్టాచార్య, ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య, ఎస్టీయూ సెక్టార్ కన్వీనర్ ఆర్ముగనాయనార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వివరించారు. ఈ సమావేశానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ, సమావేశ నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని ఆర్టీసీ, ఇతర రంగాల కార్మికులు, ఉద్యోగులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం కార్మికోద్యమ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందనీ, భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేస్తుందని చెప్పారు.

సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు

(మొదటిపేజి తరువాయి)

ప్యానళ్లు, అధునాతన వసతుల పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. బడి పిల్లల భవితకు బంగారు బాటలు నిర్మించేందుకు విద్యా శాఖ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలంటూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశనం చేశారని వివరించారు. 'మన ఊరు-మన బడి' పథకం కింద పాఠశాలల్లో పరిశుభ్రమైన తాగునీరు, టాయిలెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదులు, మంచి లైటింగ్ సదుపాయం, భోజన వసతి ఏర్పాట్లు, గ్రీన్ బోర్డులు, డిజిటల్ తరగతులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ, పనులు సత్వరం పూర్తి చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు రోజు వారీ సమీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పనులు పూర్తయిన పాఠశాలలను స్థానిక ప్రజా ప్రతినిధులు బుధవారం నుంచి ప్రారంభోత్సవాలు చేస్తారని వివరించారు.

నేటినుంచి సర్కారు బడుల్లో బోధన బంద్

• భాషాపండితుల సహాయనిరాకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు బుధవారం నుంచి పాఠాలు చెప్పబోమంటూ పండిత, పీఈటీ జేఏసీ ప్రకటించింది. భాషాపండితులు సహాయ నిరాకరణ చేస్తున్నారు. ఈ మేరకు జేఏసీ ప్రతినిధులు స్టీరింగ్ కమిటీ సభ్యులు సి జగదీశ్, ఎండీ అబ్దుల్లా, చక్రవర్తుల శ్రీనివాసులు, నర్సిములు, క్రాంతికృష్ణ, గౌరీ శంకర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ మొదలైందని తెలిపారు. కానీ పండితులు, పీఈటీల పదోన్నతులపై కోర్టు కేసు పేరుతో మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి ఉన్న మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రత్యేక ఆర్డినెన్స్ తేవాలనీ, కోర్టు తుది తీర్పునకు లోబడి పదోన్నతులు కల్పించడం ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి గ్రేడ్-2 భాషాపండితులకు పదోన్నతుల్లో న్యాయం చేయాలని తెలిపారు.



ప్రయివేటు సంస్థలు ప్రజలను ఆదుకోవు

(మొదటిపేజి తరువాయి)

సమయంలో ప్రయివేటు విద్యాసంస్థలు ఆన్‌లైన్ చదువుల పేరుతో పూర్తి ఫీజులు వసూలు చేశాయి. బస్సు ఛార్జీలను కూడా కట్టాలని కోరాయి. ఆపద వచ్చినపుడు ప్రయివేటు సంస్థలు ప్రజలను ఆదుకోవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి విద్యావైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలంటూ కోరేందుకే తెలంగాణ పౌర స్పందన వేదిక (టీపీఎస్వీ)ను ఏర్పాటు చేశాం.

రాష్ట్ర ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఇప్పటి వరకు కేటాయింపుల తీరుతెన్నులపై ఏమంటారు?

ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల తాత్కాలిక అంశాలను తీర్చేందుకే ఉపయోగపడింది. ఏ బడ్జెట్‌లోనైనా రాజకీయ ప్రయోజనం పొందాలనే లక్ష్యం కనిపించింది. సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించింది. దాని వల్ల కొంత ప్రయోజనం చేకూరింది. నీళ్లు వచ్చాయి. కానీ శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి చేసి ఉంటే నల్లగొండ జిల్లాలో సాగునీరందించడానికి అవకాశముండేది. డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయలేదు. ఇప్పటికైనా సమీక్ష చేసి ఆ ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలి. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించింది. అందులో 35 వేల ఇండ్లను పూర్తి చేసింది. ఇంకా 65 వేల ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలి. నా నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లు కనిపిస్తున్నాయి. వాటిని పూర్తి చేసి అర్హులైన వారికి ఇవ్వాలి. సొంత జాగా ఉన్న వారి ఇంటి నిర్మాణం కోసం రూ.ఎనిమిది లక్షలు చెల్లించాలి. కౌలు రైతులకూ రైతుబంధు పథకాన్ని వర్తింపచేయాలి. సేద్యం చేయని భూమికి రైతుబంధు ఇవ్వడం సరైంది కాదు. కలెక్టర్ పిల్లలు, బంట్రోతు కొడుకు ఒకే బడిలో చదివే విధానం తీసుకొస్తామంటూ 2014, జులై 26న సీఎం కేసీఆర్ ప్రకటించారు. అప్పుడు సంతోషపడ్డాను. ఆచరణలో వచ్చేసరికి కులాలవారీగా గురుకులాలు ఏర్పాటు చేశారు. వాటిలో 4.50 లక్షల మందికే నాణ్యమైన విద్య అందుతున్నది. ఒకటి నుంచి పదో తరగతి వరకు 60 లక్షల మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, గిరిజన ఆశ్రమ పాఠశాలలను అభివృద్ధి చేయాలి. బడ్జెట్‌లో విద్యకు అధికంగా నిధులు కేటాయించాలి.

విద్యావైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు, వాటి ఖర్చు ఎలా ఉందంటారు?

విద్యావైద్య రంగాలకు కేటాయింపులు, ఖర్చుకు దగ్గరి సంబంధం ఉంటుంది. 90 శాతం వరకు ఖర్చవుతుంది. ఎందుకంటే ఆయా రంగాలకు కేటాయింపుల్లో ఎక్కువ శాతం జీతభత్యాలు, పెన్షన్లు ఇవ్వడానికే కేటాయిస్తారు. అందుకే బడ్జెట్‌లో విద్యకు 24 శాతం, వైద్యరంగానికి 12 శాతం నిధులు కేటాయించాలి. వైద్యరంగంలో పీహెచ్‌సీలను మెరుగుపర్చాలి. పట్టణీకరణ, నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో యూపీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలి. కానీ ప్రభుత్వం బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలను అందుబాటులోకి తెస్తున్నది. అవి ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే పనిచేస్తున్నాయి. ఇన్‌పేషెంట్ (ఐపీ)కి అవకాశం లేదు. పీహెచ్‌సీలు కూడా 24 గంటలు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జనభాకనుగుణంగా యూపీహెచ్‌సీలను పెంచాలి. బీసీ కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, మైనార్టీ సంక్షేమ సంస్థలకు బడ్జెట్ కేటాయింపులు ఉంటున్నాయి. కానీ నిధులు విడుదల కావడం లేదు. ఇది సరైన విధానం కాదు. సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులన్నీ ఖర్చు చేయాలి.

శాసనమండలి సమావేశాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయి. సభ్యులు అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు చెప్తున్నదా?

సభా నిర్వహణ సమయం తగ్గుతున్నది. రోజులు కుదించబడుతున్నాయి. మొదటి దశలో ఏడాదికి 90 రోజులు సభ జరిగేదని రికార్డుల్లో ఉన్నది. పదేండ్ల కింద 50 నుంచి 60 రోజులు సభ జరిగేది. నేను ఎన్నికైన నాలుగేండ్ల నుంచి సభ పనిదినాలు ఏడాదికి 15 నుంచి 20 రోజులే జరుగుతున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో మూడు రోజులే సమావేశాలను నిర్వహించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించే ప్రశ్నోత్తరాలు, ప్రత్యేక ప్రస్తావనలను తొలగించారు. సభ నిర్వహణ సమయం, పనిదినాలు పెరగాలి. సభ్యుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రజాసమస్యలను ప్రస్తావించే సమయాన్ని కేటాయించాలి. ప్రభుత్వానికి ఇబ్బంది లేకుంటే సంతృప్తికరమైన సమాధానం ఇస్తుంది. రాజకీయంగా ఇబ్బంది ఉంటే దాటవేత ధోరణిని అవలంభిస్తుంది. ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశపెట్టినపుడు సభ్యులకు మాట్లాడే అవకాశాన్ని కల్పించడం లేదు. ఇది సరైంది కాదు.

ఆర్థిక సర్వే, కాగ్ నివేదికలు ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపుతున్నాయి. వాటిపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఎలా ఉందంటారు?

వాస్తవంగా కాగ్ నివేదిక, ఆర్థిక సర్వే, ఆడిట్ నివేదికలు టేబుల్ పేపర్లుగా మాకు అందిస్తారు. రెండేండ్ల క్రితం జరిగిన ఖర్చుల వివరాలు అందులో ఉంటాయి. తప్పనిసరి అయిన వాటిని మాత్రమే ఆడిట్ అభ్యంతరాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు కనిపిస్తుంది. మిగతా వాటిని దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నది.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. కానీ ఉపాధ్యాయ ఖాళీల భర్తీ గురించి ఎలాంటి ప్రకటన లేదు. దీనిపై ఏమంటారు?

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తెచ్చాను. నల్లగొండ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రను చేపట్టాను. ఇప్పుడు బదిలీలు, పదోన్నతులు చేపడుతున్నందుకు సంతృప్తిగా ఉన్నది. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తికాగానే ఉపాధ్యాయ ఖాళీల వివరాలను తేల్చి నియామకాల కోసం ప్రకటన చేస్తారని భావిస్తున్నాం.

ఆలస్యమయ్యే పరిస్థితి ఉంటే తప్పనిసరిగా ఉపాధ్యాయ నియామకాల కోసం ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటాను. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగానే ఉపాధ్యాయుల నియామకం సరైంది కాదు. దాని వల్ల ప్రాథమిక పాఠశాలలు ఉనికిని కోల్పోయే ప్రమాదముంది. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక గది, తరగతికి ఒక టీచర్ ఉండేలా నియామకాలు చేపట్టాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించాలి.

ఈటలకు రాజకీయ జన్మనిచ్చింది కేసీఆర్

33మంది పోటీపడితే 2004లో ఆయనకే టిక్కెట్

- ఇన్నేండ్లు పార్టీలో కేసీఆర్ ఇచ్చిన పదవులు అనుభవించి...
- ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని అరిష్టమంటాడా?
- తల్లి పాలుతాగి రొమ్ముగుద్దినట్టుగా రాజేందర్ వ్యవహారం
- దేశప్రజల సందను లూటీ చేస్తున్న కేంద్ర సర్కార్
- బీజేపీ పాలనలో ఆకాశంలో అప్పలు.. పాతాళంలోకి రూపాయి..
- జమ్మికుంట బహిరంగసభలో మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు
- కరీంనగర్‌లో సర్క్యూట్ రెస్ట్ హౌజ్, ఎమ్మెల్యే క్వార్టర్ ప్రారంభం
- జిల్లా పట్టణ ప్రగతి పుస్తకం ఆవిష్కరణ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

2004లో ఇక్కడి నుంచి 33 మంది అభ్యర్థులు టిక్కెట్ కోసం పోటీ పడితే వారందరినీ కాదని ఈటలరాజేందర్‌కు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. అనంతరం కాలంలో ఎన్నో పదవులూ ఇచ్చారు. ఇన్నేండ్లు తమ పార్టీలో, ప్రభుత్వంలో పదువులు అనుభవించాడు. తీరా ఇప్పుడు బీజేపీలోకి చేరగానే కేసీఆర్ పాలన అరిష్టమంటూ మాట్లాడుతున్నాడు.' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్‌హైజ్‌ను, ఎమ్మెల్యే క్వార్టర్‌ను ప్రారంభించారు. అనంతరం జిల్లా పట్టణప్రగతి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా కమలాపూర్‌కు పయనమైన కేటీఆర్ అక్కడ పర్యటించి అనంతరం జమ్మికుంటలో నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడారు. కేంద్రంలో తన పార్టీ అధికారంలో ఉందని, ఉప ఎన్నికల్లో గెలిపిస్తే రూ.3వేల పింఛన్, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో నిధులు వరద పారిస్తానని చెప్పిన ఈటల ఏమైపోయాడని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రధాని మోడీని దేవునితో పోల్చుతున్నాడని, ఆయన ఎవరికి దేవుడు.. ఎందుకు దేవుడు అంటూ ప్రశ్నించారు. 'ఆకాశంలో అప్పలు.. పాతాళంలోకి రూపాయి'ని చేర్చినందుకా మోడీ దేవుడు ? అంటూ ప్రశ్నించారు. దేశసందను లూటీ చేసి ప్రజలను బీజేపీ అధోగతి పాలుజేస్తోందన్నారు. కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకెరవిశంకర్, సతీష్‌బాబు, తాటికొండ రాజయ్య ఎమ్మెల్సీలు పాడి కౌశిక్‌రెడ్డి, ఎల్.రమణ, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



రాష్ట్ర సం'క్షేమాలు' దేశానికి ఆదర్శం

– మంత్రి దయాకర్ రావు

రాష్ట్ర ప్రభుత్వం అమల్జేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేసీఆర్ పథకాలు ఎక్కడైనా ఉన్నాయా? అంటూ ప్రశ్నించారు. బీజేపీని దగ్గరకు రానిస్తే మనల్ని నాశనం చేస్తారని, ఆ పార్టీని తరిమికొట్టాలని కోరారు. 'దున్నపోతుకు గడ్డి వేస్తే పాలు ఇస్తదా?' అంటూ బీజేపీని నమ్మితే లాభం ఏమీ ఉండదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్‌లో బీఆర్ఎస్‌ను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈటల కనుమరుగు : మంత్రి గంగుల కమలాకర్

హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో గెలిచిన నాటినుండి ఈటల రాజేందర్ కనుమరుగైపోయాడని, ఎంపీ బండి సంజయ్ ఎప్పుడైనా ఇక్కడికి వచ్చాడా? అని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రశ్నించారు. గెలిచిన ఈటల ముఖము చాటేస్తే ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్, ఎమ్మెల్సీగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డిలు ప్రజల మధ్య ఉంటున్నారని తెలిపారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని అన్నారు. బీసీలమని చెప్పకునే ప్రధాని మోడీ, ఇక్కడి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంయ్ పార్లమెంటు సమావేశాల్లో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసే దమ్ములేదని అన్నారు.

దేశ రాజకీయాల్లో మార్పుకోసమే బీఆర్ఎస్

– రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు, బోయినపల్లి వినోద్ కుమార్

దేశ రాజకీయాల్లో మంచి మార్పులు తీసుకురావడం కోసమే సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని పెట్టారనిరాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు, బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తనకు కుటుంబం లేదని చెప్పకునే ప్రధాని మోడీకి అంబానీ, అదాని లాంటి బడా కార్పొరేట్ శక్తులు పెద్దకుటుంబంలా ఉన్నాయని అన్నారు. వారికి దేశ సంపదను దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు. ఎక్కువ కాలం కాంగ్రెస్.. 2014 నుండి బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి దేశాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు.

ఏసీడీ చార్జీలు తగ్గించాలి

నవతెలంగాణ-చొప్పదండి

తెలంగాణ రాష్ట్రంలో పాలకుల తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ పంపిణీ సంస్థల చేత వేలకోట్ల రూపాయలు అప్పులు చేయించి ఆ అప్పులను తీర్చేందుకు ఏసీడీ చార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అనధికార కోతలతోపాటు ఏసీడీ చార్జీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై అదనపు భారం మోపడాన్ని నిరసిస్తూ మంగళ వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడారు. ఈ ప్రభుత్వం



రోడ్డుపై ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్య మైందని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతున్న క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రైతులు కరెంటు కోసం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అని ఎదురు చూస్తున్నారని, ఫలితంగా బోర్ల కింద సాగు చేసిన పంట పొలాలకు నీరందక ఎండిపోతు న్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్య మైన కరెంటు అందించాలని, ఏసీడి చార్జీలను రద్దు చేస్తూ వసూలు చేసిన సొమ్మును వినియోగదారులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, పిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నం రాజ మల్లయ్య, మునిగాలసుధాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మునిగాల రాజేందర్, మండల యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలాపురి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, గోల్లే సంపత్, నెల్లి సంతోష్, బండారి వినోద్, ఈర్ల కుమార్, దుర్గం చరణ్ తేజ్, వంశీ, అఖిల్, కృష్ణ , ఆదిత్య పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులు ఇవ్వాలి

సీపీఐ(ఎం)జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్

నవతెలంగాణ-తిమ్మాపూర్

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియా రంగంలో పని చేస్తున్న జర్నలిస్టులం దరికీ 50 శాతం రాయితీ కలిగిన రైల్వే పాస్‌లను ఇవ్వాలని సీపీఐ(ఎం)మానకొండూర్ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా కంటే ముందు దక్షిణ మధ్య రైల్వే విభాగంలో రాయితీతో కలిగినటువంటి పాసులు కొద్ది మంది జర్నలిస్టులకు ఉండేవని అన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆ రాయితీని ఎత్తేసిందని తెలిపారు. దీనితో నిరంతరం ప్రజా సమస్యల్లో లీనమై పని చేసే జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భారత రాజ్యాంగం మీడి యా రంగాన్ని ఫోర్త్ ఫోర్ పిల్లర్‌గా ఈ సమాజంలో పని చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి ముఖ్యమైన మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించి, ఉన్న రాయితీని ఎత్తేసింది. ఫోర్త్ పిల్లర్ పట్ల బీజేపీ ప్రభు త్వానికి ఉన్న చిత్తశుద్ధితో దీంతో తేటతెల్లమైందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అన్ని విభాగాల్లో పని చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగంలోని జర్నలిస్టులందరికీ 50శాతం రాయితీతో కూడిన రైల్వే పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైల్వే డిపార్ట్మెంట్ జర్నలి స్టులు రైల్వే పాసుల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసు కునే విధంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో కేసీఆర్ పని అయిపోయింది..

బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి

నవతెలంగాణ-చొప్పదండి

తెలంగాణలో కేసీఆర్ పని అయిపోయిందని, స్వార్థ రాజకీయాల కోసమే బీఆర్ఎస్ పుట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి అన్నారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో మంగళవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి హాజరై మాట్లాడారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల కాలం గడిచిపోయిన కూడా తెలంగాణ ఆంక్షను, ఆశయాలను నెరవ ేర్చడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు హుజు రాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లా డుతూ.. ఎప్పుడో నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు



కట్టిన బిల్డింగ్స్‌ను ప్రారంభిస్తున్నారంటే ఎంత సిగ్గుమాలిన చర్యనో అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుద్దాల దేవయ్య, బొడిగె శోభ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కొరటాల శివరామకృష్ణ, అనిల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్, చొప్పదండి మండల పార్టీ అధ్యక్షులు మావు రఘుసుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

గులాబీ మయమైన జమ్మికుంట

నవతెలంగాణ-జమ్మికుంట

జమ్మికుంట పట్టణానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మొట్టమొదటిసారిగా భారీ బహిరంగ సభకు మంగళవారం రావడంతో పట్టణ మొత్తం కేటీఆర్ కటౌట్లతో ఫ్లెక్సీలతో గులాబీమయం అయింది. ఈ సభకు సుమారు 50 వేల వరకు జనం తరలివచ్చారు. కరీంనగర్ సీపీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వందలాది మంది పోలీసులు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. కేటీఆర్ రాక సందర్భంగా కేటీఆర్ అడ్డుకుంటామని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు హెచ్చరించడంతో వారిని సోమవారం సాయంత్రం నుంచి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ నియోజ కవర్గ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ మధ్య ఎమ్మెల్యే టికెట్ కొరకు పోరు జరుగుతుండగా ఈ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ఇప్పటి నుండి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ప్రజలు మన వైపే ఉన్నారని కౌశిక్‌రెడ్డిని ఆదేశించడంతో హుజురాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అని చెప్పినట్లు అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ సుధీర్‌రావు

రెండో విడత కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ- మేడిపల్లి

భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో, మేడిపల్లి మండలంలోని మాచపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగును మండల అధికారులు యూసుఫ్, ఎస్ఐ సుదీర్‌రావు, ఆయా గ్రామ సర్పంచులు గాజోజి చారి, కుందూరి బాలరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రవీణ్ చంద్ర డాక్టర్ మహేష్, సూపర్వైజర్ పోచమ్మ, శిరీష, సరిత, రాధ, సుశీల, ఆశా కార్యకర్తలు లావణ్య, లక్ష్మి, భాగ్య, జయశీల, ఆప్తోమెట్రిక్ ఆఫీసర్ విద్యాసాగర్, డిఈఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు తరలిచిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- హుజురాబాద్.

జమ్మికుంట పట్టణంలో జరిగే ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు హుజూరాబాద్ పట్టణం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. పట్టణంలోని 30 వార్డుల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఆటో కార్మికులు బైకులపై ర్యాలీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, ఎంపీపీ ఇరుమల్ల రాణి, జడ్పీటీసీ బక్కారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు ఎంపీటీలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మెన్ చుక్కారెడ్డి



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మార్కెట్ చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి

నవతెలంగాణ-చొప్పదండి

కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి కేటీఆర్‌ను చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-హుజూరాబాద్

హుజూరాబాద్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్సర్, ఎర్ర రమేష్ కుర్ర శ్రీనివాస్ రామకృష్ణ, తునికి రవి పాల్గొన్నారు.

పౌరులు సమానత్వం కలిగి ఉండాలి

నవతెలంగాణ-వెల్గటూర్

పౌరులంతా సమానత్వంతో కలిసి మెలిసి జీవించాలని ఆర్ఐ దొంత రాజేశ్వరి అన్నారు. మంగళవారం మండలంలోని శాఖపూర్ గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కులమత వర్గ బేదాలను విడనాడి సోదర భావంతో మెలగాలన్నారు .ప్రభుత్వం అందించే హక్కులను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జీవితాన్ని సాగించాలన్నారు. సమానత్వం వల్ల ఐక్యత ఏర్పడి సమసమాజం పురోగతి చెందుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలసాని రవి గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కలమడుగు తిరుపతి, మాజీ సర్పంచ్ తనుగుల రామన్న, తనుగుల శంకరన్నా,సతీష్, తనుగుల బాలమళ్ళు, బొడ్డు శ్రీనివాస్, బొల్లెం రాజేశం, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి సీఎ మంజుల పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-శంకరపట్నం

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన మార్క తిరుపతి (58) కొన్నేండ్లుగా కాళ్ల నొప్పులతో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మార్క భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

కంటి వెలుగును ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-గన్నేరువరం

మండల కేంద్రంలోని కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వినీత˝ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. 1225 మందికి కంటి పరీక్షలు చేయించుకోగా 202 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు అధికారికి తెలిపారు. మిగతా 266 అద్దాలకు ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారి నగేష్, అంజనీ గౌడ్, క్యాంపు ఇన్‌చార్జి డాక్టర్ సందీప్, హెల్త్ సూపర్ వైజర్ జీవన్ రావు, అప్తాలమిస్ట్ రమేష్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ శంకరపట్నం

శంకరపట్నం మండల కేంద్రంలోని మహిళా భవనంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనుల సంబంధించిన రికార్డులను మంగళవారం ఏపీవో శారద పరిశీలించారు. ఉపాధి హామీ పనులు పూర్తి చేసిన శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, మహిళా బిల్డింగులు మరుగుదొడ్లు, ఫిష్ పాండ్, క్రీడా ప్రాంగణాల రికార్డులను పరిశీలించారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి

క్వాలిటీ టీం జ్యోతి, అబ్దుల్ ఆఫీజ్

నవతెలంగాణ-శంకరపట్నం

శంకరపట్నం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ టీం డాక్టర్స్ జ్యోతి సిమ్లాట్, డాక్టర్ అబ్దుల్ హఫీజ్ ఇష్లిక్‌లు తనిఖీలు చేశారు. మండల అధికారులు అందరి కృషి వల్ల హాస్పిటల్ చాలా ముందంజలో ఉందని డాక్టర్ జుబేరియా తెలిపారు. ప్రాథమిక ఆస్పత్రినిరెండు రోజుల పర్యటనలో భాగంగా నాణ్యతపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్‌లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 321/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Karimnagar Branch, ..Disputant

AND

Nagalapuram Aneel Kumar & Others ...Opponents

OP.No: 01. Nagalapuram Aneel Kumar, S/o. Jagadhishwer, Age; 44 Years, Occu; Steno Typist, Employee code; 1524770, O/o. Dy. Zilla Parishad Office, Karimnagar, R/o: H.No. 9-1-10, Bhagathnagar, Karimnagar.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 319/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.. Represented by its Foremen, Karimnagar Branch, ..Disputant

AND

Sathineni Raghupathi & Others ..Opponents

OP.No: 03. Prathapagiri Rajesham, S/o: Jagannadam, Age: 34 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1550411, O/o. Mandal Educational Officer, Medipally, R/o: H.No. 2-232/4/28, Suryanagar, Seetharampur, Karimnagar.

OP.No: 04. Moluguri Sampath Kumar, S/o: Rajaiah, Age: 42 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1526505, O/o. Mandal Educational Officer, Medipally, R/o: H.No. 1- 84/1, Gagireddypally, Chigurumamidi, Dist. Karimnagar.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 322/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Karimnagar-II Branch, ..Disputant

AND

Vanthadupula Srinivas & Others ..Opponents

OP.No: 01. Vanthadupula Srinivas, S/o. Yellaiah, Age; 46 Years, Occu; Police Constable 2818, Employee ID: 1507834, O/o. AR PLATOON-IV, Karimnagar, R/o: H.No. 1-42, Sriramulapally, Jammikunta, Dist. Karimanagar.

OP.No: 07. Yalla Madhava Reddy, S/o. Chandraiah, Age; 47 Years, Occu; Head Constable 2633, Employee ID: 1507681, O/o. AR PLATOON-V, Karimnagar, R/o: Q.No. D4, Police quarters, Godam gadda, Karimanagar.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar of Chits
Karimnagar.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 324/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Peddapalli Branch, ..Disputant

AND

Merugu Kumar & Others ...Opponents

OP.No: 02. Mogili Anjaiah, S/o: Ashalu, Age: 39 Years, Occu: Business, R/o. H.No.18-6-174/1, Kalyan Nagar, Godavarikhani, Dist. Peddapalli.

OP.No: 04. Nethi Narsaiah, S/o: Sailu, Age: 53 Years, Occu: EP Operator, Employee No. 04055942, O/o. The Singareni Colleries Company Ltd., N.C.W.A., GDK OC II, Ramagundam-III Area, R/o. Q.No.ST2-848, Centenary colony, Mdl; Ramagiri, Dist. Peddapalli.

OP.No: 06. Nimmala Odelu, S/o: Kanakaiah, Age: 45 Years, Occu: General Mazdoor, Employee No. 02369743, O/o. The Singareni Colleries Company Ltd., N.C.W.A., GDK OC I, Ramagundam- III Area, R/o. H.No. 25-312/1, Ward No. 19, Shivajinagar, Ramakrishnapur, Dist. Mancherial.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M**. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 323/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Godavarikhani Branch, ...Disputant

AND

Salla Shekar & Others ...Opponents

OP.No: 04. Bandarapu Sharath Kumar, S/o: Yadagiri, Age: 35 Years, Occu: General Mazdoor, Employee No. 01243766, O/o. The Singareni Colleries Company Ltd., N.C.W.A., GDK 9 Incline, Ramagundam-II, R/o. Q.No. T2-1491, 8 Incline colony, Godavarikhani, Dist. Peddapalli.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 326/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Peddapalli Branch, ...Disputant

AND

Konkati Lingamurthi & Others ...Opponents

OP.No: 04. Konkati Srinivas, S/o: Rajaiah, Age: 47 Years, Occu: General Mazdoor, Employee No. 00988266, O/o. The Singareni Colleries Company Ltd., N.C.W.A. GDK OC II, Ramagundam III Area, R/o. Q.No.ST2-936, Centinary colony, Ramagiri, Dist. Peddapalli.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR A.R.B.NO: 604/2022

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Karimnagar Branch, ..Disputant

AND

Ginnela Chiranjeevi & Others ...Opponents

OP.No: 04. Kalikota Jagadeeshwar, S/o: Venkata swamy, Age: 59 Years, Occu: Drawing Teacher, Employee code; 1504233, O/o. ZPHS Chinthakunta, Karimnagar, R/o: H.No. 4-6-148, Thilak Road, Karimangar.

TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is **posted on: 16MAR 2023** for your appearance. On that day you have you appear in person **at 11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar of Chits
Karimnagar.

విద్యార్థులకు రాజీవ్ గాంధీ పురస్కారాలు ప్రదానం

నవతెలంగాణ-గంగాధర :

గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థులను రాజీవ్ గాంధీ విద్యార్థి పురస్కార్ పేరిట ఆ పార్టీ నాయకులు సన్మానించి అవార్డులను ప్రదానం చేశారు. యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు నాగి శేఖర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు నాగి శేఖర్ మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను సన్మానించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. అనంతరం ఇంటర్ ఎంపీసీలో అత్యధిక మార్కులు సాధించిన రాహుల్, మనోజ్, బైపీసీలో అనూష, అఖిల, సీఈసీలో రక్షిత, ప్రమోద్, హెచ్ఇసిలో ప్రవళిక, జయశీలకు అవార్డులు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దెల్లి అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొలిపాక స్వామి, యువజన కాంగ్రెస్ నాయకుడు గుడ్ల మల్లికార్జున్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, సత్యనారాయణరెడ్డి, రాజ్ కుమార్, నిత్య, రాజ మహేందర్ రెడ్డి, రాజు, సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాంకేతిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ- కథలాపూర్



విద్యార్థులకు అందజేస్తున్న పరీక్షా ప్యాడ్స్‌లు, పెన్నులు

మండలంలోని భూషణరావుపేట గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో భూషణరావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సాంకేతిక అక్షరాస్యతల పైన అవగాహన కల్పించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రవణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సామాన్యులపై విద్యుత్ భారం తగ్గించాలి

నవతెలంగాణ-కథలాపూర్

సామాన్యులపై విద్యుత్ చార్జీల భారం తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులపై ఏడీసీల భారం మోపుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులి శిరీష హరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఎన్ ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఆకుల సంతోష్, ఎండీ మొయి నోద్దీన్ ఉన్నారు.

నేరెల్ల నరేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కథలాపూర్



బియ్యం అందజేస్తున్న నాయకులు

మండలంలోని తండ్రియాల్ గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ కార్యకర్త నరేష్ కుటుంబానికి వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆది శ్రీనివాస్ 50కిలోల బియ్యం నాయకులు ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క నర్సయ్య, ఎస్. కె. గోరేమియ, కృష్ణచారి, పంజాల మారుతి, కదారి శ్రీనివాస్, ఎంపీటీసీ భూమయ్య ఉన్నారు.

చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



చెక్కులు అందజేస్తున్న నాయకులు

జగిత్యాల పట్టణ, అర్బన్ మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, జగిత్యాల ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, హెచ్‌సిఎ జిల్లా మెంబర్ దావా సురేష్, సర్పంచులు గంగాధర్,స్వప్న రాజేశ్వరరెడ్డి, ప్రభాకర్, లక్ష్మణ్‌రావు,ఎంపీటీసీమల్లారెడ్డి,యూత్ అధ్యక్షులు గిరి, శేకర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, రైతుబంధు మండల కన్వీనర్ శంకర్, నాయకులు మనాల కిషన్, గంగాధర్, అడువాల లక్ష్మణ్, సుధాకర్, కొలగా సత్యం, పాల్గొన్నారు.

ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణీ



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. మంత్రి కృషితో జిల్లాలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్‌కుమార్, కౌన్సిలర్ ఆరుముల్ల నర్సమ్మ, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేష్,సమిండ్ల శ్రీనివాస్, కత్రోజ్ గిరి, రాజేష్, కో-ఆర్డినేటర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఆర్గనైజర్‌గా అందే మారుతీ

నవతెలంగాణ-జగిత్యాల

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జగిత్యాల జిల్లా ఆర్గనైజర్‌గా మెట్‌పెల్లికి చెందిన అందే మారుతి బాపూజిని నియమిస్తూ టీపీసీ సేవాదళ్ రాష్ట్ర చీఫ్ ఆర్గనైజర్ సుబ్రమణ్య ప్రసాద్ పొన్నాడ ప్రకటన జారీ చేశారు.కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా మారుతి మాట్లాడుతూ.. సేవాదల్ జిల్లా ఆర్గనైజర్‌గా నియమించారని ఇప్పటీ నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక సమావేశం



నవతెలంగాణ-జగిత్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో 2023-24 సంవత్సరానికి సంబంధించిన జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడానికి జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు, లైన్ డిపార్టమెంట్ అధికారులతో జడ్పీచైర్‌పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

24 గంటల కరెంట్ కోసం ధర్నా

నవతెలంగాణ కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలో రోడ్డుపై పార్టీల కతీతంగా రైతులు 24 గంటల కరెంట్ కోసం మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని కేసీఆర్ చెప్పాడని, ఇప్పుడు అలా ఇవ్వకుండా కేవలం కొన్ని గంటలే కరెంటు ఇవ్వడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏసీడీ ఛార్జీలు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, ధర్నా

నవతెలంగాణ-జగిత్యాల



ఏసీడీ చార్జీలకు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపడ్డారు. వినియోగదారుల నుండి ప్రభుత్వం వసూలు చేస్తున్న ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని నిరసిస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి విద్యుత్ ప్రగతి భవన్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించారు. రాష్ట్రంలో ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ అనే రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు ఉంటే కేవలం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పైన మాత్రమే అడిషనల్ కంసంప్షన్ చార్జీలు వసూలు చేస్తున్నారని.. అవి కూడా ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఈ ఐదు జిల్లాలోనే వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. నష్టాలలో మునిగిపోయిన విద్యుత్ సంస్థలను కాపాడేందుకు ప్రజలపై అదనపు భారం వేయడం ఎంతవరకు సమంజసం అని అధికారుల తీరును తప్పుపట్టారు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో ఏసీడీ బిల్లులు వసూలు చేయకుండా.. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఏరియాలలోనే ఎందుకు ఈ బిల్లులు వసూలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాన్ని తగ్గించే విధంగా అనుకూలమైన ప్రదేశాలలో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ కమిషన్ల కక్కుర్తికే రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రిలో పవర్ ప్రాజెక్టు నిర్మా ణం చేస్తున్నారని ఆరోపించారు. ఏసీడీ బిల్లులను రద్దు చేయకుంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామనిఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ - ధర్మపురి



సైకిళ్లు అందజేస్తున్న కలెక్టర్ రవి నాయక్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఫేస్ బుక్ మిత్రులు సైకిళ్ల పంపిణీకి సాయం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ గుగ్లోత్ రవి అన్నారు. ధర్మపురి, సారంగాపూర్, వెల్గటూర్ మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కోసం సాయం అందించాలని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్, జనవరి 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సైకిల్ స్టోర్ నిర్వాహకుల బ్యాంకు ఖాతాను పొందుపరిచాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు, హైదరాబాద్, కర్ణాటక చెందిన బళ్లారి మిత్రులు స్పందించి రూ. 202000 సాయం అందించారు. వాటితో రమేష్ 42 సైకిళ్ళ కొనుగోలు చేయగా, ధర్మపురి లోని న్యూ టీటీడీ కళ్యాణ పంటపంలో మంగళవారం కలెక్టర్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పేదరికం చదువుకు అడ్డు రాకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాలని, విద్య ఉన్నవారు విద్యాదానం, డబ్బున్న వారు ఆర్థిక సాయం , తమ వద్ద ఉన్నది ఏదైనా ఇతరులకు పంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్, దేవస్థానం ఈవో శ్రీనివాస్ , ఎస్సై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం



నవతెలంగాణ- పెగడపల్లి

సొమ్ము కేంద్రాన్ని సోకు రాష్ట్రాన్నిదని మంత్రి ఈశ్వర్ వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపల్లి సత్యం మాట్లాడుతూ.. నాబార్డ్ అనేది దేశంలో స్థిరమైన వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే స్థాపించబడిన ఆర్థిక సంస్థ అని అలాంటి నాబార్డు సంస్థ నుంచి 30 శాతం రాయితీపై మండల పరిధిలోని నంచర్ల సహకార సంఘానికి గోదాం నిర్మాణానికి కేంద్రం నాలుగు శాతం వడ్డీకే రూ.35 లక్షలు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ గొప్పతనంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. వ్యవసాయ రంగం అనేది రాష్ట్ర జాబితాలోని అంశం అయినప్పటికీ కేంద్రం వ్యవసాయ రంగానికి సహకారం అందిస్తే తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు పల్లె మోహన్ రెడ్డి ,పెంట నరేందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సంకిటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు కొత్తూరి బాబు ,తడగొండ అంజి, నలువాల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నందగిరిలో ముగిసిన కంటి వెలుగు



నందగిరిలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ- పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని నందగిరి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో 1080 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమున్నవారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కళ్లద్దాలను వైద్య సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలోమండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ , కంటి వెలుగు ఇంచార్జ్ డాక్టర్ ఫర్హాన, సూపర్ వైజర్ తార,ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, హరి మాలతి, చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు పటేల్ పద్మ ,నారగోని పద్మ, పటేల్ దేవమని, డాటా ఎంట్రీ ఆపరేటర్ శంకర్, సంతోష్ , మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ గాజుల గంగ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

పసుపు పంటకు కనీస మద్దతు ధర కల్పించాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-కథలాపూర్



రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

కథలాపూర్ మండలంలో వివిధ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో పసుపు రైతుల సమస్యలను తెలంగాణ రైతు సంఘం జగిత్యాల జిల్లా నాయకులు జి. టీ. తిరుపతి తెలుసు కున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పంట మైనా పసుపు నిజామా బాద్, జగిత్యాల జిల్లాలో ఎక్కువ రైతులు ఉంటారని, పసుపు పంటకు క్వింటాల్‌కు రూ.5వేల నుంచి 6వేలలోపు మాత్రమే గిట్టుబాటు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు పంటకు సాగు చేయడానికి రూ. 1.50 లక్షలు అవుతుందని, మార్కెట్‌లో మాత్రం క్వింటాలుకు రూ.5వేలు మాత్రమే రైతులకు ఇస్తున్నారన్నారు. దీనివల్ల పసుపు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. పసుపు కొనుగోళ్లకు పసుపు బోర్డును ఏర్పాటు చేసి విదేశాలకు ఎగుమతి చేయాలని డిమాండ్ చేశారు. పసుపు మద్దతు ధర రూ.15వేలు నిర్ణయించాలని, పసుపు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బొమ్మ నరసయ్య, ముక్కెర లింగం, ఎర్రల రాజ మల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జక్కని సంజయ్ కుమార్

నవతెలంగాణ-శంకరపట్నం



పరామర్శిస్తున్న నాయకులు

శంకరపట్నం మండల పరిధిలోని ముత్తారం గ్రామానికి చెందిన శంకర్ స్వామి గౌడ్ కొన్ని రోజులుగా అనారోగ్యం పాలై ఇటీవల మృతి చెందాడు., మంగళవారం బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కని సంజయ్‌కుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుర్రం రామస్వామి, టీఎన్‌జీ ఓఎస్ రాష్ట్ర ఉప అధ్యక్షులు సుద్దాల రాజయ్య స్థానిక కుల సంఘాల, ప్రజల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను ప్రజలు వీడాలి

- పౌర హక్కుల దినోత్సవంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య

నవతెలంగాణ-పెగడపల్లి



మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణ చైతన్య

మూఢ నమ్మకాలు ప్రజలు వీడనాడాలని తహసీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని నర్సింహునిపేట గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ కృష్ణ చైతన్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొక్కుల శ్వేత, ఎంపీవో మహేందర్, మండల విద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ నేరువట్ల బాబు స్వామి, ఆర్ఐ శ్రీనివాస్, ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నేరువట్ల ఎల్లయ్య ఉపాధ్యక్షుడు తాండ్ర మహేష్ , రాజనర్సయ్య, స్వామి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మేడిపల్లి: భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామం నందు పౌర హక్కుల దినోత్సవాన్ని తహశీల్దార్ యూసుఫ్, స్టేషన్ హౌసింగ్ అధికారి సుధీర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజోజి చారి, పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని దుంపేట గ్రామంలో సివిల్ రైట్స్ డే మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ పిల్లి రామచంద్రం, సర్పంచ్ అంబటి లత పురు షోత్తం, ఎంపీడీవో జనర్ధన్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

వరిలో వచ్చే చీడపీడలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ- పెగడపల్లి



పెగడపల్లి మండల పరిధిలోని బతికేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరిలో వచ్చే చీడపీడలపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ ముత్యాల మల్లేశం మాట్లాడుతూ.. యాసంగి సాగులో కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు పిలకలు వేసే దశపూత, గింజ గట్టిపడే దశలో ఆశించి వరి పంటకు తీవ్రంగా నష్ట పరుస్తాయ న్నారు. నివారణకు కాండం తొలుచు పురుగు నివారణకు క్వినాల్ఫాస్ లేదా క్లోరిపైరిఫాస్ 2 మిల్లి లీటర్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఒక లీటర్ కి కలిపి పిచికారీ చేసుకోవలెను దీనితో పాటుగా అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజెల్ 0.6 మిల్లిగ్రాములు లేదా కార్బండిజం 1 గ్రాము లేదా మాంకోజెబ్ 2.5 గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని. వరిలో కాండము తొలుచు పురుగు అగ్గి తెగులు ఉధృతి తగ్గించుకొని వరి పంటలో నాణ్యమైన పంట దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, ఎంపీటీసీలు చింతకింది అనసూర్య, తుమ్మల లచ్చయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి:రాయపట్నం గ్రామంలోని వరి పొలాల్లో వాతావరణ పరిస్థితులతో అధిక చీడ, పీడలు ఆశ్రయించంతో వాటిని వ్యవసాయ విస్తరణ అధికారి (అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్), ఏఈఓ. మౌనిక మంగళవారం పరిశీలించారు. వాతావరణ మార్పుల వలన పొలంలో అధిక శాతం మొగి పురుగు వరిలో కాండం తొలుచు పురుగు సోకడం వలన వరి మొక్కలు చనిపోతున్నాయన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మానకొండూర్

మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులచే చేపిస్తున్న అక్రమ అరెస్టలను ఖండించారు. అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ చలిగంటి సంపత్, మండల కో ఆర్డినేటర్ గసిగంటి సంపత్, ఎస్సి సెల్ అధ్యక్షులు కనకం అశోక్, యూత్ అధ్యక్షుడు గట్టు శ్రీధర్, మానకొండూర్ నగర అధ్యక్షుడు అపరాజు శ్రీనివాసరావు, నారాయణ లు ఉన్నారు.

డీ7 కాల్వ సర్వేను నిలిపివేయాలి



వినతి పత్రం అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-గన్నేరువరం

సిద్దిపేట జిల్లా, బెజ్జంకి మండలం, వడ్లూరు గ్రామ శివారు నుంచి ఖాసింపేట వ్యవసాయ భూముల్లోకి డి7 గ్రావిటీ కాల్వకు అధికారులు సర్వే చేపట్టడంతో రైతులు ఆ సర్వేను అడ్డుకున్నారు. నల్ల రేగడి భూముల్లో వాన పడితే బురదగా మారుతుందని, కాల్వ వస్తే అధిక తేమకు పత్తి, మిరుప, మక్క, పొద్దు తిరుగుడు ఇతర పంటలు పండే అవకాశం లేదన్నారు. తమ కాల్వ అవసరం లేదని కోరుతూ తహసీల్దార్ బావుసింగ్‌కు ఖాసింపేట పారువెల్ల రైతులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అంద జేస్తున్న వారిలో రైతులు పీచు మల్లారెడ్డి, బద్దం బుచ్చిరెడ్డి, పీచు రాజిరెడ్డి, ఓరుగంటి సంపత్, రాజేంద్ర ప్రసాద్, జీవన్‌రెడ్డి, స్వామిరెడ్డి, కౌటిల్య, రవిందర్‌రావు, బొజ్జ రాములు, ముత్తవ్వ, చౌదరి నర్సవ్వ, రాజవ్వ పాల్గొన్నారు.

పారువెల్ల లక్ష్మీ గణపతి 12వ వార్షికోత్సవం

నవతెలంగాణ-గన్నేరువరం



పాల్గొన్న నాయకులు

మండలంలోని పారువెల్ల లక్ష్మీ గణపతి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా మంగళవారం జరుగుతున్నాయి. రెండవ రోజున స్వామి వారికి అభిషేకం నిర్వహించి పంచ కుండలి హోమం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ, బెజ్జంకి ప్యాక్స్ డైరెక్టర్ తన్నీరు శరత్‌రావు, మండల ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, నుస్తులాపూర్ ప్యాక్స్ డైరెక్టర్ ఆలువాల కోటి, ఎస్ఐ సురేందర్‌లు స్వామివారిని దర్శించుకుని పూర్ణాహుతి కార్యక్ర మంలో పాల్గొన్నారు. వీరి వెంట సర్పంచ్ తీగల మోహన్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బోడ బలరాంరెడ్డి, కార్యదర్శి పీచు మల్లారెడ్డి, నాయకులు దుద్దు మల్లేశం, కాంతాల విక్రం రెడ్డి, బొడ్డు సునీల్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

యూట్యూబర్స్ ఐటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కోరుట్ల :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జానపద యూట్యూబర్స్ ఐటీఎఫ్(ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న వేములవాడ పట్టణంలో నిర్వహించనున్న బద్దిపోచమ్మ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం కోరుట్ల పటణంలోని సాయిబాబా అలయంలో ప్రత్యేక పుజలు చేసి వాల్ పోస్టర్లను విడుదల చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఐటీఎఫ్ నాయకులు రాజ్‌నరేంద్ర, మహిపాల్, నడిగడ్డరాజు, మల్లికా బొడ్డు రాజేష్ , జెడి సుమన్,పియల్ రెడ్డి, గుడ రమేష్, టెకుల గోఫి,సింగర్ హిమజశర్మ కలకారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమే

జగిత్యాల ఆర్డీవో మాధురి

నవతెలంగాణ జగిత్యాల టౌన్ :



సన్మానిస్తున్న ఆర్డీవో మాధురి

జీవిత కాలం ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి తన సేవలను ప్రజలకు అందించిన ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి అని జగిత్యాల ఆర్డీవో మాధురి అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో పనిచేసిన నాల్గవ తరగతి ఉద్యోగి సిరికొండ శంకర్ రిటైర్మెంట్ కార్యక్రమాన్ని తోటి ఉద్యోగులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో మాధురి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు, అర్బన్, రూరల్ తహసీల్దార్ రవీందర్, నవీన్, టీఎజీవో నాయకులు వకిల్, పెన్షనర్ల సంఘం నాయకులు అశోక్ కుమార్, ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు నీతూ, సంతోష్, రామ్మూర్తి పాల్గొన్నారు.

మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల తవ్వకం పనులు ప్రారంభం

నవతెలంగాణ-గంగాధర



ముగ్గు పోసిన సర్పంచ్ గంగాధర్

మండల కేంద్రంలోని గంగాధర గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల గుంతలు, ఇంకుడు గుంతల తవ్వకానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఒక గుంత ఉన్న మరుగుదొడ్లకు రెండు గుంతలు ఏర్పాటు, సెప్టిక్ ట్యాంక్ ఉన్న మరుగుదొడ్లకు లీచ్ పిట్ ఇంకుడు గుంతల తవ్వకం పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు తవ్వకం చేపట్టుకునేలా ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్‌రావు, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ ప్రతినిధి వేణు ప్రసాద్, యునిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ తాళ్ళ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఈ బడ్జెట్ సమావేశాల్లో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న గల్ఫ్ సంక్షేమ బోర్డు సభ్యులు

నవతెలంగాణ - ముస్తాబాద్ : గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం గల్ఫ్ నాయకులు రాస్తారోకో చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే 500 కోట్ల రూపాయలతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి గల్ఫ్‌లో మరణించిన కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని గల్ఫ్ దేశాల్లో ఇరుక్కుపోయిన తెలంగాణ బిడ్డలను ఇండియాకు పంపించేందుకు న్యాయ సహాయం చేసేందుకు ప్రతి దేశంలో గల్ఫ్ సెల్లులు ఏర్పాటు చేస్తామని చెప్పి, రాష్ట్రం ఏర్పడి 9ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పైసా మందం కార్మికుల సంక్షేమం కొరకు బడ్జెట్లో పెట్టలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ బీమా యోజన పథకాన్ని గల్ఫ్ కార్మికులు ఎలా చనిపోయినా వర్తింప చేయాలని, హైదరాబాద్‌లో గల్ఫ్ కాన్సులేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నిరసిస్తూ... ఈ సంవత్సరమైనా ఆఖరి బడ్జెట్‌లో నైనా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం రూ.500కోట్లతో గల్ఫ్ సంక్షేమ నిధిని కేటాయించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 3వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట ధర్మేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఎల్లా బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గజ్జెల రాజు, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ జిల్లా నాయకులు కొండ భానుచందర్, చేపూరి శ్రీనివాస్ గల్ఫ్ బాధితులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ : గ్రామ ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగ పరచుకోవాలని సుల్తాన్‌బాద్ ఎంపీపీ బాలాజీరావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మూల స్వరూప, ఎంపీటీసీ మండల రమేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ బాలాజీరావు మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించామన్నారు.కంటి వెలుగు శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు చేయడమే గాక అవసరం ఉన్నవారికి అద్దాలు, శస్త్ర చికిత్స కూడా అందిస్తారన్నారు.

"ఫోటో కొట్టు - బహుమతి పట్టు"

- ఇసుక మాఫియాతో కుమ్మక్కైన ఎస్ఎండీసీ అధికారులు
- అక్రమ ఇసుక రవాణా అడ్డుకునేందుకు మానేరు పరిరక్షణ సమితి వినూత్న ప్రయోగం





లినేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల భేకాతర్

నవతెలంగాణ - ఓదెల : పెద్దపల్లి జిల్లాలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌లలో పూడిక తీత పేరుతో ఇసుకను టెండర్‌లకు పిలిచి ఇసుకను తీసి తరలిస్తున్న విషయం అందరికి తెలిసిందే. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మానేరులో ఇసుక త్రవ్వకాలు, రవాణా నిలిపివేయాలని ఆదేశించినా ఎస్ఎండిసి అధికారులు ఇసుక మాఫియాతో కుమ్మక్కై, అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో.. మానేరు పరిరక్షణ సమితి ఉద్యమకారులు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సమాచారాన్ని వారి ముందు ఉంచడానికి ప్రజల్ని భాగస్వామ్యం చేస్తూ లోక్ సత్తా ఉద్యమ సంస్థ సోషల్ మీడియా ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర నాయకులు నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మానేరు పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని దీన్ని రక్షించుకోవడానికి స్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరూ డిజిటల్ సైన్యంగా మారి జరుగుతున్న అక్రమ వ్యవహారాన్ని అరికట్టడంలో సహకరించాలని కోరారు. ఇందు కోసం "ఫోటో కొట్టు-బహుమతి పట్టు" కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వివరాలను ఈ ఫోన్ నెంబర్ 99638 67287ను నోముల సదా శివరెడ్డి పేరుతో ఏర్పాటు చేశామని తెలిపారు. సుల్తానాబాద్ నుండి మంథని వరకు మానేరు నదిలో ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక క్వారీల నుండి ఇసుకను నింపుకొని ప్రయాణించే లారీ ఎక్కడ కనబడినా ఫోటో తీసి 9963867287నెంబర్‌కు వాట్సప్ చేస్తే వెంటనే వారికి బహుమతులు సైతం ఆన్‌లైన్‌లో అందజేస్తామని తెలిపారు. లారీ నంబర్ స్పష్టంగా కనబడే విధంగా ఫోటోగానీ లేదా అర నిమిషం పాటు వీడియో గానీ తీసి ఆ లారీ కనిపించిన ప్రదేశం పేరు, తేదీ, సమయం వివరాలతో 9963867287వాట్సాప్ నంబర్‌కు పోస్ట్ చేసి తమ ఆన్లైన్ ఖాతా ఫోన్ నంబర్ సైతం తెలియజేస్తే వెంటనే బహుమతి సైతం ఆన్ లైన్‌లో వారికి అందజేస్తామని తెలిపారు. ప్రజల ద్వారా సేకరించిన ఫోటోలు, వీడియోలను సేకరించి తదుపరి విచారణ నిమిత్తం గ్రీన్ ట్రిబ్యునల్‌లో సాక్ష్యాధారాలుగా సమర్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలు డిజిటల్ సైనికులుగా మారి మన మానేరు పరిరక్షణ ఉద్యమంలో తమ వంతు పాత్రను పోషించాలని కోరారు.

18వ డివిజన్‌లో బియ్యం వితరణ



బియ్యం పంపిణీ చేస్తున్న చక్రపాణి

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ : 18వ డివిజన్ హనుమాన్‌నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన మేడిపల్లి పద్మ కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ఏ-1 డెకరేటర్స్ నిర్వాహకులు దేవనపల్లి చక్రపాణి, సురేందర్ మంగళవారం బియ్యం,నిత్యావసర వస్తువులను అందజేసారు. ఈ కార్యక్రమంలో సన్నాయిల మణమ్మ,మారం కుమార్,గుడెల్లి పూర్ణ చందర్, ఇమ్రాన్, రాము, రంజిత్, అజయ్, సిద్ధు పాల్గొన్నారు.

ఎంపీవో సస్పెండ్

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



సస్పెండ్ అయిన మండల ఎంపీఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : తంగళ్ళపల్లి మండల ఎంపీఓను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తంగళ్ళపల్లి మండలంలో మండల ఎంపీవోగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లుపై గత కొద్దిరోజుల కిందట అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు ఎంక్వయిరీ చేపట్టారు. ఆ ఎంక్వయిరీ కాస్త పూర్తి కాకముందే వెంకటేశ్వర్లు ఉన్నత అధికారులకు సెలవు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఆ అధికారులు కాస్త దాన్ని తిరస్కరించారు. అయినా ఎంపీ ఓ వెంకటేశ్వర్లుపై అధికారుల మాట వినకుండా కొద్ది రోజులుగా ఉద్యోగానికి రాక అనుమతి లేని సెలవుపై వెళ్లి డ్యూటీకి డుమ్మా కొడుతున్నారు. అంతేకాకుండా వెంకటేశ్వర్లుపై పలు ఆరోపణలు వచ్చాయి. తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనే మహిళ ఇంటి నిర్మాణానికి అనుమతికి 9నెలలు ఆలస్యం చేసినందుకు, అటెండెన్స్ రిజిస్టర్ సరిగా మెయింటైన్ చేయనందుకు అలాగే ఎంక్వయిరీ చేసేటప్పుడు డ్యూటీకి అటెండ్ కానందుకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎంపిఓ వెంకటేశ్వర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు.

నర్సరీలో పది వేల మొక్కల పెంపకం

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావ్



నర్సరీని పరిశీలిస్తున్న సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

నవతెలంగాణ - రామగిరి : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నర్సరీలో 10 వేల మొక్కలు పెంపకం జరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తెలిపారు. మంగళవారం గ్రామం లోని నర్సరీనీ అమే పరిశీలించారు. 2023-2024 వ, సంవత్సరానికి నర్సరీ లో జామ, బొప్పాయి, నిమ్మ, గులాబీ, మల్లె, గన్నేరు, క్రోటాన్, ఉసిరి, మారేడు, మొక్కలు పెంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పెండ్లి రమ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సందవెన జ్యోతి కుమార్, పాల్గొన్నారు.

ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో..

- రైతులను కలవర పెడుతున్న కరెంటు వేళలు
- అయోమయ పరిస్థితుల్లో రైతన్నలు
- విద్యుత్ వేళలపై స్పష్టతలేని అధికారులు

నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ :

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే 24 గంటల ఉచిత విద్యుత్ కనుమరుగవుతోంది. రాష్ట్రంలో రైతన్నలను ఒక పక్క వరి పంటకు అంతుచిక్కని తెగుళ్ల సమస్య బాధిస్తుంటే మరోపక్క కరెంటు సమస్య ఇబ్బందులకు గురిచేస్తున్నది. రాష్ట్రంలో వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా గ్రామాలలో దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. దీనితో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక అన్నదాతలు బోరు బావుల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడుతోంది. గత వేసవి కాలం పంట వేసే సమయంలో పూర్తిస్థాయి త్రీ-ఫేజ్ కరెంట్ ఉన్నప్పటికీ ఈ వేసవికాలం దానికి పూర్తి వ్యతిరేక పరిస్థితులే కనిపిస్తున్నాయి. పెద్దపల్లి జిల్లాలో రైతులు ఒక లక్షా 90వేల ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. జిల్లా రైతులు 11వేల హెక్టార్లలో మొక్కజొన్న, 2500ఎకరాలలో ఆయిల్ పామ్, 1100ఎకరాలలో ఇతర కూరగాయలు పండిస్తున్నారు. మొక్కజొన్న ఆయిల్ పామ్ కూరగాయలు ఆరుతడి పంటలు కావడంతో వారికి పూర్తిస్థాయిలో నీరు అవసరం ఉంటుంది. వరి పొలాల్లో మోగి పురుగు సమస్యకు మందులు పిచికారీ చేసేందుకు పెట్టుబడి పెట్టలేక ఆవేదనకు గురవుతుంటే నాటు వేసే దశలోనే నీళ్ల లేక పొలాలు ఎండే పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. చెరువులు బావుల్లో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్నప్పటికీ త్రీఫేజ్ కరెంటు సమస్యతో పొలాలు ఎండే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. వేసవికాలం ఆరంభంలోనే విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంటే నిండు వేసవి వచ్చేసరికి పంట చేతికి వస్తుందో రాదోనని దిగులు చెందుతున్నారు. విద్యుత్ వేళల గురించి రైతులు అధికారులను సంప్రదించగా తమకే తెలియదని చెప్తుతుండడంతో రైతులు ఒంకింత ఆశ్చర్యానికి గురికాక తప్పడంలేదు. నాటువేసిన పది నుండి 15రోజుల సమయంలో వరి పిలకలు వేస్తూ గంటపోస్తుంది. ఇందుకు పొలంలో పూర్తిస్థాయిలో నీరు ఉండాలి. త్రీఫేజ్ కరెంట్ లేకపోవడంతో వేసిన నారు వేసినట్టే ఉండి పొలం బీటలు వారుతోందని రైతులు తెలుపుతున్నారు. విద్యుత్ సమస్య ఇలానే కొనసాగితే రైతులు తీవ్రస్థాయిలో నష్టాలను చవిచూసే పరిస్థితి ఏర్పడుతుంది.విద్యుత్ వేళలలో అధికారులు స్పష్టమైన విధానాన్ని అవలంబిస్తూ రైతులను అయోమయానికి గురి చేయొద్దని పలువురు రైతులు కోరుతున్నారు.

త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం :



తాత్కాలిక విద్యుత్ కొరత మరియు సాంకేతిక కారణాల వలన విద్యుత్ సరఫరా లో కొంత అంతరాయం ఏర్పడినది కేవలం వారం వ్యవధిలోనే సమస్య పరిష్కరించి రైతులకు పూర్తిస్థాయిలో ఒక క్రమ పద్ధతిలో విద్యుత్ అందించడం జరుగుతుంది .

- బొంకూరి సుదర్శన్, సూపరింటెండెంట్ ఇంజనీర్

రైతులు ఆందోళన చెందవద్దు :



వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్యుత్ అధికారులతో మాట్లాడి సాంకేతిక సమస్యను పరిష్కరించి పూర్తిస్థాయి విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకుంటాం. విద్యుత్ వేళలతో రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు. త్వరలోనే పూర్తిస్థాయి 24గంటలు ఉచిత విద్యుత్ అందిస్తాం.

- కాసర్ల అనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్

టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు

నవతెలంగాణ - సుల్తానాబాద్ : టీఎన్జీవోస్ యూనిట్ క్యాలెండర్‌ను మంగళవారం పెద్దపల్లి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు బొంకూర్ శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉద్యోగస్తులకు ఈహెచ్ఎస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షులు పిస్కా సత్యనారాయణ, కార్యదర్శి శ్రీవాణి, ఉపాధ్యక్షులు మహాదేవుని సురేష్, కోశాధికారి రజిత భాగ్యమ్మ పాల్గొన్నారు

ఉచిత ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ పల్లె ప్రతిమ



మాట్లాడుతున్న సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు

నవతెలంగాణ - రామగిరి : ఉచిత వైద్య ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కోరారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అయుష్మాన్ భారత్ పథకంలో కేవైసీ అప్డేట్ కార్యక్రమాన్ని అమే పరిశీలించారు. లిస్టులో పేరు వచ్చిన వారందరూ కేవైసీ అప్డేట్ తో పాటు మొబైల్ నంబర్ లింక్ చేసుకొని రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉడుత శంకర్, సెక్రెటరీ పెండ్లి రమ్య, స్థానిక నాయకులు సందవెన కుమార్, జంగేటి కుమార్, మేడగొండ రవి, భాద్రపు శంకర్, వివిఎల్ఈ పారుపల్లి క్రాంతి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ - కొనరావుపేట : మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల బిజెపి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా మాట్లాడుతూ 2016లో ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి కొనరావుపేటలో జరిగిన విద్యా సదస్సులో అప్పుడు భాజపా ఆధ్వర్యంలో ఆయనని అడగగా ఆరు నెలల లోపే డిగ్రీ కళాశాల పాఠశాలకు ప్రహరీ గోడ, సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, ఏడేండ్లు గడిచినా ఇంకా ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. వెంటనే కేజీ నుండి పీజీ అమలు చేస్తానన్న ప్రభుత్వం వెంటనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గోపాడి సురేందర్‌రావు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, బీజేపీ మండల అధ్యక్షులు గోటే రామచంద్రం, ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లను ప్రారంభానికి సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ
- కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో పర్యటన



నవతెలంగాణ - రామగిరి : కమాన్‌పూర్ మండలంలోని మన ఊరు-మన బడి కింద ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని గుండారం, రోంపికుంట గ్రామాల్లో మన ఊరు మన బడి పనులను, రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజాపూర్ గ్రామంలో ఉన్న 1312మంది జనాభా కోసం జనవరి 19నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు 5రోజులు కంటి వెలుగు క్యాంప్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో అవసరమైన వారికి వెంటనే రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేయాలని, ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలు అవసరమైన వారి వివరాలు యాప్‌లో నమోదు చేసిన 15రోజులలో పీహెచ్‌సీకు కంపెనీ నుంచి చేరుతాయని, వాటిని త్వరితగతిన సంబంధిత లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో డాటా ఎంట్రీ పకడ్బందీగా నమోదు చేయాలని, ప్రతిరోజూ అందుబాటులో ఉన్న రీడింగ్ కళ్ళద్దాలు స్టాక్ పై అంచనా వేసుకోవాలని, అవసరమైన కళ్ళద్దాల సంఖ్యను ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కమాన్ పూర్ మండలంలో మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసిన గుండారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, రోంపికుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మనబడి మోడల్ పాఠశాలలను ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని, పెండింగ్‌లో ఉన్న చిన్న, చిన్న పనులు పూర్తి చేయాలని, పాఠశాల సుందరీకరణ పనులు, పచ్చదనం పెరిగేలా మొక్కలు నాటడం, పాఠశాల పేరుతో బోర్డు ఏర్పాటు వంటివి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కమాన్‌పూర్ మండలంలో ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలో గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని, పాఠశాలలకు మంచి లుక్ వచ్చే విధంగా తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కమాన్‌పూర్ ఎంపీడీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ దత్తు ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి సంపత్ రావు, ఎంపీపీలు ఆర్.లక్ష్మి అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, రామగిరి మండల ఎంపీడీఓ రమేష్, డీఈ విల్సన్, ఏఈ నరేష్, సర్పంచ్‌లు, పాశం ఓదెలు, ఉప సర్పంచ్ కలవేన సంపత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పనులు వెంటనే పూర్తి చేయాలి

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్



బొక్కల వాగు కట్టను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ - మంథని : పట్టణ సుందరీకరణలో భాగంగా రూ.2కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలో పట్టణ సుందరీకరణలో భాగంగా బొక్కల వాగు కట్టపై చేపడుతున్న పనులను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎకో పార్కు సందర్శన చేసి 7వ వార్డు డ్రైనేజీ రోడ్డు పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, వార్డు కౌన్సిలర్లు వీకే రవి,కాయతి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ,కుర్ర లింగయ్య,సీపతి బానయ్య,కో-ఆప్షన్ సభ్యులు అంకరి పద్మజ కుమార్,ఎస్ కే.యాకూబ్,నాయకులు గుండా పాపారావు,కొట్టే రమేష్,నక్క శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల దాడి అమానుషం

నవతెలంగాణ - ఇల్లంతకుంట : కేటీఆర్ పర్యటనలో నిరసన తెలిపిన ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం సిగ్గు చేటు అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల సంతోష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేటీఆర్ కరీంనగర్‌లోని ఆర్అండ్ఆర్ గెస్ట్ హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన హాస్టల్ వసతులతో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని నిరసన తెలపడం తప్పా అని ప్రశ్నించారు.

ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా కేసీఆర్

ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సుమతి



కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేస్తున్న మండల ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ - ముస్తాబాద్ : రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడపిల్ల తండ్రులందరికీ పెద్ద అండగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఉన్నారని గ్రామపంచాయతీ సర్పంచ్ సుమతి కష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో మొత్తం 74 మందికి మండల ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామా పెద్దల సమక్షంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. వివాహమునకు ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అంగరంగ వైభోగంగా పెండ్లి చేసి ఇవ్వడం కోసం దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి అమలు చేయని పథకం మన రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులు అందరికీ కేసీఆర్ కేటీఆర్ అండగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శరత్‌రావు, ఉప సర్పంచ్ రవీందర్ గౌడ్, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ డైరెక్టర్ విజయ రామారావు, మాజీ జెడ్పీ కోఆప్షన్ సర్వర్ భాష, మండల కో ఆప్షన్ షాదుల్ పాషా పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం



పొత్కపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ - ఓదెల : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో మంగళ వారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కుల వివక్ష, రెండు గ్లాసుల విధానం, గుడిలోకి ప్రవేశంపై ఏమైనా వివక్షకు గురవుతున్నారా అని అడుగగా అలాంటి పరిస్థితులు మా గ్రామంలో లేవని అందరం సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగరపు రమేష్, శనిగరపు రాములు, రామ్ చందర్, శంకర్, సారయ్య, రాజయ్య, అంబాల పోచయ్య, గడ్డం కొమురయ్య, ఓదెలు, సలిగంటి వెంకటేష్, చెరుకు శేఖర్, శనిగరపు మధు, మల్లయ్య, బురగాల రాజు, గడ్డం రాజేశం, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ప్రయోజకుడు అవ్వాలి

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్



పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్.

నవతెలంగాణ - మంథని : ప్రతి విద్యార్థి ప్రయోజకులుగా ఎదుగాలన్నదే తమ ఆకాంక్ష అని, కుటుంబాన్ని ప్రేమించిన వాళ్లే సమాజహితం కోసం పాటుపడుతారని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మోటివేషన్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన హజరై మాట్లాడారు. తాను చిన్నతనంలోనే తల్లిని కోల్పోయానని,అనేక రంగాల్లో అదృష్టంగా పెరిగానన్నారు. కానీ నేడు ఎంతోమంది వెనుకబడి పోవడానికి కారణం ఏంటనే విషయాన్ని ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. అనేక ఏండ్లు ఈ ప్రాంతంలో పరిపాలన చేసిన గత పాలకుల వైఫల్యాల మూలంగానే మనం ఇంకా వెనుకబడి పోయామన్నారు. గతంలో అనేక పెద్ద పెద్ద పదవుల్లోఉండి కూడా ఈ ప్రాంతానికి ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. ఎన్నో ఏండ్ల కిందట మంథనికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైతే కళాశాలలకు బిల్డింగులు తేవడానికి కాంగ్రెస్ పాలకులకు 50ఏండ్లు పట్టిందన్నారు. కానీ తాను నాలుగున్నర ఏండ్లలోనే కళాశాలలకు పెద్ద భవనాలు నిర్మించామని,మంచి రహదారి నిర్మాణం చేయించామన్నారు. మనం ఓట్లేసి గెలిపించిన నాయకులు ఏమి చేశారనే ఆవేదన, ఆవేశంతో కోపం వస్తుందని, ఆ కోపంలో ఎలాంటి స్వార్థం ఉండదన్నారు. ఈ ప్రాంతంలోని బీద బిడ్డలకు మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని, మన కోసం ఎంతో మంది తపన పడుతూ సమాజ హితం కోసం పాటుపడుతుంటే ఇక్కడి నుంచి అనేక పదవులు పొంది నేడు తమకేం అధికారం లేదంటూ ముఖం చాటేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎక్కడి నుంచో వచ్చిన వారికి మన బిడ్డలపై ప్రేమ చూపిస్తుంటే ఇక్కడివాళు మాత్రంపట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాంతంలో అణగారిన వర్గాల బిడ్డల కోసమే తమ ఆవేదన అని,ఎక్కడ అవకాశం ఉంటే అక్కడసాయంచేయడంలోముందుంటామన్నారు. ఇప్పటికే పలు కళాశాలల్లో మధ్యాహ్న బోజనం అందిస్తున్నామని,ఇక్కడి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న బోజనం గురించి ఆలోచనచేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీమ్,ఎం పిపి కొండ శంకర్, సింగిల్ విండో చైర్మెన్ కొత్త శ్రీనివాస్, రైతు బంధు కన్వీనర్ ఆకుల కిరణ్, నాయకులు జక్కు రాకేష్, మంథని లక్ష్మణ్, పుదారి సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

మెట్టు రాజరాజేశ్వర స్వామి దుర్గాదేవి పున:ప్రతిష్ట ఉత్సవాలు

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని మద్దికుంట గ్రామ సమీపాన ఉన్న మెట్టు రాజరాజేశ్వర స్వామి దుర్గాదేవి పున్హప్రతిష్ట ఉత్సవాలు రెండవ తేదీ నుంచి ప్రారంభమై నాలుగో తేదీ రోజు ముగిస్తాయని ఆలయ పున్హప్రతిష్ట నిర్వాహకుడు అంజిబాబు తెలిపారు. ఈ యొక్క ఉత్సవాలకు పీఠాధిపతులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ నాలుగు రోజులపాటు వేద పండితులచే యజ్ఞయాగాదులు నిర్వహిస్తారని ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

అడ్వాన్స్ కన్జప్షన్ డిపాజిట్ పేరుతో అదనపు వసూలు విరమించుకోవాలి

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న



మాట్లాడుతున్న కె.రాజన్న

నవతెలంగాణ - గోదావరిఖని: అడ్వాన్స్ కన్జప్షన్ డిపాజిట్(ఏసీడీ) పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్‌శాఖ అదనపు పన్నులతో ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న పరిస్థితి ఉన్నదని, ఎసిడి పేరుతో అదనపు వసూళ్లను విరమించుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తీవ్రంగా ఖండించారు. రైతులకు 24గంటల కరెంటును నిరంతరాయంగా ఇవ్వాలని, ఏసిడి పేరుతో అదనపు చార్జీలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్, డివిజన్ నాయకులు కె.మొగిలి తదితరులున్నారు.

ఇసుక డంపు పట్టివేత...

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను ఎస్ఐ లక్ష్మారెడ్డి మంగళవారం సీజ్ చేశారు. మంగళవారం 8గంటల ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా తంగళ్లపల్లి మండలం పద్మనగర్ గ్రామ శివారులో అనుమతి లేకుండా మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేసిన 25 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును గుర్తించారు. వెంటనే వాటిని సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఎవరైనా సరే అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

నవతెలంగాణ - కొనరావుపేట : విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఉపసర్పంచ్ ఎర్రవెల్లి నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి 10జీపీ సాధించాలని తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి శంకర్, ఎస్ఎంసి చైర్మన్ ఎర్రవెల్లి విజయ్ పాల్గొన్నారు.

మన ఊరు - మన బడి కార్యక్రమం ఏర్పాట్ల పరిశీలన


గంభీరావుపేట కేజీ టూ పీజీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - గంభీరావుపేట : రాజన్న సిరిసిల్లాలోని గంభీరావుపేటలో తొలి కేజీ టూ పీజీ ప్రాంగణాన్ని నేడు మంత్రులు తారక రామారావు, సబితా ఇంద్రా రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి.శ్రీనివాస్ రావు, జిల్లా విద్యాధికారి, డాక్టర్ రాధాకిషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. పలు సదుపాయాలతో కూడిన అద్భుతమైన కేజీ టూ పీజీ ప్రాంగణాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడం వెనుక మంత్రి కే తారక రామారావు ప్రత్యేక చొరవ, కృషి వల్లే సాధ్యమైందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సహకారం అందించిన ఏజెన్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖకు శుభాకాంక్షలు తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద తొలి విడతలో జిల్లాలో 172 ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు పెంపొందించే పనులు చేపట్టినట్లు తెలిపారు. మోడల్ స్కూల్‌లుగా ఎంపిక చేసి పనుల చేపట్టిన 26ప్రభుత్వ పాఠశాలలను రేపు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి మున్సిపాలిటీలోని 3వ వార్డులో నివాసం ఉంటున్న ఉనుకొండ సుజాత కూతురు స్వాతి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపా ధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. 3వ వార్డ్ కౌన్సిలర్ లైషెట్టి బిక్షపతి ద్వారా నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్ పాల్గొన్నారు.

24గంటల విద్యుత్ ఉత్తమాటేనా?


బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు గొట్టిముక్కులు సురేష్ రెడ్డి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నా యని బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి విమర్శించారు. మంగళవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేశమంతా ఉచిత విద్యుత్, రైతుబంధు పథకాలు అమలు చేస్తామని అసత్య ప్రచారాలు చేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వం చెబుతున్నదానికి చేసే దానికి పొంతన లేకుండా విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. అధికారులు విద్యుత్ సరఫరాపై కచ్చితమైన షెడ్యూల్‌ను ప్రకటించక పోవడంతో అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. సమస్య జటిలం కాకుముందే చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీలో సరైన తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కమాన్ నుంచి నిర్మిస్తున్న నూతన రోడ్డులో పైపులు పలిగి రోడ్లపైకి నీరొచ్చినా పట్టించుకొనే నాథుడే లేడని, స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని వదిలేసి తన స్వంత పనులను చక్కబెట్టుకొంటున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మోలుగురి రాజవీరు, మోర మనోహర్, లింగంపల్లి కరుణాకర్, సయ్యద్ ఫయాజ్, వునుకొండ భూమయ్య,ఐద తిరుపతి, గంగుల సతీష్, మొసంపల్లి శ్రీధర్, రవితేజ పాల్గొన్నారు.

సింగరేణి ఆర్జీ-1లో 119శాతం బొగ్గు ఉత్పత్తి

జీఎం కల్వల నారాయణ


ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న జీఎం

నవతెలంగాణ - గోదావరిఖని: సింగరేణి ఆర్జీ-1 నుంచి జనవరి నెలలో 3,48,288 టన్నులకు లక్ష్యానికి గాను 4,13,670 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 119శాతం సాధించినట్లు జీఎం కల్వల నారాయణ వెల్లడించారు. మంగళవారం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలిపారు. జీడికె 1, 3వ గనుల నుంచి 15,199 టన్నులు, జీడికె 2, 2ఎ నుంచి 18,9383 టన్నులు, జీడికె 11 నుంచి 73,774 టన్నులు, ఓసిపి 5 నుంచి 3,05,764 టన్నుల ఉత్పత్తి చేసినట్లు వివరించారు. 39,20,000 టన్నుల వార్షిక నిర్దేశిత లక్ష్యంలో ఇప్పటి వరకు 93.3శాతం బొగ్గు ఉత్పత్తిని చేసినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓటూజీఎం రాంమోహన్, ఎజిఎంలు రాంమూర్తి, రామక్రిష్ణ, ఏజంట్స్ చిలుక శ్రీనివాస్, బానోతు సైదులు, డివైసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, డీజిఎంలు నవీన్, ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, పర్సనల్ మెనేజర్ సలీం, సీనియర్ పీవోలు బంగారు సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ

నవతెలంగాణ-గోదావరిఖని

గోదావరిఖనిలో జరుగనున్న ఐఎఫ్‌టియు అనుబంధ టిజిఎల్‌బికెఎస్ 11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడికె 2వ గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మహాసభల ద్వారా భవిష్యత్ కార్యక్రమాలపూ రూపకల్పన చేయడం జరుగుతుందని, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఈ.నరేష్, నాయకులు ఎం.కొమురయ్య, ఎండి.యూసఫ్, కె.మొగిలి, సిహెచ్.అబేద్నేగో, సిహెచ్.శేఖర్, ఎస్‌సి బాబు తదితరులున్నారు.

స్కూల్ బస్సును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

- ముగ్గురికి తీవ్ర, 19 మందికి స్వల్ప గాయాలు
- ఎల్లారెడ్డిపేట ఘటనపై మంత్రి కేటీఆర్ ఆరా


గాయాలకు గురైన తమ్ముడిని ఓదార్చుతున్న అన్న


గాయపడిన విద్యార్థులను పరామర్శిస్తున్న డిఈవో

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : స్కూల్ బస్సును ఆర్టీసీ బస్సు ఢీకొంట్టింది. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటుచేసుకున్న ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా, 19మంది చిన్నారులు స్వల్పంగా గాయపడ్డారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మూడవ బైపాస్ రోడ్డు సమీపంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ బస్సు కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై నుంచి మలుపు తిప్పుతుండగా కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ షేక్ నయిమోద్దిన్ అజాగ్రత్తగా నడిపి స్కూల్ బస్సును వెనుక వైపు నుంచి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ బస్సులో రాజన్నపేట, అల్మాస్‌పూర్ గ్రామాల నుంచి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియంకు చెందిన ముగురు విద్యార్థులకు తీవ్రంగా, 19మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 41సీట్ల సామర్థ్యాని 32మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదం తెలుసుకున్న స్థానికులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు చందనం శివ రామకృష్ణ, పందిర్ల పర్శరాములు, రాజన్నపేట పార్టీ అధ్యక్షులు స్వామి, స్థానిక పోలీసులు విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ లతీఫ్‌కు, పోలీసులకు సమాచారం అందించగా గాయపడిన విద్యార్థులను మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఆర్‌టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా నడపడమే ప్రమాదానికి కారణమని బస్సులో ఉన్న ప్రయాణికులు కొందరు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడ్ చాంద్ పాషా, సింగిల్‌విండో చైర్మెన్ గుండారపు కృష్ణా రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ కొండ రమేష్‌గౌడ్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు స్వామిగౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎంఈవో, డీఈవోలు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు.

మెరుగైన సేలవలు అందించండి: మంత్రి కేటీఆర్

ఈ ప్రమాద ఘటనపై రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్‌లో మాట్లాడి గాయపడిన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అసరమైతే హైదరాబాద్‌కి తరలించి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్‌ను ఆయన ఆదేశించారు. ప్రమాదానికి కారణమైనవారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అభివృద్ధిని ఓర్వకోలేకే దుష్ప్రచారం


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధిని ఓర్చుకోలేకే దుష్ప్రచారం చేస్తున్నారని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి పట్టణంలో ఎప్పుడూ లేని విధంగా ఎవరూ చేయలేని విధంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారన్నారు. 18వ వార్డులో దాదాపుగా ఎనిమిది సీసీ రోడ్ల పూర్తయ్యాయని, మరో మూడు రోడ్లకు శంకుస్థాపన చేశామన్నారు. మంచి నీటి హౌస్‌ల బావి మరమ్మతుల కోసం రూ.5లక్షల 20వేలు, షేమిం కిరాణం నుండి రాజేశ్వరి ఇంటి వరకు రూ.20లక్షలతో డ్రైనేజీ, దాదాపుగా 30లక్షలపైగా సొంత డబ్బులతో పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మించామని, దేవాలయానికి వెళ్లే దారికి రూ.20లక్షలతో 350ఫీట్ల సీసీ రోడ్డు మంజూరు చేపించినట్టు తెలిపారు. పట్టణంలో ఏ వార్డులో లేని సెంట్రల్ లైటింగ్ రోడ్డు తెనుగువాడకు మంజూరు చేపించానని ఇంత అభివృద్ధి చేస్తున్నా కాంగ్రెస్ నాయకులు కండ్లకు కనిపించనట్టుగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేకు అభివృద్ధి కనబడతలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో హాజరై కంటిచూపు పరీక్షించుకోవాలని ఏద్దేవా చేశారు. పెద్దపల్లిలో మూడోసారి కూడా దాసరి మనోహర్‌రెడ్డి గెలవడం ఖాయమని, ఎవరు చేయలేని విధంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మౌటం శంకర్, కొలిపాక రాజేశం, నక్క రమేష్, బాబాయ్, కొలిపాక రాము, రాజు, నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

ఎంపీపీ వంగ కరుణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వంగ కరుణ

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండలంలో అభివృద్ధి పనులను చేసుకుంటూ, ఆదర్శంగా మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎంపీపీ వంగ కరుణ అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మండల పరిధిలోగల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గల సిబ్బందిని లింగన్నపేట్ ఆరోగ్య కేంద్రానికి పంపడం ద్వారా ఇక్కడి ప్రజలు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. అలాగే ఐకేపీ ద్వారా మహిళా సంఘాల నుంచి గేదెల మీద ఋణాలు మంజూరు చేయడం తర్వాత ప్రమాదవశాత్తు ఇచ్చిన గేదెలు మరణిస్తే ఇప్పటివరకు లబ్దిదారులకు బీమా డబ్బులు అందడం లేదని గంభీరావుపేట ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. మిషన్ భగీరథ పనులలో నిర్లక్ష్యం వహించడం, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, సముద్ర లింగాపూర్ ఎంపీటీసీ పర్శ రాములు ప్రశ్నించారు. పలు ప్రశ్నలకు సానుకూలంగా స్పందించిన ఎంపీపీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ విజయ, మండల సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు, జెడ్పీ కోఆప్షన్ అహ్మద్, వైస్ ఎంపీపీ దోసల లత, కొత్తపల్లి సింగిల్ విండో చైర్మెన్ భూపతి సురేందర్, వ్యవసాయ మండల కో ఆర్డినేటర్ రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఈ సాయి, ఆర్డబ్ల్యుఎస్ఈ హరిప్రియ, ఆర్ అండ్ బీ ఏఈ నరేందర్ వెటర్నరీ డాక్టర్ శ్రావణ్ మెడికల్ ఆఫీసర్ సుమన్, మండల పరిధిలోని సర్పచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

అధికారుల నిర్లక్ష్యంతో గాడితప్పుతోన్న పరిపాలన వ్యవస్థ

25వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు

నవతెలంగాణ-గోదావరిఖని: పెద్దపల్లి జిల్లాలోని ఎంతో ప్రాముఖ్యత కలిగిన రామగుండం కార్పొరేషన్‌లో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో పరిపాలన వ్యవస్థ గాడితప్పుతోందని 25వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ నగునూరి సుమలత - రాజు ఆరోపించారు. కౌన్సిల్ ఏర్పాటు అయిన మూడేళ్ల గడిచినప్పటికీ అభివృద్ధి అంతంత మాత్రమే ఉందన్నారు. అధికారుల అలసత్వం పరిపాలన విధానం లోపించడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్‌లోని కొందరు అధికారులు బాధ్యతలు సరిగా నిర్వర్తించకపోవడంతో అభివృద్ధి పనులలో జాప్యం ఏర్పడుతున్నదన్నారు. కార్పొరేషన్‌లో ప్రధానంగా టెండర్ల ప్రక్రియ ఓపెన్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. గతంలో శానిటేషన్ విధానంలో భారీ అవినీతి జరిగినప్పటికీ ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ విభాగంలో 500మంది పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ 50డివిజన్లలో పనిచేసే కార్మికులు ఒక్కొక్క డివిజన్కు ఇద్దరు లేదా ముగ్గురు పనిచేయడం జరుగుతుంది. మిగతా వారు ఎక్కడ కనిపించడం లేదన్నారు. వీటన్నింటిని ఎప్పటికప్పుడు గైడ్ లైన్ చేసే ప్రధాన వ్యక్తి కమిషనర్ అధికారులపై పట్టు సన్నగిల్లిన వ్యవహారం అన్నారు. దీంతో కింది స్థాయి అధికారులు, సిబ్బంది సైతం అంతకంతకు వ్యవహరించడం పరిపాటే అయిందన్నారు.అభివృద్ధి విషయంలో అధికారులను కార్పొరేటర్లు సంప్రదిస్తే కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలన విధానంలో కమిషనర్‌కు పట్టులేదని పేర్కొన్నారు. కార్పొరేషన్ లో మంచినీటి సరఫరా ప్రధాన సమస్య ఉందన్నారు. ఎప్పుడు నీటి సరఫరా అవుతుందో తెలియని దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. 24 గంటల మంచినీటి సరఫరా అని చెప్పిన నేతల మాటలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి నిర్లక్ష్యం, ఒక్కరిద్దరూ శానిటేషన్ సూపర్వైజర్లు పెత్తనం చెలాయిస్తూ అధికారుల సొంత పనులు చేసుకుంటూ వీరే ప్రధాన అధికారులుగా మాదిరిగా ఫీల్ అవుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతంగా పనిచేసి ప్రాంత అభివద్ధికి సహకరించిన వారవుతారని సూచించారు. ఇప్పటికైనా అధికారులు అభివద్ధిపై దష్టి సారించి ప్రజాప్రతినిధులకు సహకరించాలని కోరారు. లేదంటే ప్రజాక్షేత్రంలో తిరుగుబాటు కాక తప్పదు అన్నారు.

కాంట్రాక్టు కన్వేన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలి

సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి వేల్పుల కుమారస్వామి



మాట్లాడుతున్న వేల్పులకుమారస్వామి

నవతెలంగాణ-గోదావరిఖని: సింగరేణి కాంట్రాక్టు కన్వెన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(ఎస్‌సికెఎస్) రాష్ట్ర కోశాధికారి వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ సింగరేణి ఆర్జీ-1 కన్వెన్స్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం ఇండ్ల ఓదెలు అధ్యక్షతన గోదావరిఖనిలోని శ్రామిక భవన్ సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్వెన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో 2017 నుండి అనేక పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. అనేక సార్లు లేబర్ కమిషనర్ దగ్గర చర్చలు జరిగాయని దాని ఫలితంగా 18 రోజులు చేసిన సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం స్కిల్డ్ జీతాలు ఇవ్వడానికి అంగీకరించదన్నారు. 2022 అక్టోబర్ 1 నుండి పెరిగిన స్కిల్డ్ వేతనాలుఇవ్వాలని యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. కానీ ఇంతవరకు డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. సర్క్యులర్ లు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని, ఇచ్చిన సర్క్యులర్ లను అమలు చేయించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానికి ఉందని అన్నారు. అదేవిధంగా డ్రైవర్లకు రావాల్సిన ఏరియర్స్ కూడా పూర్తి స్థాయిలో అండలేదని అన్నారు. అరకొర జీతాలతో డ్రైవర్లు బతుకుతున్నారని,వారి బాధలను యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. పైగా ఓనర్లు తప్పుడు ఓచర్లు పెట్టి బిల్లులు తీసుకుంటున్నా యాజమాన్యం చూసి చూడనట్లు ఉంటుందని అన్నారు.డ్రైవర్లకు సిఎంపిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె చేయడానికి కూడా వెనుకాడేది లేదని అన్నారు. కార్యక్రమంలో వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న సుమారు 50 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆర్జీ-1 సింగరేణి కాంట్రాక్టు కన్వెన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఇండ్ల ఓదెలు, కార్యదర్శిగా కె.లింగయ్య, కోశాధికారిగా ఈ.సంపత్, ఉపాధ్యక్షులుగా ఎం.తిరుపతి, పి.రవి, బి.రమేష్, పి.నరేష్, జి.నర్సింగ్, సహాయ కార్యదర్శులుగా సిహెచ్.సంపత్, అర్.రమేష్, బి.స్వామి, కమిటీ సభ్యులుగా ఎండి.పాషా, హఫీజ్, ఆర్.హరీష్, ఎం.సాగర్, బి.సంపత్, పి.సంతోష్, ఎ.తిరుపతి, ఎండి.బాబుమియాలతో మొత్తం 19 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

వీరంగం సృష్టించిన ఇద్దరిపై కేసు

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం: సోమవారం గోదావరిఖనిలో రౌడీ షీటర్ మంథని సుమన్ శవ యాత్రలో తల్వార్‌లతో రోడ్లపై వెళ్తున్న ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తూ వీరంగం సష్టించిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు గంగాధర రమేష్‌బాబు, ప్రసాద్ రావు తెలిపారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎండి.జాకీర్, రాంనగర్‌కు చెందిన మారంగుల రమేష్‌పై కేసు నమోదు చేయగా, ఎండి.జాకీర్ పరారీలో ఉన్నట్లు, రమేష్‌ను రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. చట్టవ్య తిరేక కార్యకపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడుతామని వారు హెచ్చరించారు.

కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా దాసరి రాజలింగు



నవతెలంగాణ - ముత్తారం : కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దాసరి రాజలింగును నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం నియామకపు ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైస్ చైర్మెన్‌గా గుర్రం లక్మల్లు, సభ్యులుగా పెండ్లి నారాయణ, వొడ్నాల రాజు ఇల్లెందుల అశోక్, పప్పు చంద్రమౌళి, కూరాకుల ఓదెలు, సుంకరి మహేందర్, బేడ సంపత్, అనవేన వేణు, బొల్లంపల్లి రమేష్, మైదం స్వప్న, కోలేటి సత్తయ్య, వంగల లింగా రెడ్డి, కమాన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, పెద్దపల్లి ఏడీఓ, కమాన్ పూర్ సర్పంచ్‌లను సభ్యులుగా నియమించారు..

చోరీ వాహనాల స్వాధీనం



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దొంగలించబడ్డ మూడు ద్విచక్ర వాహనాలు, ఆటోను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులను పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మొగిలి తెలిపారు. దొంగలను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంత ఉపయోగపడ్డాయని ప్రజలు వారి గృహాల వద్ద, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ మొగిలి సూచించారు. దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పద వ్యక్తులు ఎవరైన కనిపిస్తే పోలీసులకు సమచారం అందించాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్లారెడ్డిపేట ఎస్ఐ శేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండం సిపిని కలిసిన సింగరేణి జిఎం



నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం పోలీస్ కమీషనర్‌గా ఇటీవల పదవీ భాధ్యతలు స్వీకరించిన రెమ రాజేశ్వరీని కమీషనరేట్‌లోని ఛాంబర్‌లో సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, మొక్క అందజేసి సత్కరించారు. రామగుండం ఏరియాలో విస్తరించి ఉన్న సింగరేణి కోల్ మైన్‌ల గురించి వారికి వివరించారు. కోల్ బెల్ట్ ఏరియాలో శాంతి భద్రతల విషయంలో వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆయనతోపాటు సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి ఉన్నారు.

సీఎస్ శాంతికుమారిని కలిసిన ఎమ్మెల్యే చందర్



నవతెలంగాణ - గోదావరిఖని : రాష్ట్ర సీఎస్ శాంతికుమారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనం గా రాష్ట్ర సీఎస్‌గా బాధ్యతలు తీసుకున్న శాంతికుమారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

మోతాదుకు మించి బ్లాస్టింగ్‌లు

నవతెలంగాణ - గోదావరిఖని : సింగరేణి ఆర్జీ 1 యాజమాన్యం ఓసిపి 5 ప్రాజెక్టులో ప్రతీ రోజూ 3.30 నిమిషాలకు మోతాదుకు మించి భారీ బ్లాస్టింగ్‌లు చేస్తుండడంతో 11వ డివిజన్‌తోపాటు చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలు ఇండ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బ్లాస్టింగ్‌లతో ఇల్లు దెబ్బలు తింటున్నాయని, ఇంట్లో సామాగ్రి కింద పడుతున్నాయని, కాలనీవాసులు ఇళ్ల నుంచి బయటికి వచ్చి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మని బతుకుతున్న పరిస్థితి ఉందని, దుమ్ము, ధూళి, ఆహార పదార్థాలపై నీటి బిందెలలో పేర్కొంటుందని, కాలుష్యంతో వాతావరణం దెబ్బతింటుందని, శ్వాస కోస వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై డిసెంబర్ 23న డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ సేఫ్టీ ధన్‌బాద్‌కు తాము ఫిర్యాదు చేశామని తెలిపారు. ఫిర్యాదుకు స్పందించి నేడు డిజిఎంఎస్ డిప్యూటీ డైరెక్టర్లు కమలేశ్వర్ వర్మ, సనత్ కుమార్ ఓసిపి 5కి వచ్చి పరిశీలించనున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, నాయకులు డైరెక్టర్లను కలిసి బ్లాస్టింగ్‌ల వల్ల కలుగుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

ముత్తారంలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ - ముత్తారం : ముత్తారం మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంటరానితనం నిర్మూలనపై, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా విజయ్



నవతెలంగాణ - ముత్తారం : కాంగ్రెస్ ముత్తారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కోల విజయ్ గౌడ్ నియమితులయ్యారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ముత్తారం మండలంలోని కాంగ్రెస్ పార్టీని సోషల్ మీడియా ద్వారా బలోపేతం చేసేలా కషి చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు, యువ నాయకులు శ్రీనుబాబుకు ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందంకు మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీకి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య యూత్ కాంగ్రెస్, బీసీ సెల్, మైనార్టీ సెల్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం




నవతెలంగాణ - గోదావరిఖని: 20వ డివిజన్‌లో కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణలో 8వ రోజు మంగళవారం కంటి వెలుగు శిబిరం కొనసాగింది. శిబిరాన్ని నగర పాలక సంస్థ కమిషనర్ బి.సుమన్ రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం వరకు ఈ కార్యక్రమం 20వ డివిజన్‌లో కొనసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చేరాలు, డాక్టర్ మాధూరి, హెచ్‌వో సమ్మయ్య, వార్డ్ ఆఫీసర్ యం.శంకర్, ఏఎన్‌యంలు లక్ష్మి, భాగ్యలక్ష్మి, సుగుణ, ఆప్తమెట్రిక్ ప్రవల్లిక, ఆశావర్కర్లు తిరుమల, లత, రాజేశ్వరి, ఆర్పిలు శ్వేత, సంతోషి, రుక్సాన, ఆపరేటర్ హరీష్, సానిటేషన్ సూపర్వైజర్ తిరుపతి తదితరులున్నారు.

సిరీస్ సవాల్

- అరుదైన విజయంపై కివీస్ గురి
- సత్తా చూపేందుకు పాండ్యసేన సిద్ధం
- భారత్, కివీస్ మూడో టీ20 నేడు

రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



రెండు వారాలు, రెండు వైట్‌బాల్ సిరీస్‌లు, ఆరు మ్యాచులు. ఆరు మ్యాచుల కోసం భారత్, న్యూజిలాండ్ దేశాన్ని చుట్టేశాయి. రెండు జట్లు సబర్మతి తీరంలో నేడు చివరి మజిలీకి సిద్ధమయ్యాయి. భారత గడ్డపై చారిత్రక తొలి సిరీస్ విజయం వేటలో న్యూజిలాండ్ దూకుడు చూపిస్తుండగా.. స్వదేశంలో సిరీస్‌ను పట్టేందుకు టీమ్ ఇండియా రెట్టించిన ఉత్సాహంతో ఉరకలేస్తోంది. చిట్టి సిరీస్ వేటలో భారత్, న్యూజిలాండ్ నిర్ణయాత్మక ధనాధన్ నేడు.

నవతెలంగాణ-అహ్మదాబాద్

2012లో ఏకైక టీ20 మ్యాచ్‌తో సిరీస్ నెగ్గిన న్యూజిలాండ్.. నిజానికి భారత గడ్డపై ఏ ఫార్మాట్‌లోనూ సిరీస్ విజయం సాధించలేదు. గతంలో వరుసగా రెండు సార్లు వన్డే సిరీస్‌లను నిర్ణయాత్మక మ్యాచ్ వరకు తీసుకెళ్లిన కివీస్.. ఆఖరు అడుగులో తడబడింది. తాజాగా, మూడు మ్యాచుల సిరీస్ నిర్ణయాత్మక పోరుకు చేరుకుంది. భారత గడ్డపై సిరీస్ విజయం సాధించే సువర్ణావకాశం మరోసారి న్యూజిలాండ్ ముంగిట నిలిచింది. తెలివైన నాయకుడు మిచెల్ శాంట్నర్ సారథ్యంలో న్యూజిలాండ్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు హార్దిక్ పాండ్య నాయకత్వంలో భారత్ మరో సిరీస్‌పై గురిపెట్టింది. గత పదేండ్లలో స్వదేశంలో ద్వైపాక్షిక సిరీస్ విజయాల్లో టీమ్ ఇండియాది ఓ ప్రత్యేక చరిత్ర. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మినహా మరో జట్టు భారత్‌లో భారత్‌పై విజయం సాధించలేదు. సిరీస్ వేటలో ఇరు జట్లు దూకుడు చూపించేందుకు సై అంటున్నాయి. భారత్, న్యూజిలాండ్ నిర్ణయాత్మక టీ20 పోరు నేడు.

టాప్ మెరవాలి

బంగ్లాదేశ్‌పై వన్డేలో ఇషాన్ కిషన్ 210 పరుగుల ద్వి శతకం సాధించాడు. ఆ తర్వాత అతడు ఆడిన ఎనిమిది ఇన్నింగ్స్‌లో ద్వి శతక మెరుపులో సగం పరుగులైనా సాధించలేదు. యువ ఓపెనర్‌కు వీలైనన్ని ఎక్కువ అవకాశాలు ఇచ్చేందుకు జట్టు మేనేజ్‌మెంట్ సిద్ధంగా ఉంది. టాప్ ఆర్డర్‌లో లెఫ్ట్ హ్యాండెడ్ బ్యాటర్, వికెట్ కీపర్‌గా అదనపు బాధ్యతలు ఇషాన్ కిషన్‌ను తుది జట్టులో నిలుపుతాయి. కానీ బ్యాట్‌తో నిలకడగా రాణించకపోతే కిషన్ మరోసారి బెంచ్‌కు పరిమితం కాకతప్పదు. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ నుంచి జట్టు మేనేజ్‌మెంట్ మంచి ఇన్నింగ్స్ ఆశిస్తోంది. ఇక యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ వన్డే ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. రెండు టీ20ల్లోనూ నిరాశపరిచాడు. ఐపీఎల్ సొంత గడ్డ అహ్మదాబాద్‌లో గిల్ మెప్పిస్తాడేమో చూడాలి. రాహుల్ త్రిపాఠి సత్తా ఉన్న బ్యాటర్. కానీ నిలకడ అత్యంత కీలకం. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య ఫామ్‌లో ఉన్నారు. టాప్ ఆర్డర్‌లో కిషన్, గిల్, త్రిపాఠి తొలి పది ఓవర్లలో తడఖా చూపిస్తే.. చివరి పది ఓవర్ల కథ సూర్య, పాండ్య నడిపించగలరు. పేస్ బౌలింగ్‌కు అనుకూలించే అహ్మదాబాద్‌లో మణికట్టు మాయగాడు చాహల్ స్థానంలో స్పీడ్‌గన్ ఉమ్రాన్ మాలిక్ తుది జట్టులోకి వచ్చే వీలుంది. వికెట్ల పరంగా ఫర్వాలేదనుకున్నా, ఎకానమీ పరంగా మాలిక్ నిరూపించుకోవాల్సి ఉంది. శివం మావి, అర్షదీప్ సింగ్ పేస్ బాధ్యతలు చూసుకోనున్నారు. కుల్దీప్, వాషింగ్టన్‌తో పాటు దీపక్ హుడా స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నాడు.

చరిత్ర సృష్టిస్తారా?

కేన్ విలియమ్సన్, ట్రెంట్ బౌల్ట్, టిమ్ సౌథీ.. ఈ ముగ్గురు లేని న్యూజిలాండ్ జట్టును ఊహించలేం. కానీ కీలక ఆటగాళ్లు లేకుండానే భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో వైట్‌వాష్ పాలైనా.. టీ20 సిరీస్‌లో చరిత్రకు చేరువగా వచ్చింది. మిచెల్ శాంట్నర్ విలక్షణ ఆలోచన, నాయకత్వం కివీస్‌కు కలిసొచ్చింది. ధనాధన్ ఫార్మాట్‌లో బ్యాటర్లు, బౌలర్లు అంచనాల మేరకు రాణిస్తున్నారు. టాప్



ఆర్డర్‌లో డెవాన్ కాన్వే కివీస్‌కు అత్యంత కీలకం. సగటు, స్ట్రయిక్‌రేట్ పరంగా డెవాన్ కాన్వే అత్యంత విలువైన ఆటగాడు. ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్ నుంచి సహకారం లభిస్తే కివీస్ టాప్ ఆర్డర్ విశ్వరూపం చూపించగలదు. మిడిల్ ఆర్డర్‌లో డార్లీ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్ జోరుమీదున్నారు. స్పిన్నర్లు ఇశ్ సోధి, మిచెల్ శాంట్నర్ భారత్‌ను మాయ చేస్తున్నారు. ఇశ్ సోధి గత రెండేండ్లలో టీ20 ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు కూల్చిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. రానున్న వన్డే వరల్డ్‌కప్ ముంగిట పరిస్థితులపై అవగాహన, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవటమే లక్ష్యంగా బరిలో నిలిచిన న్యూజిలాండ్‌కు ఓటమి భయం లేదు. చరిత్ర ముంగిట భయమెరుగని క్రికెట్‌తో న్యూజిలాండ్ రికార్డులు బద్దలు కొడుతుందేమో చూడాలి.

పిచ్, వాతావరణం

అహ్మదాబాద్ నరేంద్ర మోడి స్టేడియం సహజంగానే భారీ స్కోర్ల పిచ్. పొట్టి ఫార్మాట్‌లో ఇక్కడ పరుగుల వరద పారుతుంది. ఇక్కడ జరిగిన చివరి ఐదు మ్యాచుల్లో ఏకంగా మూడు మ్యాచుల్లో రెండు ఇన్నింగ్స్‌ల్లో 160 పైచిలుకు స్కోర్లు నమోదయ్యాయి. చివరి టీ20 మ్యాచ్‌కు వాతావరణం అను కూలించనుంది. బుధ వారం ఇక్కడ ఎటువంటి వర్షం సూచనలు లేవు. టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది.

తుది జట్లు (అంచనా)

భారత్ : శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రాహుల్ త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య (కెప్టెన్), దీపక్ హుడా, వాషింగ్టన్ సుందర్, శివం మావి, కుల్దీప్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, అర్షదీప్ సింగ్.

న్యూజిలాండ్ : ఫిన్ అలెన్, డెవాన్ కాన్వే (వికెట్ కీపర్), మార్క్ చాప్‌మన్, గ్లెన్ ఫిలిప్స్, డార్లీ మిచెల్, మిచెల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), ఇశ్ సోధి, లాకీ ఫెర్గుసన్, జాకబ్ డఫ్ఫీ, బ్లెయిర్ టిక్‌నర్.



అండర్-19 విజేతలకు సత్కారం

ఐసీసీ మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ విజేతలుగా నిలిచిన భారత క్రికెట్ జట్టును బీసీసీఐ నేడు ఘనంగా సత్కరించనుంది. భారత్, కివీస్ మూడో టీ20కి ముందు అహ్మదాబాద్ స్టేడియంలో అండర్-19 అమ్మాయిలను క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బీసీసీఐ ఆఫీస్ బేరర్లు సన్మానించనున్నారు. భారత మహిళల జట్టు ఓ ఐసీసీ ట్రోఫీ సాధించటం ఇదే కావటంతో భారత మహిళా క్రికెట్‌లో అండర్-19 టీ20 ప్రపంచకప్ ఓ చరిత్రగా నిలిచిపోనుంది. విశ్వవిజేతలు షెఫాలీ వర్మసేనకు రూ. 5 కోట్ల నగదు బహుమానం సైతం నేడు అందజేయనున్నారు. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి జై షా ట్వీట్ చేశారు.

కుల్దీప్ కీలకం

ఆసీస్‌తో టెస్టు సిరీస్‌పై సునీల్ జోషి



ముంబయి : ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో చోటే లక్ష్యంగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బరిలోకి దిగుతోంది భారత్. నాలుగు టెస్టుల సిరీస్ కోసం మరోవైపు ఆస్ట్రేలియా సైతం గొప్పగా సన్నద్ధమవుతోంది. ఆసీస్‌పై టెస్టు విజయం సాధించేందుకు, చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని బీసీసీఐ మాజీ సెలక్టర్ సునీల్ జోషి అభిప్రాయపడ్డాడు. 'ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో పిచ్, వేదిక, పరిస్థితులతో సంబంధం లేకుండా కుల్దీప్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి. అశ్విన్, జడేజాల తోడుగా కుల్దీప్ మూడో స్పిన్నర్‌గా ఉండాలి. ఇటీవల కాలంలో కుల్దీప్ ఓవర్లో క్యాచౌట్లు అన్నీ 30 గజాల సర్కిల్‌లోపలే ఉన్నాయి. ఓ బౌలర్ గొప్ప క్రమశిక్షణతో, లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తున్నాడని చెప్పేందుకు ఇదో నిదర్శనం. వికెట్ల వేటలో కుల్దీప్ యాదవ్ అత్యంత ప్రభావితంగా మారాడు. ఆస్ట్రేలియాపై భారత్ టెస్టు సిరీస్ నెగ్గాలంటే.. కచ్చితంగా కుల్దీప్ యాదవ్ కీలక పాత్ర పోషించాలి' అని సునీల్ జోషి అన్నాడు. మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ లయ తప్పాడని, వన్డే వరల్డ్‌కప్ జట్టులో సైతం కుల్దీప్ యాదవ్‌కు చోటు ఇవ్వాల్సిన అవసరం ఉందని సునీల్ జోషి వ్యాఖ్యానించాడు.

పర్యవేక్షణ కమిటీలో బబిత ఫోగట్



న్యూఢిల్లీ : భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక ఆరోపణలు, ఆర్థిక అవకతవకల ఆరోపణలపై విచారణకు కేంద్ర క్రీడాశాఖ నియమించిన పర్యవేక్షణ కమిటీలో మాజీ రెజ్లర్ బబిత ఫోగట్‌ను చేర్చారు. విచారణ కమిటీ ఏర్పాటులో రెజ్లర్లను సంప్రదించలేదని వినేశ్, బజరంగ్, సాక్షి మాలిక్ అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో.. వినేశ్ ఫోగట్ సోదరి, బిజెపి నాయకురాలు బబిత ఫోగట్‌ను కమిటీ సభ్యురాలుగా నియమించారు. దిగ్గజ బాక్సర్ ఎంసీ మేరీకోమ్ నాయకత్వంలోని విచారణ కమిటీ నాలుగు వారాల్లో నివేదిక అందజేయాల్సి ఉంది.

9వ స్థానంలో సింధు

డబ్ల్యూబిఎఫ్ ర్యాంకింగ్స్



దుబాయ్ : భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పి.వి సింధు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మరో స్థానం పడిపోయింది. గాయంతో ఆరు మాసాల పాటు ఆటకు దూరమైన సింధు.. ఇటీవల రీ ఎంట్రీ ఇచ్చినా అంచనాలను అందుకోలేదు. ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో (మహిళల సింగిల్స్)లో ఓ స్థానం పడిపోయి 9వ ర్యాంక్‌లో నిలిచింది. వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్ రెండు స్థానాలు ఎగబాకి 26వ ర్యాంక్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్యసేన్ 11వ స్థానంలో నిలిచాడు. మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో లక్ష్యసేన్ ఓ స్థానం మెరుగై టాప్-10కు చేరవయ్యాడు. మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ 16వ స్థానంలో నిలిచాడు. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ ఆరో స్థానంలో కొనసాగుతుంది. మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జంట 19వ స్థానం సాధించింది.

జ్వెరెవ్‌పై చర్యల్లేవ్

గృహ హింస ఆరోపణలపై ఏటీపీ



లండన్ : జర్మన్ స్టార్ ఆటగాడు, మాజీ వరల్డ్ నం.2 అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై గృహ హింస ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని, అతడిపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం లేదని ఏటీపీ (అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్) మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. జ్వెరెవ్ మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేసినట్టు అతడి మాజీ ప్రియురాలు ఒల్గా షరిపోవా ఓ మ్యాగజెన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆరోపించింది. అక్టోబర్ 2021లో ఒల్గా షరిపోవా ఆరోపణలపై ఏటీపీ స్వతంత్ర దర్యాప్తు సంస్థచే విచారణ జరిపింది. షరిపోవా, జ్వెరెవ్ సహా 24 మంది సన్నిహితులను దర్యాప్తు సంస్థ విచారించింది. ప్రధానంగా ఏటీపీ టోర్నీ వేదికలు షాంఘై, మొనాకో, న్యూయార్క్, జెనీవాలో క్రమశిక్షణ ఉల్లంఘనలకు పాల్పడ్డాడా? లేదా? అంశంపై దర్యాప్తు సంస్థ విచారణ చేసింది. ఆరోపణలను బలపరిచేలా ఎటువంటి ఆధారాలు లభించలేదని దర్యాప్తు నివేదికలో పేర్కొన్నారు. ఆరోపణలను ఖండించిన జ్వెరెవ్, విచారణకు పూర్తి సహకారం అందించాడు.

నవచిత్రం




త్రిగున్, శైలేష్ కొలను, మధుబాల, శ్రీకాంత్ సిద్ధమ్ తదితరులు

అలరించే రెండు భిన్న ప్రేమకథలు

1996లో విడుదలైన 'ప్రేమదేశం' సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో అందరికీ తెలుసు. చాలా కాలం తర్వాత అదే టైటిల్‌తో వస్తున్న చిత్రం 'ప్రేమదేశం'. ఈ చిత్రాన్ని సిరి క్రియేటివ్ వర్క్స్ పతాకంపై శ్రీకాంత్ సిద్ధమ్ దర్శకత్వం వహించగా, శిరీష సిద్ధమ్ నిర్మించారు. రఘు కళ్యాణ్ రెడ్డి, రాము అసోసియేట్ ప్రొడ్యూసర్స్‌గా, కమల్, కిరణ్, రూపా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా ఉన్న ఈ చిత్రంలో అలనాటి అందాలతార మధుబాల ప్రత్యేక పాత్రలో నటించారు. త్రిగున్, మేఘా ఆకాష్, మాయ, అజయ్ కతుర్వార్, కమల్ నార్ల తేజ, శివ రామచంద్ర నటించిన ఈ చిత్రం ఈనెల 3న గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పార్క్ హయత్ హోటల్‌లో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, డైరెక్టర్ శైలేష్ కొలను, మధుబాల తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మధుబాల మాట్లాడుతూ,'డైరెక్టర్ శ్రీకాంత్ సిద్ధం చెప్పిన ఈ సినిమా లైన్ నచ్చి చేశాను. ఆ తరువాత టీజర్ రిలీజ్ చేసినప్పుడు నా ఫేస్ చూసుకుని చాలా బాగా చేశారు అనిపించింది. ఇందులో మణిశర్మ ఇచ్చిన అద్భుతమైన మ్యూజిక్, పాటలు చాలా బాగున్నాయి' అని తెలిపారు. 'మా సినిమా ట్రైలర్, టీజర్, పాటలకు ప్రేక్షకులనుండి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషం కలిగింది. ఈ విషయంలో నేను ముఖ్యంగా మణిశర్మకి థ్యాంక్స్ చెప్పుకోవాలి. 'పదములే లేవు పిల్ల' వంటి తదితర బ్యూటిఫుల్ సాంగ్స్ ఇవ్వడం ఓ ఎత్తు అయితే ఇందులో మధుబాల నటిస్తుండడం మరో ఎత్తు. దాంతో మా సినిమా నెక్స్ట్ లెవెల్‌కి వెళ్ళింది.మా సిస్టర్ శిరీష ఎంతో కష్టపడి ఈ సినిమాకు సహకారం అందించింది' అని దర్శకుడు శ్రీకాంత్ సిద్ధం చెప్పారు.

ప్రొడ్యూసర్ శిరీష సిద్ధం మాట్లాడుతూ,'నేనొక సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిని. మా అన్నయ్య శ్రీకాంత్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. మూవీ కూడా చాలా బాగా వచ్చింది. ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా చాలా బాగుంటుంది. ఈ మూవీని చూసి బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఎమోషన్‌తో బయటకు వస్తారు' అని అన్నారు. 'ఈ సినిమాలో రెండు లవ్ స్టోరీస్ ఉన్నాయి. నాలుగు కోట్ల బడ్జెట్ అని స్టార్ట్ చేసిన సినిమా కాస్త 8 కోట్లు అయ్యింది. అయినా మేము క్వాలిటీలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమా చేశాం' అని అసోసియేట్ ప్రొడ్యూసర్స్ రఘు కళ్యాణ్ రెడ్డి, రాము తెలిపారు.



బెవిలిన్ భరాజ్

రాణిస్తాననే నమ్మకం ఉంది

ముంబైకి చెందిన ప్రముఖ ఫ్యాషన్ మోడల్ బెవిలిన్ భరాజ్ తెలుగు సినిమా రంగంలో హీరోయిన్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు సినీ రంగానికి కేంద్రబిందువైన హైదరాబాద్‌కి వచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, 'మాది ముంబైలో వ్యాపార కుటుంబం. సోలార్ ఎనర్జీ బిజినెస్‌లో 'రే ఫోర్స్ గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీని నిర్వహిస్తున్నాం. నేను ఈ సంస్థలో డైరెక్టర్‌గా పని చేస్తున్నాను. ఫ్యాషన్ మోడలింగ్‌లో అడుగుపెట్టి మంచి విజయం సాధించాను. ఇంటర్నేషనల్ స్థాయిలో పాపులారిటీ సంపాదించాను. ఈ రంగంలో నాకు మంచి పేరు, స్టార్ డమ్ ఉంది. ఇప్పుడు సినిమాల్లో నటించడానికి కూడా మా పేరెంట్స్ ఎంతో ప్రోత్సహిస్తున్నారు. నేను నటనలో, డాన్సుల్లో, ఫైట్స్‌లో శిక్షణ పొందాను. సినిమాలు అంటే చాలా ఇష్టం. తెలుగు సినిమాలు రెగ్యులర్‌గా చూస్తూ ఉంటాను. 'బాహుబలి, పుష్ప, ఆర్‌ఆర్‌ఆర్' వంటి సినిమాలు తెలుగు సినిమాని జాతీయ స్థాయికి చేర్చాయి. తెలుగు సినిమాలు చేయాలనుకుంటున్నాను. ఇక్కడ పలువురు దర్శక, నిర్మాతలను కలిశాను. హీరోయిన్, నెగిటివ్ షేడ్స్ ఉన్న హీరోయిన్, యాక్షన్ హీరోయిన్... ఇలా ఏ పాత్ర ఇచ్చినా న్యాయం చేస్తాను. బాలీవుడ్‌లో మా బంధువులు, స్నేహితులు చాలామంది పెద్ద స్థాయిలో ఉన్నారు. అయితే వారిలో ఎవరి పేరు ఉపయోగించుకోకుండా స్వశక్తితో నా కెరీర్‌ని నిర్మించుకోవాలి అనుకుంటున్నాను. అందుకే వారి పేర్లు చెప్పడం లేదు. హాలీవుడ్ హీరోయిన్‌లాగా కనిపించడం నాకు బాగా ప్లస్ అవుతుందని భావిస్తున్నాను. త్వరలోనే మంచి సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తాను' అని చెప్పారు.

ఎన్నో రాత్రులొస్తాయిగానీ..



కళ్యాణ్ రామ్, ఆషికా రంగనాథ్

కళ్యాణ్ రామ్ త్రిపాత్రాభినయంలో నటించిన చిత్రం 'అమిగోస్'. రాజేంద్ర రెడ్డి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. ఇందులో భాగంగా సినిమా ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన 'అమిగోస్' మూవీ టీజర్, సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మంగళవారం ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.

నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన 'ధర్మ క్షేత్రం' సినిమాలో ఎవర్ గ్రీన్ మెలోడి సాంగ్ 'ఎన్నో రాత్రులొస్తాయిగానీ..' సాంగ్‌కి ఇది రీమిక్స్. 'ధర్మ క్షేత్రం'లో ఈ పాటను ఎస్.పి.బాలసుబ్రమణ్యం పాడారు. యాదృచ్ఛికంగా ఇప్పుడు అదే పాటకు రీమిక్స్ సాంగ్‌ను ఆయన తనయుడు ఎస్.పి.బి.చరణ్ ఆలపించారు. ఈ క్లాసిక్ సాంగ్‌ను ఎస్.పి.బి.చరణ్‌తో పాటు సమీర భరద్వాజ్ పాడారు. ఇళయ రాజా అందించిన ఈ ట్రాన్సింగ్ ట్యూన్ మనల్ని మరో ప్రపంచంలోకి తీసుకెళ్ళడం ఖాయం.

ఈ వీడియో సాంగ్ కళ్యాణ్ రామ్, ఆషికా రంగనాథ్ మధ్య సాగే బ్యూటీఫుల్ రొమాన్స్‌ను చక్కగా ఎలివేట్ చేస్తుంది. చక్కటి ట్యూన్‌కి తగ్గ సాహిత్యం, విజువల్స్ ఆడియెన్స్ కళ్లకు ట్రీట్‌లాగా ఉంది. శాండిల్ వుడ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ ఈ మెలోడి మ్యూజిక్‌లో మరింత అందంగా కనిపిస్తుంటే.. కళ్యాణ్ రామ్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. బెస్ట్ సాంగ్స్ ప్లే లిస్ట్‌లో ఈ రీమిక్స్ సాంగ్ స్థానం దక్కించుకుంటుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు అని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.

జిబ్రాన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు.



మోహన్ చెరుకూరి, మూర్తి కెఎస్, చిరంజీవి, మృణాల్ ఠాకూర్, నాని, శౌర్యువ్

ఘనంగా నాని కొత్త సినిమా ప్రారంభం

నాని 30వ చిత్రానికి నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహించనున్నారు. మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై భారీ ఎత్తున, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో నిర్మించనున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా ప్రారంభమైంది.

నానిపై చిత్రీకరించిన ముహూర్తం షాట్‌కు చిరంజీవి క్లాప్ కొట్టగా, అశ్వినీదత్ కెమెరా స్విచాన్ చేశారు. బుచ్చిబాబు, కిషోర్ తిరుమల, హను రాఘవపూడి, వశిష్ట, వివేక్ ఆత్రేయ కలిసి తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. అంతకుముందు విజయేంద్ర ప్రసాద్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి మేకర్స్‌కి స్క్రిప్ట్‌ను అందజేశారు.

పలాస కరుణ్ కుమార్, గిరీష్ అయ్యర్, దేవకట్టా, చోటా కె నాయుడు, సురేష్ బాబు, దిల్ రాజు, 14 రీల్స్ గోపి- రామ్ ఆచంట, ఎకె అనిల్ సుంకర, మైత్రి రవి, డివివి దానయ్య, స్రవంతి రవి కిషోర్, కెఎస్ రామారావు, సాహు గారపాటి, ఏషియన్ సునీల్, అభిషేక్ అగర్వాల్, నిహారిక కొణిదెల, కళ్యాణ్ దాసరి తదితరులు ఈ ప్రారంభోత్సవ వేడుకకు అతిథులుగా హాజరయ్యారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నేడు (బుధవారం) హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో నానికి జోడిగా నటించనున్నారు. ఈ చిత్రంలో కొంతమంది ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.

ఈ చిత్రానికి దర్శకుడు: శౌర్యువ్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, ప్రొడక్షన్ డిజైనర్: జోతిష్ శంకర్, ఎడిటర్: ప్రవీణ్ ఆంటోని, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఈవీవీ సతీష్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ : భాను ధీరజ్ రాయుడు.

అల్లంత దూరాన రిలీజ్‌కి రెడీ



హ్రితిక శ్రీనివాస్, విశ్వ కార్తికేయ

గతంలో బాలనటుడిగా, ఆ తర్వాత హీరోగా మెప్పించిన విశ్వ కార్తికేయ తాజాగా నటించిన సినిమా 'అల్లంత దూరాన'. ఇందులో ఆయనకు జోడీగా నటి ఆమని మేనకోడలు హ్రితిక శ్రీనివాస్ నటించింది.

చలపతి పువ్వల దర్శకత్వం వహించారు. ఆర్.ఆర్. క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై కోమలి సమర్పణలో నిర్మాత ఎస్.చంద్రమోహన రెడ్డి తెలుగు, తమిళ భాషలలో నిర్మించారు. ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 10న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎస్.చంద్రమోహనరెడ్డి మాట్లాడుతూ, 'తెలుగులో విడుదల తర్వాత మంచి డేట్ చూసుకుని తమిళంలో కూడా ఈ సినిమాను విడుదల చేస్తాం. కథ,కథనాలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ తీసిన సినిమా ఇది. హైదరాబాద్‌తో పాటు కార్వేటినగరం, పుత్తూరు, తిరుపతి, ఆర్.కె.వి.పేట, కేరళ, చెన్నై, పాండిచ్చేరి తదితర లొకేషన్లలో షూటింగ్ చేశాం. తెలుగుతో పాటు కొందరు ప్రముఖ తమిళ నటీనటులు కూడా ఇందులో నటించారు' అని చెప్పారు.

'ఇదొక ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. చాలా క్వాలిటీగా చిత్రాన్ని తీశాం. నిర్మాత సంపూర్ణ సహకారంతోనే ఓ మంచి చిత్రాన్ని తీయగలిగాం. రాంబాబు సాహిత్యం, రధన్ సంగీతం అందరినీ హత్తుకునేలా చేస్తాయి. ఇప్పటికే పాటలు అందరినీ అలరింపజేస్తున్నాయి. కళ్యాణ్ ఛాయాగ్రహణం కనువిందు చేస్తుంది' అని దర్శకుడు చలపతి పువ్వల తెలిపారు.

హీరో విశ్వ కార్తికేయ మాట్లాడుతూ, 'ఇలాంటి మంచి చిత్రంలో నటించడం నా కెరీర్‌కు మంచి మలుపు అవుతుందని ఆశిస్తున్నాను. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది' అని అన్నారు.

భాగ్యరాజా, అలీ, ఆమని, తమిళ్ జేపీ, తులసి, జార్జమేరియన్, అప్పాజీ, అనంత్ , ఇళవరసన్, డానియెల్, స్వామినాథన్, కృష్ణవేణి, నారాయణరావు, శివ తదితరులు నటించిన ఈ చిత్రానికి పాటలు: రాంబాబు గోశాల, ఎడిటింగ్: శివకిరణ్, డాన్స్: గోపి, ఫైట్స్: నాభ, ఆర్ట్: చంద్రమౌళి, రచన-దర్శకత్వం: చలపతి పువ్వల.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.